పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతు దార్ల విజయానికి కృషి చేద్దాం

*** పట్టభద్రులు ఓటును సద్వినియం చేసుకోవాలి**
నవంబర్ 6 చివరి తేదీ
కాంగ్రెస్ పార్టీ సర్ తాండూర్ డివిజన్ కన్వీనర్ కరణం పురుషోత్తము రావు

యాలాల సెప్టెంబర్2
వు దయంప్రతినిధి.

హైదరాబాద్ -మహబూబ్‌నగర్ -రంగారెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి తాండూరు నియోజకవర్గ పరిధిలోని అర్హులైనప్రతి ఒక్క పట్టభద్రులు విధిగా ఓటు నమోదు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ సార్ తాండూర్ డివిజన్ కన్వీనర్ కరణం పురుషోత్తము రావు పిలుపునిచ్చారు.

గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి మూడు సంవత్సరాలు పూర్తయిన ప్రతి అర్హత కలిగిన పట్టభద్రుడు ఫాం నెంబర్ 18 లో ద్వారా ఆన్ లైన్ లో లేదా సంబందించిన తహసీల్దార్ కార్యాలయంలో ఓటు నమోదు చేసుకోవాలని,ఓటు నమోదుకు డీగ్రీ సర్టిఫికెట్ సమానమైన విద్యార్హత గల సర్టిఫికెట్, ఆధార్, ఓటర్ ఐడి,పోటో,గజిటేడ్ ఆఫీసర్ ధృవీకరణ పత్రం విధిగా జత చేసి తహసీల్దార్ కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు..

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దాదాపు 60 వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ చేపట్టడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఉద్యోగులు, పెన్షనర్లకు రెండు డీఏలు మంజూరు చేసేందుకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలపడం సంతోషకరమైన విషయమన్నారు.అదేవిధంగా తాండూరు నియోజకవర్గంలో నిరుద్యోగ యువత కోసం ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించి పలువురు పట్టభద్రులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందని గుర్తు చేశారు ప్రస్తుతం కూడా పట్టభద్రులు, నిరుద్యోగ యువత కోసం ఉచిత శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ పట్టభద్రులు, ఉద్యోగులు, నిరుద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందని, అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు ఓటు నమోదు చేసుకుని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని కరణం పురుషోత్తము రావు కోరారు. అదే విధంగా గతంలో ఓటు ఉన్న పట్టభద్రులు తిరిగి తప్పకుండ ఓటు నమోదు చేసుకోవాలని తెలిపారు . పట్టభద్రుల ఓటు నమోదు ప్రక్రియను సద్వియం చేసుకోవాలని కోరారు.

పాడుబడిన ఇళ్లను వదిలేయొద్దు

తొలగింపునకు చర్యలు తీసుకోండి.. ప్రతి నీటి బొట్టునూ ఒడిసిపట్టాలి
చాగదోన గ్రామసభలో అదనపు కలెక్టర్ నర్సింగారావు

గట్టు అక్టోబర్ 02 (వుదయం బ్యూరో)

పాడుబడిన ఇళ్లతో ప్రజల భద్రతకు ముప్పు ఏర్పడే అవకాశం ఉందని, వాటిని గుర్తించి సంబంధిత యజమానులతో మాట్లాడి తొలగించేలా చర్యలు చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ నర్సింగారావు అధికారులను ఆదేశించారు. గ్రామంలో అపరిశుభ్రత, నిల్వ నీరు, పారిశుద్ధ్య సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలని స్పష్టం చేశారు. వర్షపు నీటిని వృథాగా పోనివ్వకుండా ప్రతి నీటి బొట్టునూ ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.గాంధీ జయంతి సందర్భంగా గట్టు మండలం చాగదోన గ్రామంలో సర్పంచ్ జె. వీరేష్ స్వామి అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో అదనపు కలెక్టర్ నర్సింగారావు, మాజీ ఎంపీపీ జె. విజయ్‌కుమార్ పాల్గొన్నారు.తొలుత మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో పర్యటించి ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. శిథిల ఇళ్లు.. విషకీటకాల ముప్పు గ్రామంలో పాత, పాడుబడిన ఇళ్లను పరిశీలించిన అదనపు కలెక్టర్ వాటి పరిస్థితిపై ఆరా తీశారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో పాములు, తేళ్లు, ఇతర విషకీటకాలు చేరే అవకాశం ఉందని తెలిపారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని సంబంధిత కుటుంబాలతో మాట్లాడి పాడుబడిన ఇళ్లను తొలగించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నిల్వ నీటిపై నిర్లక్ష్యం వద్దు అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాలు, నీరు నిలిచిన ప్రదేశాలను పరిశీలించి పారిశుద్ధ్య పరిస్థితులపై అధికారులను ప్రశ్నించారు.నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి వెంటనే శుభ్రం చేయాలని, అవసరమైన చోట మ్యాజిక్ డ్రైన్లు, ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని సూచించారు.

గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పించాలని, మురుగు, వర్షపు నీరు నిల్వ ఉండకుండా శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.375 రకాల పనులు.. సద్వినియోగం చేసుకోవాలి గ్రామసభలో తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, మౌలిక వసతులు తదితర సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.వివిజి ఆర్ జి పథకం కింద 375 రకాల పనులు చేపట్టే అవకాశం ఉందని తెలిపారు. జలసిరి కింద చేపట్టాల్సిన పనులను గుర్తించి వేగంగా అమలు చేయాలని అన్నారు.వర్షపు నీరు వృథాగా ప్రవహించకుండా అడ్డుకుని భూమిలోకి ఇంకేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నీటి ప్రతి బొట్టూ విలువైన (దేనని, చిన్న, సన్నకారు రైతులు నీటి సంరక్షణ పనులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బాల్య వివాహాలపై కఠిన చర్యలు పిల్లలను బడికి పంపించడంలో తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేయరాదని అదనపు కలెక్టర్ సూచించారు.గ్రామంలోని ఆదర్శవంతమైన పాఠశాలలో పిల్లలను చేర్పించి నాణ్యమైన విద్య అందేలా చూడాలని కోరారు. బాల్య వివాహాలు చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. బాలికలకు 18 సంవత్సరాలు, బాలురకు 21 సంవత్సరాలు పూర్తైన తర్వాతే వివాహాలు జరపాలని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించి బాల్య వివాహాలు నిర్వహిస్తే సంబంధిత వ్యక్తులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. మహిళలు సంఘటితంగా ముందుకు రావాలి మహిళలు సంఘాలుగా ఏర్పడి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళా సంఘాల ద్వారా అందుబాటులో ఉన్న అవకాశాలను వినియోగించుకుని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని కోరారు. ప్రతి కుటుంబం నీటిని పొదుపుగా వినియోగించాలని, గ్రామంలోని నీటి వనరులను కాపాడుకోవాలని అన్నారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే పరిస్థితుల నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. అధికారులపై బాధ్యత గ్రామ అభివృద్ధికి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజలు చెప్పిన సమస్యలను కేవలం నమోదు చేసి వదిలేయకుండా.. వాటికి పరిష్కారం చూపే దిశగా అధికారులు పనిచేయాలని సూచించారు. గ్రామంలో గుర్తించిన సమస్యలపై చర్యలు వేగవంతం చేయాలని, అభివృద్ధి పనుల్లో జాప్యం లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి ఖాజా మైనుద్దీన్, మండల ఉపాధి హామీ అధికారి స్వామి, పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు, జీహెచ్ఎం రామ్మూర్తి, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం అయ్యా స్వామి, ఎస్సై శేఖర్‌గౌడ్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ఉప సర్పంచ్ శారదమ్మ, వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్ శంకరన్న, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

సిద్దిపేట జిల్లా జైలులో ఖైదీలకు న్యాయ అవగాహన సదస్సు

సిద్దిపేట, అక్టోబర్ 2 (వుదయం బ్యూరో)

: మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సిద్దిపేట ఆధ్వర్యంలో, సంస్థ చైర్మన్ గౌరవనీయులు శ్రీ జి. సుదర్శన్ గారి ఆదేశాల మేరకు సిద్దిపేట జిల్లా జైలులో ఖైదీలకు న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట అదనపు సీనియర్ సివిల్ జడ్జి శ్రీ ఎ.కుమార స్వామి ముఖ్య అతిథిగా హాజరై ఖైదీలను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ జైలులో ఉన్న సమయంలో సత్ప్రవర్తనతో మెలగాలని, క్షణికావేశంలో చేసిన తప్పులను పునరాలోచించుకొని తమ ప్రవర్తనలో మార్పు తెచ్చుకోవాలని సూచించారు. జైలు శిక్షను కేవలం శిక్షగా మాత్రమే కాకుండా, జీవితాన్ని సరిదిద్దుకునే ఒక అవకాశంగా భావించాలని తెలిపారు. విడుదలైన అనంతరం తిరిగి నేరాలకు పాల్పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని, సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా జీవిస్తూ సమాజసేవలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. సత్ప్రవర్తన, క్రమశిక్షణ, మానవతా విలువలను అలవరచుకొని మంచి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని ఖైదీలకు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు శరత్ బాబు, ఎం. రవి కుమార్ మరియు జైలర్ శ్రీ వికాస్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు, తాగునీటి పనులకు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి శ్రీకారం

చిట్టి ఉమేష్ సొంత నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం

వుదయం, తెల్లాపూర్ ప్రతినిధి (అక్టోబర్ 2)

తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఉస్మాన్ నగర్, కొల్లూరు ప్రాంతంలో బీహెచ్ఈఎల్ ఎంప్లాయిస్ మోడల్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ బిమ్యాక్ సొసైటీ మాజీ కౌన్సిలర్ చిట్టి ఉమేష్ సొంత నిధులతో నిర్మించిన నూతన సీసీ రోడ్డును, ఇంటింటికీ రక్షిత మంచినీటి సరఫరా కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ అభివృద్ధి పనులతో స్థానికులకు రహదారి, తాగునీటి సౌకర్యాలు మరింత మెరుగుపడనున్నాయని తెలిపారు. కార్యక్రమంలో తెల్లాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ మల్లేపల్లి సోమిరెడ్డి, మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, మాజీ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఇంద్రారెడ్డి, మాజీ కౌన్సిలర్లు ఉమేష్, నాగరాజు, బాబ్జి, లచ్చిరాం నాయక్, శ్రీకాంత్, కొల్లూరు నర్సింహా, మలిరెడ్డి, సొసైటీ సభ్యులు, కేసీఆర్ నగర్ ఫేస్2 బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న గట్టమల్యాల గ్రామస్తులు

అంతర్జాతీయ సాఫ్ట్‌బాల్ క్రీడాకారిణి ఈశ్వరికి రూ.2 లక్షల ఆర్థిక సాయం

నంగునూరు, అక్టోబర్ 2:వుదయం

"మన ఊరి బిడ్డ... దేశం కోసం ఆడబోతోంది... ఆమె కలకు మనమంతా అండగా నిలుద్దాం" — ఈ ఒక్క ఆలోచన గట్టమల్యాల గ్రామస్తులను ఒక్కతాటిపైకి తెచ్చింది. ఆర్థిక ఇబ్బందులు అంతర్జాతీయ స్థాయిలో దేశానికి ప్రాతినిధ్యం వహించాలనే ఓ ప్రతిభావంతమైన క్రీడాకారిణి కలకు అడ్డంకిగా మారకుండా గ్రామస్తులు మానవత్వాన్ని చాటుకున్నారు.నంగునూరు మండలం గట్టమల్యాల జెడ్పీ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న బానోతు ఈశ్వరి భారత అండర్15 బాలికల సాఫ్ట్‌బాల్ జట్టుకు ఎంపికై అరుదైన ఘనత సాధించింది. చైనా వేదికగా అక్టోబర్ 12 నుంచి 18 వరకు నిర్వహించనున్న అంతర్జాతీయ అండర్15 సాఫ్ట్‌బాల్ పోటీల్లో ఆమె భారత జట్టు తరఫున ప్రాతినిధ్యం వహించనుంది. ఈశ్వరి స్వగ్రామం అక్కన్నపేట మండలంలోని కాపూర్ నాయక్ తండా. అంతర్జాతీయ పోటీలకు చైనా వెళ్లాల్సి రావడంతో ప్రయాణం, ఇతర ఖర్చులు వేల ఆర్థిక సహాయం అందించగా, గట్టమల్యాల గ్రామస్తులు రూ.1.50 లక్షలు సమకూర్చారు. మొత్తంగా రూ.2 లక్షల ఆర్థిక సహాయాన్ని శుక్రవారం గ్రామ పెద్దల సమక్షంలో సర్పంచ్ ఇంగె నరేశ్ చేతుల మీదుగా ఈశ్వరికి అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఈశ్వరిని ఘనంగా సత్కరించి, శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. అంతర్జాతీయ వేదికపై దేశానికి ప్రాతినిధ్యం వహించబోతున్న ఈశ్వరి విజయవంతంగా రాణించి భారత కీర్తిని ఇనుమడింపజేయాలని ఆకాంక్షించారు. ఈశ్వరి ప్రతిభను గుర్తించి ఆమెను సాఫ్ట్‌బాల్‌లో తీర్చి దిద్దడంలో కృషి చేసిన పీఈటీ రాజ్‌కుమార్ ను సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు తో పాటు గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. ఒక క్రీడాకారిణి అంతర్జాతీయ స్థాయికి ఎదగడం వెనుక విద్యార్థి కృషితో పాటు ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, తల్లిదండ్రుల ప్రోత్సాహం, సమాజం అందించే సహకారం ఎంత ముఖ్యమో ఈ కార్యక్రమం చాటిచెప్పింది. ఒక విద్యార్థిని ప్రతిభను కేవలం అభినందించడమే కాకుండా, ఆమె అంతర్జాతీయ ప్రయాణానికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించడం ద్వారా గట్టమల్యాల గ్రామస్తులు గ్రామీణ ఐక్యతకు, మానవత్వానికి ఆదర్శంగా నిలిచారు. ప్రతిభకు ఆర్థిక పరిస్థితులు అడ్డంకి కాకూడదనే గొప్ప సందేశాన్ని ఈ సంఘటన అందించింది. ఒకరి కలను నెరవేర్చేందుకు ఒక ఊరు మొత్తం కదిలితే సాధించలేనిది ఏదీ లేదని గట్టమల్యాల ప్రజలు నిరూపించారు. ఈశ్వరి చైనా వేదికపై భారత జెండాను రెపరెపలాడిస్తూ విజయంతో తిరిగి రావాలని గ్రామస్తులు, ఉపాధ్యాయులు, క్రీడాభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

రామాయంపేట మున్సిపాలిటీలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



అహింస,శాంతి మార్గంలో ఏదైనా సాధించవచ్చు : కౌన్సిలర్ గజవాడ నాగరాజు గుప్త

రామాయంపేట,అక్టోబర్ 2 (వుదయం ప్రతినిధి రాజాగౌడ్):

జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని గాంధీ చౌక్‌లో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహానికి మున్సిపల్ కౌన్సిలర్ గజవాడ నాగరాజు గుప్త పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అహింస, సత్యం, శాంతి మార్గంలో ఏదైనా సాధించవచ్చని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు జాతిపిత మహాత్మా గాంధీ అని కొనియాడారు. స్వాతంత్ర్య పోరాటంలో గాంధీజీ అనుసరించిన అహింసా సిద్ధాంతం ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. సత్యం, అహింస, సహనం, సమానత్వం వంటి విలువలను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో ఆచరించాలని సూచించారు. గాంధీజీ ఆశయాలు, సిద్ధాంతాలు నేటి సమాజానికి ఎంతో అవసరమని, ముఖ్యంగా యువత ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గాంధీజీ చూపిన శాంతి మార్గం ద్వారా సమాజంలో ఐక్యత, సోదరభావం పెంపొందుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్పర్సన్ పోచమ్మల నవనీత గణేష్, దేమే యాదగిరి, వార్డు కౌన్సిలర్ లు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

గాంధీజీ శాంతియుత పోరాటమే భారత దేశానికి స్వాతంత్రం



యాలాల మాజీ జెడ్పిటిసి సిద్రాల శ్రీనివాస్

యాలాల అక్టోబర్ 2 వుదయం ప్రతినిధి :-

మహాత్మ గాంధీ మరియు లాల్ బహదూర్ శాస్త్రి పోరాటమే భారతదేశానికి స్వాతంత్రం లభించింది అని ఈ యాలాల మాజీ జెడ్పిటిసి సిద్రాల శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని యాలల గ్రామంలో మహాత్మా గాంధీ లాల్ బహదూర్ శాస్త్రి జయంతులను పురస్కరించుకొని యాలాల్ మండల కేంద్రములో ఇరువురి మహనీయులకు యాలాల్ మండల మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిద్రాల శ్రీనివాస్ మాట్లాడుతూ జాతీయ నాయకుల కృషితోనే భారతదేశానికి స్వాతంత్రం లభించిందని తెలిపారు. దేశ నాయకులను స్మరించుకోవడం మన బాధ్యతలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాలాల మండల మరియు గ్రామ BRS పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు. నాయకులు మాజీ వైస్ ఎంపీపీ అనంతయ్య,ఆకుల బస్వరాజ్, రాఘవాపూర్ మాజీ సర్పంచ్ వెంకట య్య, తాండూర్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తిమ్మాయిపల్లి కృష్ణ, పాండు గౌడ్,మంత్రి వెంకటయ్య,అక్కంపల్లి నారాయణ, జక్కెపల్లి గణేష్, బాణపూర్ రాజు, కమ్మరి శేఖర్, గొల్ల శ్రీనివాస్, అన్నారం రాజు, భాస్కర చారి, కిషన్ రావు, కరణ్ కోట్ గౌస్,అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో దుబ్బాక మార్కెట్ కమిటీ కార్యదర్శి మృతి

దుబ్బాక ప్రతినిధి, అక్టోబర్ 02, వుదయం:

సిద్దిపేట జిల్లా దుబ్బాక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి సురేష్ శుక్రవారం గుండెపోటుతో మృతి చెందారు.గత మూడున్నర సంవత్సరాలుగా దుబ్బాక మార్కెట్ కమిటీలో కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న ఆయనకు, రెండు నెలల క్రితం కొండపాక మార్కెట్ కమిటీ ఇన్‌చార్జ్ కార్యదర్శిగా కూడా అధికారులు అదనపు బాధ్యతలు అప్పగించారు. అంకితభావంతో విధులు నిర్వహించే అధికారిగా పేరున్న సురేష్ తన స్వగ్రామమైన నిజామాబాద్ జిల్లా కేంద్రం లోని ఇంటి వద్ద గుండెపోటుతో కుప్పకూలిపోయారని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆసుపత్రికి తరలించేలోపే మృతి చెందారన్నారు. అందరితో కలుపుగోలుగా ఉంటూ మూడున్నర సంవత్సరాలుగా దుబ్బాక ప్రాంతానికి సేవలందించిన కార్యదర్శి సురేష్ మృతి పట్ల మార్కెట్ కమిటీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, రైతులు సంతాపం వ్యక్తం చేశారు. రైతుల కోసం అహర్నిశలు పనిచేసిన సురేష్ మృతి తీరని లోటని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వేడుకున్నారు.

బాపూజీ ఆశయాలకు మంట.. పుల్లికల్‌లో 'మందు' జాతర!

'డ్రై డే'నాడే బరితెగించిన బెల్టు బాబులు
అధికారుల 'మామూళ్ల' మత్తు..
చట్టానికి నీళ్లు వదిలిన యంత్రాంగం!
గాంధీ జయంతినాడూ దందానా?.. తిరగబడుతున్న పుల్లికల్ జనగ్రహం!

అయిజ అక్టోబర్ 02 వుదయం ప్రతినిధి

జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేళ.. అహింస, మద్యపాన నిషేధం వంటి ఆశయాలు కనీసం ఒక్కరోజైనా మార్మో గాల్సిన రోజే అది. కానీ జోగులాంబ గద్వాల్ జిల్లా అయిజ మండలం పుల్లికల్ గ్రామంలో మాత్రం చట్టం చచ్చిపోయింది! రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం 'డ్రై డే' విధించి మద్యం దుకాణాలకు సీళ్లు వేస్తే.. పుల్లికల్‌లో మాత్రం బెల్టు షాపు నిర్వాహకులు బరితెగించి అక్రమ మద్యం జాతర నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాలను తుంగలో తొక్కి, మద్యం ఏరులై పారిస్తున్నా సంబంధిత అధికారులు కళ్లప్పగించి చూడటం తీవ్ర నిరసనజ్వాలలకు దారితీస్తోంది. ఎక్సైజ్ 'మామూళ్ల' మౌనం!

డ్రై డే' రోజున చుక్క మద్యం కూడా బయటకు రాకుండా గస్తీ తిరగాల్సిన ఎక్సైజ్, పోలీసు యంత్రాంగం ఎక్కడ దాక్కుంది? పుల్లికల్‌లో పట్టపగలే మద్యం విక్రయాలు సాగుతున్నాయని ఊరంతా కేకలు వేస్తున్నా, అధికారులు కనీసం కదలకుపోవడం వెనుక ఏ స్థాయి 'మామూళ్ల' బంధం ఉందో అర్థమవుతూనే ఉందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమార్కులకు ఎక్సైజ్ అధికారులే అభయహస్తం అందించారా? నిబంధనలు కేవలం మైకులు, కాగితాలకే పరిమితమా? అని గ్రామస్థులు బూటుకాళ్లతో తొక్కినట్టు ప్రశ్నిస్తున్నారు. సస్పెన్షన్ వేటు పడాల్సిందే!

గాంధీజీ ఆశయాలను, ప్రభుత్వ నిబంధనలను బజారున పడేసిన ఈ అక్రమ మద్యం దందాపై ఎక్సైజ్ ఉన్నతాధికారులు తక్షణమే విచారణ జరిపించాలి. పుల్లికల్‌లో బెల్టు షాపులు నడుపుతున్న నిందితులపై క్రిమినల్ కేసులు పెట్టడంతో పాటు, వారికి వెన్నుదన్నుగా నిలిచిన సంబంధిత అధికారులపై తక్షణమే సస్పెన్షన్ వేటు వేయాలని గ్రామస్థులు హెచ్చరిస్తున్నారు. మరి ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ ఉలిక్కిపడి కొరడా ఝుళిపిస్తుందో.. లేక అక్రమార్కుల ముందు మోకరిల్లుతుందో వేచి చూడాలి!

జర్నలిస్టులకు వెంటనే 'క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు' మంజూరు చేయాలి!

మాగనూర్ అక్టోబర్ 02 (వుదయం న్యూస్)

మాగనూర్ సూర్య న్యూస్‌అహర్నిశలు ప్రజల సమస్యల పరిష్కారం కోసం శ్రమిస్తున్న విలేకరుల ఆరోగ్య భద్రతను ప్రభుత్వం విస్మరించకూడదని, జర్నలిస్టులందరికీ వెంటనే 'క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు' మంజూరు చేయాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్లూజె హెచ్ 143) మాగనూరు మండల శాఖ్యులు డిమాండ్ చేశారు.గాంధీ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం టీయూడబ్లూజె హెచ్ 143 మాగనూరు మండల,గ్రామ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అనంతరం గౌరవ ముఖ్యమంత్రికి బహిరంగ లేఖలు పంపారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సుదీర్ఘకాల సమస్యలను, సంక్షేమ ప్రాధాన్యతలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు.

ఈ సందర్భంగా మండల యునియాన్ శాఖ్యులు మాట్లాడుతూ నిరంతరం ప్రజాసేవలో ఉండే జర్నలిస్టులు , వారి కుటుంబ సభ్యులు హఠాత్తుగా అనారోగ్యానికి గురైతే ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వమే చొరవ తీసుకుని ఉచిత మెరుగైన వైద్య సేవలు అందేలా క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల సొంతింటి కలను నెరవేరుస్తూ, అర్హులైన విలేకరులకు వెంటనే ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు.

జర్నలిస్టుల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి, సమస్యలన్నింటినీ కాలపరిమితితో పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.సమాజానికి నాలుగో స్తంభంగా నిలిచే జర్నలిస్టుల ఆవేదనను అర్థం చేసుకుని, వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్లూజె హెచ్ 143 మండల సభ్యులు, స్థానిక జర్నలిస్టులు పాల్గొన్నారు.

బిజినపల్లి లో గాంధీ, శాస్త్రి జయంతి

బిజినపల్లి, అక్టోబరు 2 (వుదయం ప్రతినిధి):

గ్రామ పంచాయతీ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామసభ సమావేశం ఏర్పాటు చేసి స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు, వీబీజీ రాంజీ ఉపాధి హామీ పనులు, గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించారు.అనంతరం పంచాయతీ ఆవరణలో బిజినపల్లి గ్రామ పూర్తి మ్యాప్‌ను రూపొందించి, అందులోని అన్ని కాలనీలు, ప్రభుత్వ కార్యాలయాలు, చెరువులు, ఇతర ముఖ్య ప్రాంతాలను గుర్తించారు.గ్రామ భౌగోళిక స్వరూపం, ముఖ్య ప్రాంతాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో సర్పంచ్ మిద్దె ఇందిరా రాములు, ఉప సర్పంచ్ గడ్డమీది మహేష్, ఏపీఓ మల్లికార్జున్, పంచాయతీ కార్యదర్శి బాలరాజు, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

హద్నూర్ సీఐగా ఎం. నర్సింలు బాధ్యతల స్వీకరణ

న్యలకల్ అక్టోబర్ 2 (వుదయం ప్రతినిధి)

జహీరాబాద్ రూరల్ సీ ఐ జక్కుల హనుమంతు సార్ ప్రభుత్వ అధికారుల ఆదేశాల మేరకు బదిలీపై వెళ్లడం జరిగింది. గత రెండు సంవత్సరాలుగా నిధులు నిర్వహించారు వారి స్థానంలో కొత్తగా యం నర్సింలు సీ ఐ గా అక్టోబర్ 2న. శుక్రవారం ఉదయం న్యాల్కల్ మండలంలోని హద్నూర్ పోలీస్ స్టేషన్లోని సి ఐ కార్యాలయంలో విధులో చేరారు మహబూబ్ నగర్ జిల్లాలో క్రైమ్ విభాగంలో విధులను నిర్వసిస్తు బదిలీ పై వచ్చారు

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించిన కౌన్సిలర్

సంగారెడ్డి వుదయం

సంగారెడ్డి పట్టణం లోని 34 వార్డు సరస్వతి నగర్ లో ఉన్న రేషన్ షాప్ నెంబర్ 47 లో లబ్ధిద

గ్రామాల వారీగా అభివృద్ధి
పనుల ప్రతిపాదనలు

2027–28 ఆర్థిక సంవత్సరానికి పనుల గుర్తింపు ప్రక్రియ ప్రారంభం

కోహీర్, అక్టోబరు 2 (వుదయం ప్రతినిధి):

కోహీర్ మండలంలోని గ్రామాల్లో శుక్రవారం పంచాయతీ అధికారుల సమక్షంలో గ్రామసభలు నిర్వహించారు. మాచిరెడ్డిపల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో 2027-28 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన అభివృద్ధి పనుల గుర్తింపు ప్రక్రియను ప్రారంభించారు.కింద చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి పనులను గ్రామసభలో గుర్తించారు. గ్రామాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించారు. ఉపాధి కల్పనకు దోహదపడే పనులతో పాటు గ్రామీణ రహదారుల అభివృద్ధి పనులను ప్రతిపాదించనున్నారు. నీటి సంరక్షణ, పారిశుద్ధ్యం, పచ్చదనం, ప్రజా మౌలిక వసతులకు సంబంధించిన పనులను కూడా గుర్తించనున్నారు.స్థానిక అవసరాలను పరిశీలించి గ్రామాల వారీగా పనులకు ప్రాధాన్యత క్రమాన్ని రూపొందించనున్నారు. గ్రామస్థులు తమ ప్రాంతానికి అవసరమైన పనులను పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. గుర్తించిన పనుల వివరాలను సంబంధిత అధికారులకు సమర్పించనున్నట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎం. మామెమ్మ, పంచాయతీ కార్యదర్శి రవీందర్, వాటర్‌షెడ్ సిబ్బంది ఇక్బాల్, సురేష్ తదితరులు పాల్గొన్నారు. పనుల గుర్తింపు అనంతరం గ్రామాల వారీగా ప్రతిపాదనలను పూర్తి చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

గ్రామ సభల ద్వారా ప్రజల
అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనుల ఎంపిక

మహబూబ్‌నగర్ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) మధుసూదన్ నాయక్ అడ్డకల్ మండల కేంద్రంలో నిర్వహించిన గాంధీ జయంతి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం అడ్డకల్ గ్రామంలో నిర్వహించిన గ్రామ సభకు MPDO, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి, సర్పంచ్, ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, EC తదితరులతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా గ్రామ సభలో గ్రామ ప్రజల అవసరాలు, స్థానిక సమస్యలు, మౌలిక వసతుల కల్పన, పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారులు తదితర అంశాలపై చర్చించారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన పనులను ప్రజల భాగస్వామ్యంతో గుర్తించి, ప్రాధాన్యత క్రమంలో చేపట్టేందుకు గ్రామ సభలు కీలక వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు.VBGRAMG పథకం కింద గ్రామానికి అవసరమైన పనులను గుర్తించడం, వాటి ప్రాధాన్యతను నిర్ణయించడం, గ్రామ ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని పనులను ఎంపిక చేయడం వంటి అంశాలపై గ్రామ సభలో చర్చించారు. గ్రామ అవసరాలకు అనుగుణంగా పనుల ప్రతిపాదనలు రూపొందించేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.అనంతరం ముసాపేట మండలం జనంపేట గ్రామంలో నిర్వహించిన గ్రామ సభకు సర్పంచ్, ఉప సర్పంచ్, EC, పంచాయతీ కార్యదర్శితో కలిసి అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ హాజరయ్యారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన పనులు, ప్రజల ప్రాధాన్యతలు, స్థానికంగా చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. జనంపేట గ్రామంలో కూడా VBG RAMG పథకం కింద చేపట్టాల్సిన పనులను గ్రామ ప్రజల అవసరాలు, ప్రాధాన్యతలను దృష్టిలో ఉంచుకుని ఎంపిక చేసే అంశంపై గ్రామ సభలో చర్చ జరిగింది. గ్రామ సభల ద్వారా ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి ప్రణాళికలను రూపొందించి, గ్రామాల సమగ్ర అభివృద్ధికి అవసరమైన పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టే ప్రక్రియ కొనసాగుతుందని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.

మున్సిపల్ కార్మికులకు దుస్తుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి

నారాయణఖేడ్, అక్టోబర్0 2 (వుదయం)

నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి నారాయణఖేడ్ శాసనసభ్యులు, లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్మికులకు దుస్తులను పంపిణీ చేశారు.
అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణ పరిశుభ్రతలో పారిశుద్ధ్య కార్మికులు అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఎండ, వాన, చలి అని లేకుండా ప్రజల ఆరోగ్యం కోసం అవిశ్రాంతంగా శ్రమిస్తున్నారని కొనియాడారు. సామాజిక సేవా దృక్పథంతో కార్మికులకు దుస్తులు అందించిన లయన్స్ క్లబ్ సభ్యులను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, కార్మికులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

చట్టం మీకు చుట్టమా.. చట్టాలు మీకు వర్తించవా?

పేరుకే సర్పంచ్.. పెత్తనం అంతా భర్తదేనా?
కోనాపూర్ లో పంచాయతీ పాలనపై ఆరోపణలు
- గ్రామ పంచాయతీ తీర్మానం లేకుండానే పనులు చేపట్టారంటూ ఆరోపణలు
- ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు సమాచారం ఇవ్వలేదని విమర్శలు
- ఇప్పటికే మహిళా భవనం ఉండగా.. రూ.10 లక్షలతో మరో భవనానికి ప్రతిపాదనలు
- సర్పంచ్ భర్త జోక్యంపై గ్రామస్థుల అభ్యంతరాలు
- పనుల తీర్మానాలు, అనుమతులు, నిధుల వివరాలు బహిర్గతం చేయాలని డిమాండ్

దౌల్తాబాద్, అక్టోబర్ 2(వుదయం):

గ్రామ పంచాయతీ పాలనలో ప్రజాస్వామ్య పద్ధతులు, పారదర్శకత, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యానికి ప్రాధాన్యం ఉండాలి.అయితే దౌల్తాబాద్ మండలంలోని కోనాపూర్ గ్రామంలో పంచాయతీ పాలన తీరుపై పలు ఆరోపణలు, విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గ్రామ పంచాయతీ తీర్మానాలు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం లేకుండానే కొన్ని పనులకు సంబంధించి నిర్ణయాలు తీసుకుంటున్నారనే ఆరోపణలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి.

తీర్మానం లేకుండానే పనులా?

గ్రామంలో మహిళల కోసం ఇప్పటికే పంచాయతీ భవనంలో ప్రత్యేకంగా మహిళా భవనం అందుబాటులో ఉందని స్థానికులు చెబుతున్నారు. అటాచ్డ్ బాత్‌రూమ్ సదుపాయం కూడా ఉన్నప్పటికీ.. మరో ప్రాంతంలో కొత్తగా మహిళా భవనం నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయడంపై వారు ప్రశ్నలు సంధిస్తున్నారు.
కొత్త నిర్మాణానికి పంచాయతీ తీర్మానం ఉందా? గ్రామసభలో దీనిపై చర్చించారా? ప్రజల అభిప్రాయాలను తీసుకున్నారా? అనే అంశాలపై సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాలని గ్రామస్థులు కోరుతున్నారు.

ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు సమాచారం లేదా?

పంచాయతీ పరిధిలో చేపట్టే ముఖ్యమైన అభివృద్ధి పనులపై ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు కనీస సమాచారం కూడా ఇవ్వలేదని కొందరు ప్రజాప్రతినిధులు ఆరోపిస్తున్నారు. పంచాయతీ పాలనలో ఎన్నికైన ప్రజాప్రతినిధులందరినీ భాగస్వామ్యం చేయాల్సి ఉండగా.. ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నిస్తున్నారు.

ఉన్న భవనం ఉండగా.. కొత్తది ఎందుకు?

ఇప్పటికే ఉన్న మహిళా భవనానికి అవసరమైన మరమ్మతులు చేపడితే సుమారు రూ.3 లక్షల వ్యయంతోనే వినియోగంలోకి తీసుకురావచ్చని స్థానికులు చెబుతున్నారు. అలాంటప్పుడు సుమారు రూ.10 లక్షలతో కొత్త భవనం నిర్మించేందుకు ప్రతిపాదనలు ఎందుకు సిద్ధం చేశారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.
ప్రజాధనాన్ని అవసరానికి అనుగుణంగా వినియోగించాల్సిన సమయంలో.. ఇప్పటికే ఉన్న భవనాన్ని వినియోగించకుండా కొత్త నిర్మాణానికి నిధులు కేటాయించాల్సిన అవసరం ఏమిటని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు.

విలువైన స్థలంలో నిర్మాణం ఎందుకు?

గ్రామ పంచాయతీ పరిధిలో విలువైన స్థలంలోనే కొత్త మహిళా భవనం నిర్మించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. ఇప్పటికే సౌకర్యాలతో కూడిన భవనం అందుబాటులో ఉన్నప్పుడు మరోచోట నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఏమిటో అధికారులు వివరించాలని కోరుతున్నారు.
ఉన్న వనరులను సమర్థంగా వినియోగించకుండా కొత్త నిర్మాణాలకు ప్రాధాన్యం ఇవ్వడంపై వారు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

సర్పంచ్ భర్త జోక్యంపై ఆరోపణలు

ఎన్నికైన సర్పంచ్ ఉండగా.. పంచాయతీ వ్యవహారాల్లో ఆమె భర్త జోక్యం చేసుకుంటున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. పంచాయతీకి సంబంధించిన అధికారిక వ్యవహారాలు, నిర్ణయాల్లో ఎన్నికైన ప్రజాప్రతినిధులే ముందుండాల్సి ఉంటుందని, కుటుంబ సభ్యుల జోక్యం ఉండకూడదని కొందరు గ్రామస్థులు పేర్కొంటున్నారు.అయితే సర్పంచ్ భర్త జోక్యంపై వస్తున్న ఆరోపణలపై సర్పంచ్ లేదా ఆమె భర్త అధికారికంగా స్పందించాల్సి ఉంది. వారి వివరణ వెలువడితేనే ఈ ఆరోపణలపై పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

అధికారుల సమాధానం ఏంటి?

గ్రామసభ లేదా పంచాయతీ తీర్మానం లేకుండానే పనులు చేపట్టారా? ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు సమాచారం ఇచ్చారా? ఇప్పటికే మహిళా భవనం ఉన్నప్పటికీ కొత్త భవన నిర్మాణానికి ప్రతిపాదనలు ఎందుకు సిద్ధం చేశారు? రూ.10 లక్షల నిధులకు ప్రతిపాదన ఎలా వచ్చింది? పనికి సంబంధించిన అంచనాలు, అనుమతులు ఏమిటి? అనే అంశాలపై సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని గ్రామస్థులు కోరుతున్నారు. ప్రజాధనంతో చేపట్టే ప్రతి అభివృద్ధి పనిలో అవసరం, ప్రజాప్రయోజనం, పారదర్శకత, నిబంధనల పాటింపు ఉండాలని వారు పేర్కొంటున్నారు.ఇప్పటికే అందుబాటులో ఉన్న భవనాన్ని వినియోగించుకునే అవకాశం ఉన్నప్పుడు కొత్త నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయడానికి గల కారణాలను అధికారులు బహిర్గతం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.అలాగే పంచాయతీ తీర్మానాలు, పనుల అంచనాలు, అనుమతులు, నిధుల మంజూరు వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలని గ్రామస్థులు కోరుతున్నారు.

గాంధీజీని కొనియాడడం కాదు.. ఆచరించాలి!

సత్యం, అహింసా మార్గాలే సమాజానికి దిక్సూచి
ఆయన ఆదర్శాలతోనే సమగ్ర గ్రామాభ్యున్నతి
కేటీ దొడ్డి సర్పంచుల సంఘం అధ్యక్షురాలు సరోజ తిక్కన్న
సోంపురంలో ఘనంగా బాపూజీ జయంతి వేడుకలు

కేటీ దొడ్డి అక్టోబర్ 02 (వుదయం బ్యూరో)

మహాత్మా గాంధీని ఏటా ఒకరోజు మాత్రమే స్మరించుకుని వదిలేయడం కాదని, ఆయన జీవితాంతం పాటించి చూపిన సత్యం, అహింస, సేవా మార్గాలను నిత్యజీవితంలో అనుసరించడమే ఆ మహనీయునికి సమర్పించే నిజమైన నివాళి అని కేటీ దొడ్డి మండల సర్పంచుల సంఘం అధ్యక్షురాలు, సోంపురం గ్రామ సర్పంచ్ సరోజ తిక్కన్న పిలుపునిచ్చారు. గురువారం మండల పరిధిలోని సోంపురం గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రాంగణంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం సరోజ తిక్కన్న ప్రసంగించారు.అహింసాయుధంతో స్వాతంత్ర్య సమరం సత్యాన్ని మార్గంగా, అహింసను శక్తివంతమైన ఆయుధంగా మలచుకుని పరాయి పాలనపై ధ్వజమెత్తిన మహానాయకుడు గాంధీజీ అని కొనియాడారు. ఆయన నిస్వార్థ త్యాగం, నిరంతర సేవ, దేశం పట్ల చూపిన అమితమైన నిబద్ధత రాబోయే తరాలకు ఎప్పటికీ తరగని స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. బాపూజీ కలలు కన్న 'గ్రామ స్వరాజ్యం' సాధిద్దాం గాంధీజీ కలలు కన్న 'గ్రామ స్వరాజ్యం' సాకారం కావాలంటే ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను సమర్థవంతంగా భుజానకెత్తుకోవాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల్లో పరిశుభ్రతకు అగ్రతాంబూలం ఇవ్వడంతో పాటు, ప్రజల మధ్య ఐక్యత, సోదరభావం, సామాజిక బాధ్యతలను మరింత పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు.
మాటలకే పరిమితమైతే సరికాదు! వేదికలపై గాంధీజీ సూత్రాలను కొనియాడి, ఆచరణలో ఆయన ఆశయాలను విస్మరించడం ఎంతమాత్రం సరికాదు. సత్యం, అహింస, స్వచ్ఛత, సేవ వంటి మహత్తర విలువలను ప్రతి ఒక్కరూ తమ అనునిత్య జీవితంలో భాగం చేసుకోవాలి" అని స్పష్టం చేశారు. యువతరం గాంధీజీ ఆదర్శాలను నిలువెల్లా నింపుకుని గ్రామాభివృద్ధిలో క్రియాశీల పాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణయ్య, వార్డు సభ్యులు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు, యువకులు, మహిళలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని బాపూజీకి ఘన నివాళులర్పించారు.

నేటికీ 12సంవత్సరాలు పూర్తి "కళ్యాణ లక్ష్మి" పథకం

మాజీ ఏఎంసి చెర్మన్ సురేందర్

పూడూర్ అక్టోబర్ 3, (వూదయం)

వికారాబాద్ జిల్లా పరిగి పట్టణం, పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు కొండంత బాసటగా నిలిచిన కళ్యాణ లక్ష్మి పథకం ప్రారంభమై నేటికి విజయవంతంగా 12సంవత్సరాలు పూర్తయినట్లు పరిగి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతిగారి సురేందర్ కుమార్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత అప్పటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఎంతో దూరదృష్టితో,మానవీయ కోణంలో ఈ అద్భుతమైన పథకానికి రూపకల్పన చేశారని కొనియాడారు.ఈ మహత్తర పథకానికి కళ్యాణ లక్ష్మి అనే అద్భుతమైన పేరును సూచించింది వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అని ఆయన గుర్తు చేశారు.ప్రతి ఆడబిడ్డ పెళ్లికి ఒక మేనమామలా అండగా నిలిచిన అపూర్వమైన పథకం ఇదని ఆయన స్పష్టం చేశారు.కాంగ్రెస్ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో కళ్యాణ లక్ష్మి పథకం కింద లక్ష రూపాయల నగదుతో పాటు తులం బంగారం ఇస్తామని అన్ని కులాల,వర్గాల ప్రజలకు హామీలు ఇచ్చి ఓట్లు దండుకుందని విమర్శించారు.అధికారం లోకి వచ్చిన తర్వాత ఆ హామీలను బూడిదలో పోసిన పన్నీరులా మార్చి,పేద కుటుంబాలను నట్టేట ముంచుతూ తీవ్రంగా మోసం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ మాటలను నమ్మి మోసపోయామని ఈరోజు పేదలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అరవింద్ రావు, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి . బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు పాల్గొన్నారు

మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళులు

మహాత్మా గాంధీ ఆశయాలు అందరికీ ఆదర్శప్రాయం
జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

సంగారెడ్డి, అక్టోబర్ 2:-వుదయం.



మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్య సాధన కోసం మహాత్మా గాంధీ అహింస,సత్యాగ్రహ మార్గాలను అనుసరించి ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చారని అన్నారు. సత్యం, అహింస, శాంతి, స్వచ్ఛత, గ్రామ స్వరాజ్యం వంటి మహాత్మా గాంధీ ఆశయాలు అందరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. గాంధీజీ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడుస్తూ సమాజ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో అధికారులు, కలెక్టరేట్

ఏ ఓ, సిబ్బంది ,తదితరులు పాల్గొని మహాత్మా గాంధీకి ఘనంగా నివాళులర్పించారు.

గాంధీ, శాస్త్రి ఆశయాలు
యువతకు ఆదర్శం

సంగారెడ్డిలో ఘనంగా జయంతి వేడుకలు

సంగారెడ్డి, అక్టోబర్ 2:వుదయం

గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఉమ్మడి మెదక్ జిల్లా ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను సంగారెడ్డి జిల్లా పరిషత్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు డా. పూసల లింగాగౌడ్ మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ ఆలోచనా విధానం, జీవనశైలి, అహింస, శాంతి సిద్ధాంతాలు ప్రపంచానికి ఎంతో గొప్ప సందేశాన్ని అందించాయని పేర్కొన్నారు. లాల్ బహదూర్ శాస్త్రి జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.
సామాజిక సేవలో భాగంగా సేవలందిస్తున్న రాష్ట్ర బీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పి. ప్రభుగౌడ్, బీసీ జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున్ పాటిల్, జిల్లా విశ్రాంత సైనికుల సంఘం ప్రతినిధి లక్ష్మీనారాయణను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ప్రధాన కార్యదర్శి డి. అంజయ్య మాట్లాడుతూ గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ప్రభుగౌడ్, మల్లికార్జున్ పాటిల్ ప్రసంగించారు. కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు నాగిరెడ్డి, కిషన్, విశ్రాంత తహసీల్దార్ కిష్టయ్య, దశరథ్, విశ్రాంత సైనికులు, స్థానిక యువత శ్రీధర్, మహేంద్ర, సజ్జద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో విశ్రాంత మండల విద్యాధికారి డి. అంజయ్య వందన సమర్పణ చేశారు.

మంత్రి దామోదర్‌కు దత్తగిరి మహారాజ్ ఆశ్రమం ఆహ్వానం

సంగారెడ్డి వుదయం :

ఝరాసంగం మండలం బర్దిపూర్‌లోని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రమైన శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో శని అమావాస్య సందర్భంగా నిర్వహించనున్న ప్రత్యేక పూజా కార్యక్రమాలకు రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను ఆశ్రమ నిర్వాహకులు ఆహ్వానించారు.ఆశ్రమ నిర్వాహకులు వైరాగ్య శిఖామణి అవధూతగిరి మహారాజ్, సిద్ధేశ్వరానందగిరి మహారాజ్‌లు హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో ఆయనను కలిసి, శ్రీ జ్యేష్ఠా దేవి సహిత శనైశ్చరులకు నిర్వహించే తైలాభిషేకం, యజ్ఞ కార్యక్రమాల్లో పాల్గొనాలని ప్రత్యేకంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మల్లికార్జున్ పాటిల్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాంరెడ్డి పాల్గొన్నారు.

పేదింటి ఆడబిడ్డలకు అండగా నిలిచిన కళ్యాణ లక్ష్మి

***కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి**

దుబ్బాక ప్రతినిధి, అక్టోబర్ 02, వుదయం:

పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించాలనే సంకల్పంతో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రారంభించిన కళ్యాణ లక్ష్మి పథకం 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దుబ్బాక లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి పాల్గొని కేసీఆర్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. 2014 అక్టోబర్ 02 న ప్రారంభమైన కళ్యాణ లక్ష్మి పథకం తెలంగాణలోని లక్షలాది పేద కుటుంబాలకు అండగా నిలిచిందని అన్నారు. ఆడబిడ్డ పెళ్లి తల్లిదండ్రులకు భారం కాకూడదనే గొప్ప ఆలోచనతోకేసీఆర్ ఈ పథకాన్నిప్రవేశపెట్టారని పేర్కొన్నారు. కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా ఇప్పటివరకు సుమారు 12.71 లక్షల కుటుంబాలకు లబ్ధి చేకూరగా, రూ.11,130 కోట్ల ఆర్థిక సహాయం అందించడం జరిగిందని తెలిపారు. ఇది కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాదని, పేదింటి ఆడబిడ్డల ఆత్మగౌరవానికి, తల్లిదండ్రుల కష్టానికి అండగా నిలిచిన సంక్షేమ కార్యక్రమమని అన్నారు. ఎన్నికల సమయంలో తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఆ హామీ అమలుపై స్పష్టత ఇవ్వకుండా కళ్యాణ లక్ష్మి పథకం భవిష్యత్తుపై కూడా ఆందోళన కలిగిస్తోందని విమర్శించారు. పేద కుటుంబాల ఆశలను రాజకీయ హామీలకే పరిమితం చేయకుండా, కళ్యాణ లక్ష్మి పథకాన్ని నిరంతరాయంగా అమలు చేస్తూ, ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ నాయకత్వంలో ప్రారంభమైన కళ్యాణ లక్ష్మి పథకం పేదింటి ఆడబిడ్డలకు అండగా నిలిచిన సంక్షేమ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, బి.ఆర్.ఎస్ నాయకులు పలువురు పాల్గొన్నారు.

గాంధీజీకి ఘన నివాళి

సంగారెడ్డి వుదయం :

జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీ కీలక పాత్ర పోషించారని, అహింసా సిద్ధాంతానికి ఆయన మార్గదర్శకులని పేర్కొన్నారు. గాంధీజీ బోధించిన సత్యం, అహింస, శాంతి, సామరస్య సూత్రాలు నేటి తరానికి కూడా మార్గదర్శకంగా నిలుస్తున్నాయని అన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, ఐపీఎస్, సంగారెడ్డి డీఎస్పీ సత్యయ్య గౌడ్, ఏఆర్ డీఎస్పీ నరేందర్, డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ రమేష్, ఎస్పీ ఇన్‌స్పెక్టర్ సదా నాగరాజు, ఆర్ఐలు సురేష్ నాయక్, డానియెల్, రాజశేఖర్ రెడ్డి, డీపీఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాము కాటుకు పాడి గేదె మృతి - రైతు కన్నీరు

మిరుదొడ్డి, అక్టోబర్ 2 , వుదయం:

సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం ధర్మారం గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. పాము కాటుకు గురై పాడి గేదె మృతి చెందడంతో రైతు కుటుంబం కన్నీరుమున్నీరైంది. ధర్మారం గ్రామానికి చెందిన రైతు సుంకరి గోపాల్ రోజు మాదిరిగానే గురువారం సాయంత్రం తన వ్యవసాయ పొలం వద్ద పాడి గేదెను కట్టేసి ఇంటికి వెళ్లారు. శుక్రవారం ఉదయం పొలం వద్దకు వెళ్లి చూసేసరికి గేదె మృతి చెంది పడి ఉండటాన్ని చూసి కన్నీటి పర్యంతమయ్యారు. పాము కాటు వల్లే గేదె మృతి చెందిందని రైతు తెలిపారు. దీంతో తమకు సుమారు రూ. 80 వేల వరకు నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయంతో పాటు పాడి గేదెపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్న తమకు, గేదె చనిపోవడంతో ఉపాధి కోల్పోయామని వాపోయారు. ప్రభుత్వం స్పందించి తమకు నష్టపరిహారం అందించాలని బాధిత రైతు గోపాల్ వేడుకున్నారు.

గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి చేయాలి

ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి, డీసీసీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి

నారాయణఖేడ్, అక్టోబర్ 02 (వుదయం)

మహాత్మా గాంధీ ఆశయాలకు అనుగుణంగా ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గురువారం నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని బైపాస్ రోడ్డులో ఉన్న గాంధీ విగ్రహానికి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ.. సత్యం, అహింస, ప్రజాస్వామ్యం, సామాజిక సమానత్వం కోసం గాంధీజీ

గాంధీజీకి ఘన నివాళులు అర్పించిన
ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



అక్టర్ పేట-భూంపల్లి, అక్టోబర్ 02, వుదయం:

గాంధీ జయంతి సందర్భంగా దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మహాత్మా గాంధీకి ఘన నివాళులు అర్పించారు. శుక్రవారం అక్టర్‌పేటభూంపల్లి మండలం పోతారెడ్డిపేట గ్రామంలో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే కొత్తప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యలతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సత్యం, అహింస, శాంతి మార్గాలను ప్రపంచానికి చాటిన మహాత్ముని ఆశయాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పేర్కొన్నారు. గాంధీజీ చూపిన బాటలో నడవాలని పిలుపునిచ్చారు.

అక్షరానికి ఆంక్షల ఉరి!

ప్రజాస్వామ్య నాలుగో స్తంభంపై పాలకుల వినాశకర నిర్లక్ష్యం!

జర్నలిస్టుల భద్రత గాలికి.. సంక్షేమ హామీలు నీటి మూటలేనా?

గద్వాల గాంధీ చౌక్‌లో రగిలిన అక్షర అగ్నిపర్వతం.. కలం యోధుల మహా సంగ్రామం!

గద్వాల, అక్టోబర్ 02 (వుదయం బ్యూరో)

సమాజపు చీకట్లను చీల్చే అక్షర జ్యోతులకు పాలకుల నిర్లక్ష్యం గ్రహణమై పట్టుకుంది! ప్రజాసమస్యలపై పదునైన కలాలతో సమరం సాగించే వర్కింగ్ జర్నలిస్టుల బతుకులు నేడు అభద్రతా అంధకారంలో కొట్టుమిట్టాడుతున్నాయి. ఓట్ల వేటలో జర్నలిస్టులపై వంచనాత్మక వాగ్దానాల వర్షం కురిపించిన రాజకీయ నాయకులు.. పీఠమెక్కాక వారి హక్కులను, భద్రతను పాతరేస్తున్నారు! విధి నిర్వహ ణలో ప్రాణాలకు రక్షణ లేక, సంక్షేమ పథకాలు దక్కక కుమిలిపోతున్న పాత్రికేయ లోకం పాలకుల నయవంచనపై గద్వాల గాంధీ చౌక్ సాక్షిగా నిప్పులు చెరిగింది. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గద్వాల పట్టణంలోని గాంధీజీ విగ్రహం వద్ద ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టుల మహా నిరసన ఘీంకార సభ జరిగింది. బెంగ ళూరులో జరిగిన జాతీయ కార్యవర్గ తీర్మానం మేరకు గాంధీ జయంతిని 'పనిచేస్తున్న పాత్రికేయుల డిమాండ్ల దినం'గా పాటిస్తూ పాలక వర్గాల వైఖరిపై విరుచుకుపడ్డారు. అనంతరం కలెక్టరేట్ అధికారులకు తమ డిమాండ్ల నివేదికను హెచ్చరిక రూపంలో అందజేశారు.

భద్రత లేని విధి నిర్వహణ.. కాలరాస్తున్న రక్షణ చట్టాలు! ఈ సందర్భంగా ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. జర్నలిస్టుల రక్తాన్ని పిండేస్తున్న మాఫియాలు, రాజకీయ గూండాలపై చర్యలు లేవు కానీ, నిజాన్ని నిర్భయంగా రాసే పాత్రికేయులపై దాడులు నిత్యకృత్యమయ్యాయి. ప్రభుత్వాలు వెంటనే నిద్రమత్తు వదిలి ప్రత్యేక భద్రతా చట్టాలు తీసుకరావాలి."ప్రత్యేక చట్టాలు తక్షణమే తెండి: విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులపై దాడులకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చట్టబద్ధమైన ప్రత్యేక రక్షణ చట్టాలను తీసుకురావాలి. 1955, 1958 చట్టాల పునరుద్ధరణ: గతంలో వర్కింగ్ జర్నలిస్టులకు రక్షణగా నిలిచిన చట్టాలను పునరుద్ధరించి వృత్తిపరమైన భద్రతను గ్యారెంటీ చేయాలి. సమగ్ర మీడియా కమిషన్, వేజ్‌బోర్డు: జర్నలిస్టుల ఆర్థిక దోపిడీని అరికట్టేందుకు సమగ్ర మీడియా కమిషన్ మరియు నూతన వేజ్‌బోర్డును తక్షణమే ఏర్పాటు చేయాలి. ఓట్ల కోసం దండాలు.. అధికారం వచ్చాక బండకేసి బాదుడే! జర్నలిస్టుల సంక్షేమం పట్ల ప్రభుత్వాలు అవలంబిస్తున్న దగాకోరు విధానాలపై నాయకులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇళ్లు, ఇళ్ల స్థలాల కేటాయింపు: ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన ప్రతి వర్కింగ్ జర్నలిస్టుకు ఇళ్లు లేదా ఇళ్ల స్థలాలను బేషరతుగా కేటాయించాలి. ఉచిత క్యాష్‌లెస్ వైద్యం: జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య భద్రత కోసం ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా కార్పొరేట్ ఆసుపత్రుల్లో పనిచేసే ఉచిత క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు తక్షణమే జారీ చేయాలి. దేశాధ్యక్షురాలికి వినతి.. తెగేదాకా లాగొద్దు! జర్నలిస్టుల సమస్య లను వివరిస్తూ భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు సమగ్ర నివేదిక పంపినట్లు వెల్లడించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా కంటితుడుపు చర్యలు స్వస్తి చెప్పి, ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఐక్య పోరాటాలతో ప్రభుత్వాల పునాదులు కదిలిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు యూనియన్ జిల్లా నాయకులు, వివిధ విలేకరుల సంఘాల ప్రతినిధులు, జర్నలి స్టులు భారీ సంఖ్యలో పాల్గొని తమ నిరసన తెలిపారు.

గోడ కూల్చివేతపై ముదిరాజ్ సంఘం ఆగ్రహం

"అనుమతి లేకుండా స్థలంలోకి ఎలా ప్రవేశిస్తారు?".. బాధ్యులపై కఠిన చర్యలకు డిమాండ్

పోలీసులను ఆశ్రయించిన తెలుగు ముదిరాజ్ మత్స్యకారుల సంఘం.. ఘటనపై సమగ్ర విచారణకు విజ్ఞప్తి

గద్వాల అక్టోబర్ 02 (వుదయం కరస్పాండెంట్)

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో తెలుగు ముదిరాజ్ మత్స్యకారుల సంఘానికి చెందిన కమిటీ హాల్ స్థలంలో కాంపౌండ్ గోడ కూల్చివేత ఘటనపై సంఘం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. తమ అనుమతి లేకుండా స్థలంలోకి ప్రవేశించి కాంపౌండ్ గోడను కూల్చివేశారని ఆరోపిస్తూ విజయవాడ వెంకటరాములు, ఆయన అనుచరులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరింది. గద్వాల పట్టణంలోని 2వ రైల్వే గేట్ సమీపంలోని సంఘం కమిటీ హాల్ స్థలంలో ఈ ఘటన జరిగినట్లు సంఘం ప్రతినిధులు తెలిపారు. విషయం తెలుసుకున్న వెంటనే సంఘం నాయకులు, సభ్యులు స్పందించి గద్వాల పట్టణ పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. అనంతరం ఎస్ఐ కళ్యాణ్ కుమార్‌కు లిఖితపూర్వక ఫిర్యాదు అందజేశారు. సంఘం స్థలంలో అనధికార జోక్యాన్ని సహించేది లేదు" సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ.. తమకు సంబంధించిన స్థలంలో ఎలాంటి అనుమతి లేకుండా ప్రవేశించి నిర్మాణాన్ని ధ్వంసం చేయడం తీవ్ర అభ్యంతరకరమని పేర్కొన్నారు. ఈ ఘటనపై పోలీసులు తక్షణమే స్పందించి సమగ్ర విచారణ చేపట్టి, వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.స్థలానికి సంబంధించిన పత్రాలు, హక్కులు, అనుమతులు, గోడ కూల్చివేతకు సంబంధించిన పరిస్థితులను పూర్తిగా పరిశీలించి బాధ్యత వహించిన వారిని గుర్తించాలని కోరారు. చట్టవిరుద్ధంగా వ్యవహరించినట్లు విచారణలో తేలితే బాధ్యులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఘటనపై సంఘం సీరియస్ సంఘానికి సంబంధించిన ఆస్తి విషయంలో ఎవరైనా అనధికారికంగా జోక్యం చేసుకుంటే చట్టపరమైన మార్గంలో ఎదుర్కొంటామని సంఘం ప్రతినిధులు తెలిపారు. సమస్యను శాంతియుతంగా పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ, సంఘం హక్కులకు భంగం కలిగించే చర్యలను మాత్రం ఉపేక్షించబోమని పేర్కొన్నారు. సమాచారం అందగానే తరలివచ్చిన కుల బంధువులు ఘటన సమాచారం అందిన వెంటనే స్పందించి పోలీస్ స్టేషన్‌కు చేరుకుని సంఘానికి అండగా నిలిచిన కుల బంధువులకు సంఘం నాయకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సంఘం ఐక్యతను చాటుతూ సమస్య పరిష్కారం కోసం చట్టపరమైన పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా ముందుకు సాగుతాం" అని సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు.

ప్లాస్టిక్ 'విష వలయం'పై సమర భేరి!

వడ్డేపల్లి మున్సిపాలిటీలో శాంతినగర్ సేవాసమితి అగ్నిపరీక్ష

సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు బట్ట సంచులతో ముగింపు పలుకుదాం

ప్రజాప్రతినిధులు, పారిశుధ్య యోధులకు బట్ట సంచుల పంపిణీ

వడ్డేపల్లి, అక్టోబరు 02 (వుదయం ప్రతినిధి)

మన కంటికి కనిపించకుండా, నేలను, నీటిని, చివరికి పీల్చే గాలిని కూడా విషతుల్యం చేస్తూ మానవాళి మనుగడనే మింగేస్తున్న 'ప్లాస్టిక్ మహమ్మారి'పై తక్షణమే తిరుగుబాటేయాలని శాంతినగర్ సేవాసమితి నాయకుడు షేక్ అస్లాం షరీఫ్ హెచ్చరించారు. కేవలం ప్రకటనలు, శూన్య హామీలతో ఈ రాక్షసిని అంతమొందించ లేమని.. క్షేత్రస్థాయిలో కఠినమైన ఆచరణ తోనే దీనికి చరమగీతం పాడటం సాధ్య మవుతుందని తేల్చి చెప్పారు. ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టి, బట్ట సంచుల వాడకాన్ని ఒక ప్రజా ఉద్యమంగా మలచేందుకు వడ్డేపల్లి మున్సిపాలిటీ సాక్షిగా 'శాంతి నగర్ సేవాసమితి' ఆధ్వర్యంలో మంగళవారం సమరశంఖం పూరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు, అధికారులు మరియు నిత్యం మురికితో పోరాడే పారిశుధ్య కార్మికులకు పునర్విని యోగ బట్ట సంచులను పంపిణీ చేశారు. ఒకసారి వాడి పారేసే ప్లాస్టిక్ వల్ల భూమాత ఏ విధంగా శ్వాస తీసుకోలేక చనిపోతోందో కళ్లకు కట్టినట్లు వివరించారు. ప్రతి ఇల్లు ప్లాస్టిక్ వ్యతిరేక పోరాట క్షేత్రం కావాలి! షేక్ అస్లాం షరీఫ్ ఘాటుగా స్పందిస్తూ.. "ప్లాస్టిక్ అనేది మన భవిష్యత్తు తరాలకు మనం తవ్వి తొవ్వుతున్న గోయి! నిత్య జీవితంలో నిర్లక్ష్యంగా వాడే ప్లాస్టిక్ సంచులు పర్యావరణానికే కాదు, ప్రజా ఆరోగ్యానికీ పెను శాపంగా మారాయి. మున్సిపాలిటీలు ఎన్ని చట్టాలు తెచ్చినా.. జనం నిద్రలేవకపోతే ఈ వినాశనాన్ని ఎవరూ ఆపలేరు. మీ చేతిలో రూపుదిద్దు కునే చిన్న బట్ట సంచి.. ఈ ప్లాస్టిక్ రాక్షసు డిని అంతమొందించే వజ్రాయుధం కాబోతోంది. మార్పు అనేది మీ ఇంటి గుమ్మం దాటి రోడ్డుపైకి రావాలి!" అని వికసింపజేసేలా పిలుపునిచ్చారు. అపరిశు భ్రతపై పోరాడే వీరులకు' జోహార్లు పట్ట ణాన్ని రోగాల బారి నుంచి కాపాడుతూ ప్లాస్టిక్ వ్యర్థాల సుడిగుండంలో ప్రాణాలను పణంగా పెడుతున్న పారిశుధ్య కార్మికుల త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. అలాంటి నిజమైన 'పరిశుభ్రత యోధులకు' గౌరవపూర్వకంగా బట్ట సంచులను అందజేయడం తమ సామాజిక బాధ్యతని పేర్కొన్నారు. "ప్లాస్టిక్ రహిత వడ్డేపల్లి" లక్ష్యం నెరవేరే వరకు ఈ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఈ హెచ్చరికలతో కూడిన చైతన్య కార్యక్ర మాన్ని మున్సిపల్ ప్రజాప్రతినిధులు, స్థానిక మేధావులు, ప్రజలు ఏకగ్రీవంగా మద్దతు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కోసం మొదలైన ఈ ఉద్యమాన్ని ప్రతి గడపకూ తీసుకెళ్తామని స్పష్టం చేశారు.

పూలమాలలతో కాదు.. ఆశయాల ఆచరణతోనే నివాళి!

గాంధీ చూపిన సత్య–అహింస బాట.. శాస్త్రి చాటిన దేశభక్తి స్ఫూర్తి

మాదకద్రవ్య రహిత సమాజం.. మహిళలకు భద్రత.. గ్రామీణాభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగాలి

మహనీయుల ఆశయాలను ఆచరణలో పెట్టడమే నిజమైన నివాళి: ఎస్పీ టి. శ్రీనివాసరావు, ఐపీఎస్

గద్వాల, అక్టోబరు 2 (వుదయం బ్యూరో)

పూలమాలలు వేసి నివాళులర్పించడం ఒక్కటే మహనీయులకు ఇచ్చే గౌరవం కాదని.. వారు చూపిన మార్గంలో నడవడమే వారికి అందించే అసలైన నివాళి అని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు, ఐపీఎస్ అన్నారు. మహాత్మా గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి ఆశయాలు కాలం మారినా తరగని విలువలని, వాటిని నేటి తరానికి చేరవేసి ఆచరణలో పెట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని స్పష్టం చేశారు.మహాత్మాగాంధీ 157వ జయంతి, మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి 122వ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్ర మంలో ఎస్పీ గాంధీజీ, శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. సత్యమే ఆయుధం.. అహింసే మార్గం సత్యం, అహింసను ఆయుధాలుగా చేసుకుని బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా స్వాతంత్ర్య ఉద్యమాన్ని మహాత్మా గాంధీ ప్రజా ఉద్యమంగా మలిచారని ఎస్పీ అన్నారు. సామాన్య ప్రజలను సైతం ఉద్యమంలో భాగస్వాములను చేసి..దేశ స్వాతంత్ర్య సాధనకు అపూర్వమైన నాయకత్వాన్ని అందించారని పేర్కొన్నారు.

గాంధీజీ కలలుగన్న సమాజం కేవలం ప్రసంగాలతో నిర్మాణం కాదని.. ప్రతి పౌరుడి బాధ్యతాయుతమైన ఆచరణతోనే సాధ్యమని ఎస్పీ అన్నారు. మాదకద్ర వ్యాలు, మద్యపానానికి వ్యతిరేకంగా సమాజం ఐక్యంగా నిలవాలని, యువతను వ్యసనాల బారినుంచి కాపాడేందుకు ప్రతి ఒక్కరూ చొరవ చూపాలని సూచించారు. మహిళలకు భద్రతతో కూడిన స్వేచ్ఛ కల్పించడం, వారి గౌరవాన్ని కాపాడటం సమాజం మొత్తానికి బాధ్యత అని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి చేయూతనిస్తూ సమగ్ర ప్రగతికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. జవాన్ వెన్నెముక.. కిసాన్ వెన్నుదన్ను దేశ రక్షణలో సైనికుల త్యాగాన్ని, దేశ ఆహార భద్రతలో రైతుల శ్రమను ఒకే వేదికపైకి తీసుకొచ్చిన నినాదం "జై జవాన్-జై కిసాన్" అని ఎస్పీ పేర్కొన్నారు. లాల్‌బహదూర్ శాస్త్రి అధికారాన్ని హోదాగా కాకుండా బాధ్యతగా భావించి దేశానికి సేవ చేసిన నాయకుడని అన్నారు. నిరాడంబర జీవనం, నిజాయితీ, క్రమశిక్షణ, దేశ భక్తి వంటి విలువలను తన జీవితం తోనే చాటిచెప్పారని పేర్కొన్నారు.నేటి తరానికి శాస్త్రి జీవితం ఒక పాఠమని.. దేశ ప్రయోజనం ముందు వ్యక్తిగత ప్రయోజనాలకు స్థానం లేదనే సందేశాన్ని ఆయన జీవితం అందిస్తుందని ఎస్పీ అన్నారు. మాటల్లో కాదు.. చేతల్లో చూపాలిగాంధీ, శాస్త్రి జయంతులు కేవలం క్యాలెం డర్‌లోని తేదీలుగా మిగలకూడదని ఎస్పీ అన్నారు. వారి పేర్లు పలకడం కంటే వారి విలువలను పాటించడం ముఖ్యం..వారి చిత్రపటాలకు పూలమాలలు వేయడం కంటే వారి ఆశయాలకు జీవం పోయడం ముఖ్యం అని పేర్కొన్నారు. సత్యం, అహింస, నిజాయితీ, దేశభక్తి, క్రమశిక్షణ వంటి విలువలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో భాగం చేసుకున్నప్పుడే మహనీయులకు నిజమైన గౌరవం దక్కుతుందని స్పష్టం చేశారు. మహనీ యులు మనకు చరిత్రను మాత్రమే ఇవ్వలేదు.. భవిష్యత్తుకు ఒక మార్గాన్ని కూడా చూపించారు. ఆ మార్గంలో అడుగులు వేయడమే వారికి మనం సమర్పించే నిజమైన నివాళి అని ఎస్పీ అన్నారు. అధికారులు, సిబ్బంది పాల్గొనగా.. ఈ కార్యక్రమంలో గద్వాల డీఎస్పీ వై. మొగిలయ్య, సాయుధ దళ డీఎస్పీ నరేందర్‌రావు, ఏఆర్ ఎస్సై రామకృష్ణ, కమ్యూనికేషన్ ఎస్సై శేఖర్, సీసీఎస్ ఎస్సైతో పాటు సాయుధ దళం, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు శాశ్వత నివాసం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి

నాగర్ కర్నూల్ రూరల్, అక్టోబరు 2 (వుదయం ప్రతినిధి):

సొంత ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు శాశ్వత నివాసం కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి అన్నారు.మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 45 మంది లబ్ధిదారులకు శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను ఎంపీడీవో చెన్నమ్మతో కలిసి ఆయన పంపిణీచేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ,నిరుపేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి నిబంధనల మేరకు ఇళ్ల మంజూరు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. లబ్ధిదారులు ప్రభుత్వం సూచించిన నిబంధనలు పాటిస్తూ త్వరగా ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని కోరారు.దశలవారీగా ఆర్థిక సహాయం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని జీవన ప్రమాణాలు మెరుగుపరుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ డి. సాయిసాద్విక, సూపరింటెండెంట్ బి. విశ్వేశ్వర్ రెడ్డి, ప్రజాప్రతినిధి కోటయ్య, సిబ్బంది, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి

నాగర్‌కర్నూల్ రూరల్, అక్టోబరు 2 (వుదయం ప్రతినిధి):

మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో చెన్నమ్మ, సూపరింటెండెంట్ విశ్వేశ్వర్ రెడ్డి, జ్యోత్స్నా దేవి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గాంధీజీ సిద్ధాంతాలే దేశానికి దిక్సూచి.. కాంగ్రెస్‌తోనే ప్రజాస్వామ్య పరిరక్షణ

మున్సిపల్ చైర్మన్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ, వైస్ చైర్మన్ రేణుక చిరు పిలుపు

సదాశివపేటలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

సదాశివపేట అక్టోబర్ 02 (వు దయం):

జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని సదాశివపేట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తొలుత మున్సిపల్ చైర్మన్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ గారు మాట్లాడుతూ..

"సత్యం, అహింస, శాంతి అనే ఆయుధాలతో ప్రపంచానికే స్వాతంత్ర్య పాఠాలు నేర్పిన యుగపురుషుడు మహాత్మా గాంధీ. ఆయన కలలుగన్న గ్రామ స్వరాజ్యం, స్వయం సమృద్ధి, బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తోంది. దేశానికి స్వాతంత్ర్యం సాధించడమే కాకుండా, ప్రజాస్వామ్య పునాదులను పటిష్టం చేయడంలో కాంగ్రెస్ పార్టీ పాత్ర చిరస్మరణీయం. సమాజంలో ద్వేషాన్ని వీడి ప్రేమానురాగాలు, శాంతి సౌభ్రాతృత్వాలతో మెలగాలన్న గాంధేయ సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలి.గాంధీజీ చూపిన మార్గంలోనే పట్టణ అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి తాము కట్టుబడి ఉన్నాం" అని ఉద్ఘాటించారు.

అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ రేణుక చిరు గారు మాట్లాడుతూ..

"సమాజంలో అసమానతలు పూర్తిగా తొలగిపోయి, మహిళలు, అట్టడుగు వర్గాలు, అన్ని వర్గాల ప్రజలు సమానత్వంతో, గౌరవంగా జీవించాలన్నదే గాంధీజీ ప్రధాన ఆశయం. ఆ మహోన్నత ఆశయాలు,సిద్ధాంతాల పునాదుల పైనే కాంగ్రెస్ పార్టీ నడుస్తోంది. లౌకికతత్వం, సర్వధర్మ సమభావం, రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం. గాంధీజీ బోధించిన నైతిక విలువలు, సేవా దృక్పథమే మాకు ఆదర్శం. ఆయన బాటలోనే నడుస్తూ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం అంకితభావంతో పనిచేస్తాం" అని పేర్కొన్నారు.అలాగే కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ పట్నూరి నాగరాజ్ గౌడ్ గారు మాట్లాడుతూ.. దేశ సమైక్యతకు, సమగ్రతకు కాంగ్రెస్ పార్టీయే పట్టుకొమ్మ అని, గాంధీ మార్గంలో సైనికుల్లా పార్టీ అభివృద్ధికి, ప్రజా సమస్యలపై పోరాటాలకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మాజీ చైర్మన్లు,మాజీ కౌన్సిలర్లు, పట్టణ నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ (NSUI) నాయకులు, మహిళా నేతలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విభాగాల ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేశారు.

గద్వాలపై కరువు పంజా.. ఎండిన పత్తి, ఎగసిపడ్డ అప్పుల తిత్తి!

లోటు వర్షపాతం ఏకంగా 41.3%.. కళ్లముందే దహనమవుతున్న పైర్లు

మట్టిలో పోసిన పోతలా మారిన పెట్టుబడులు.. చేతులెత్తేసిన సర్కారు

తక్షణమే 'కరువు జిల్లా'గా ప్రకటించాల్సిందే: బీజేపీ నేత ఎస్. రామచంద్రరెడ్డి తీవ్రాగ్రహం

అయిజ అక్టోబర్ 02 (వుదయం ప్రతినిధి)

ఆకాశం వైపు చూసి చూసి అన్నదాత కళ్లు కాయలు కాచాయి.. మబ్బులు ముఖం చాటేయడంతో కష్టపడి నాటిన విత్తనం మట్టిలోనే మాడిపోయింది! చేతికొస్తుందను కున్న పంట కళ్లముందే ఎండిపోతుంటే గద్వాల రైతన్న గుండెలు పగిలిపోతు న్నాయి.నిలువునా దహనమవుతున్న పంటలతో అప్పుల ఊబిలో కూరుకుపో తున్నా పాలకుల్లో మాత్రం కనీస చలనం లేకపోవడంపై రైతాంగం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. జోగులాంబ గద్వాల జిల్లాలో రాష్ట్ర సగటును మించి ఏకంగా 41.3 శాతం వర్షపాత లోటు నమోదైంది. అయిజ మండలంలోని ఎక్లాస్పూరం, దేవబండ, బింగిదొడ్డి గ్రామాల్లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎస్. రామచంద్రరెడ్డి నాయకులతో కలిసి ఎండిన పొలాలను పరిశీలించారు.నష్టపోయిన రైతుల ఆవేదనను ప్రత్యక్షంగా చూసి చలించి పోయారు. ప్రభుత్వాన్ని ఉరికిచ్చే ప్రధాన డిమాండ్లు వెంటనే కరువు జిల్లాగా ప్రకటించాలి: రికార్డు స్థాయి లోటు వర్షపాతం నమోదైన గద్వాలను తక్షణమే కరువు ప్రాంతంగా ప్రకటించి ఆదుకోవాలి.సంపూర్ణ రుణమాఫీ & ఇన్‌పుట్ సబ్సిడీ: పెట్టుబడులన్నీ నేలపాలైనందున రైతుల వ్యవసాయ రుణాలను రద్దు చేయాలి. ఎకరాకు తగినంత ఇన్‌పుట్ సబ్సిడీ వెంటనే విడుదల చేయాలి. ఆర్డీఎస్ ఆయకట్టుకు ఊపిరి: కర్ణాటకతో ఉన్నత స్థాయిలో మాట్లాడి రాజోలిబండ ఆర్డీఎస్ నీటిని తక్షణమే విడుదల చేయించి ఎండుతున్న పంటలను కాపాడాలి.రైతుబీమా & ఫసల్ బీమా: ప్రభుత్వం బకాయిపడ్డ 'రైతుబీమా' ప్రీమియం చెల్లించి, పీఎం ఫసల్ బీమా యోజన ద్వారా నష్టపరిహారాన్ని ఇప్పించాలి.

గాంధీజీ ఆశయాలే సమాజానికి స్ఫూర్తి

మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని నిర్మల జయరాజు

కోహెడ మార్కెట్ కమిటీ యార్డులో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

కోహెడ అక్టోబర్ 2 (వుదయం ప్రతినిధి)

మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా కోహెడ వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో శుక్రవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని నిర్మల జయరాజు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహాత్మా గాంధీ బోధించిన సత్యం, అహింస, శాంతి సిద్ధాంతాలు నేటి సమాజానికి ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరిస్తూ, ఆయన చూపిన మార్గంలో నడవాలని సూచించారు. సమాజంలో శాంతి, సామరస్యం, ఐక్యతను పెంపొందించేందుకు గాంధీజీ సిద్ధాంతాలు దోహదపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గాదాసు రాజేందర్, శ్రీశైలం, మహేష్ కుమార్, బిజుగు యాదగిరి తదితరులు పాల్గొని మహాత్మా గాంధీకి నివాళులర్పించారు.

స్వచ్ఛ భారత్‌లో బీజేపీ శ్రేణులు ఆసుపత్రి పరిసరాల్లో పారిశుధ్య పనులు

మోదీ 25 ఏళ్ల ప్రజా జీవితం సందర్భంగా రెండు గంటల పాటు పారిశుధ్య పనులు

(కోహెడ అక్టోబర్ 2 వుదయం ప్రతినిధి)

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజా జీవితాన్ని పురస్కరించుకుని, కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపు మేరకు కోహెడలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించ

భద్రాచలంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

బాపూజీ విగ్రహానికి ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, గవర్నర్ చారుగుళ్ల శ్రీనివాస్, వాసవి క్లబ్ ప్రతినిధుల ఘన నివాళులు

భద్రాచలం
వుదయం ప్రతినిధి:

జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని భద్రాచలం పట్టణంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ క్యాలెండర్ ఆఫ్ ఈవెంట్స్‌లో భాగంగా వాసవి క్లబ్ భద్రాచలం ఆధ్వర్యంలో స్థానిక మార్కెట్ సెంటర్‌లోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. వాసవి క్లబ్ భద్రాచలం అధ్యక్షులు Vn KCGF వనమా కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, భద్రాచలం పట్టణ సర్పంచ్ పూనెం కృష్ణ, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ V106A గవర్నర్ Vn PROG Golden KCGF చారుగుళ్ల శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు, వాసవి క్లబ్ ప్రతినిధులు, ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గాంధీజీ దేశానికి అందించిన సేవలను, స్వాతంత్ర్య సమరంలో ఆయన పోషించిన కీలక పాత్రను, దేశ ప్రజలను ఏకతాటి పైకి తీసుకువచ్చిన విధానాన్ని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ సత్యం, అహింస, శాంతి, సహనం, నిస్వార్థ సేవ వంటి విలువలు కేవలం ప్రసంగాలకు, పుస్తకాలకు పరిమితం కాకుండా ప్రతి ఒక్కరి జీవితంలో ఆచరణలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింసా మార్గం భారతదేశ స్వాతంత్ర్య పోరాటానికి ఒక కొత్త దిశను చూపించిందని పేర్కొన్నారు. ఎలాంటి ఆయుధాలు లేకుండా అహింసా సిద్ధాంతంతో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా దేశ ప్రజలను ఏకం చేసి స్వాతంత్ర్య ఉద్యమాన్ని బలోపేతం చేసిన మహనీయుడు మహాత్మా గాంధీ అని అన్నారు. ఆయన జీవితమే ఒక సందేశమని, ఆయన ఆచరించిన విలువలు నేటి సమాజానికి కూడా ఎంతో అవసరమని తెలిపారు. ముఖ్యంగా నేటి యువత గాంధీజీ జీవిత చరిత్రను, ఆయన సిద్ధాంతాలను తెలుసుకోవడంతో పాటు వాటిని తమ నిత్యజీవితంలో అమలు చేయాలని సూచించారు. సమాజంలో ప్రతి ఒక్కరినీ గౌరవించడం, బలహీన వర్గాలకు అండగా నిలవడం, అవసరంలో ఉన్న వారికి సహాయం చేయడం, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడం ద్వారా గాంధీజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లవచ్చని పేర్కొన్నారు. గాంధీజీ కలలుగన్న భారతదేశ నిర్మాణం కోసం ప్రజలందరూ ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన త్యాగాలను ప్రతి తరం గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. స్వాతంత్ర్యం సాధించడం మాత్రమే కాకుండా స్వాతంత్ర్య ఫలాలు సమాజంలోని ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలన్నదే గాంధీజీ ఆలోచనల్లో ప్రధానమైనదని తెలిపారు. గ్రామాల అభివృద్ధి, పేదల సంక్షేమం, మహిళలకు గౌరవం, సామాజిక సమానత్వం, పరిశుభ్రత, స్వావలంబన వంటి అంశాలకు గాంధీజీ ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని వివరించారు. అనంతరం వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ V106A గవర్నర్ Vn PROG Golden KCGF చారుగుళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఆలోచనా విధానం, సేవా స్ఫూర్తి వాసవి క్లబ్స్ నిర్వహిస్తున్న ప్రజాసేవా కార్యక్రమాలకు నిరంతరం ప్రేరణగా నిలుస్తున్నాయని అన్నారు. సమాజ సేవకు అంకితభావంతో పనిచేస్తూ అవసరంలో ఉన్నవారికి సహాయం అందించడం, విద్యార్థులకు ప్రోత్సాహం అందించడం, వైద్య సహాయం చేయడం, సామాజిక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం వంటి కార్యక్రమాలను వాసవి క్లబ్‌లు కొనసాగిస్తున్నాయని తెలిపారు. వాసవి క్లబ్ భద్రాచలం గత తొమ్మిది నెలల కాలంలోనే సుమారు రూ.3 లక్షల విలువైన వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తూ వాసవి క్లబ్ భద్రాచలం ప్రత్యేక గుర్తింపు పొందుతోందని ప్రశంసించారు. గాంధీ జయంతి సందర్భంగా బాపూజీ ఆశయాలను స్మరించుకోవడమే కాకుండా వాటిని సేవా కార్యక్రమాల రూపంలో ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలో సేవా భావం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సేవ చేయడానికి పెద్ద మొత్తంలో ఆస్తులు లేదా సంపద అవసరం లేదని, మనకు చేతనైనంత సహాయం చేయడం, అవసరంలో ఉన్నవారికి అండగా నిలవడం కూడా గొప్ప సేవేనని తెలిపారు. భద్రాచలం పట్టణ సర్పంచ్ పూనెం కృష్ణ మాట్లాడుతూ మహాత్మా గాంధీ చూపిన పరిశుభ్రత మార్గాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని అన్నారు. పరిశుభ్రమైన పరిసరాలు ఆరోగ్యకరమైన సమాజానికి పునాది అని పేర్కొన్నారు. గాంధీజీ స్వచ్ఛతకు ఇచ్చిన ప్రాధాన్యతను గుర్తు చేస్తూ ప్రతి ఒక్కరూ తమ ఇల్లు, పరిసరాలు, వీధులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పట్టణ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, ప్రజలు తమ బాధ్యతలను గుర్తించి స్థానిక సంస్థలకు సహకరించాలని కోరారు. గాంధీజీ ఆశయాలను కేవలం జయంతి రోజున మాత్రమే స్మరించకుండా ప్రతిరోజూ ఆచరణలో పెట్టాలని సూచించారు. వాసవి క్లబ్ భద్రాచలం అధ్యక్షులు Vn KCGF వనమా కిరణ్ కుమార్ మాట్లాడుతూ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలకు సభ్యులు అందిస్తున్న సహకారం అభినందనీయమని అన్నారు. సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు క్లబ్ తరపున నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. గాంధీ జయంతి సందర్భంగా బాపూజీకి నివాళులర్పించడంతో పాటు ఆయన ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం తమ బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజాసేవలో భాగంగా భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలను చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన పలువురు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జీవితం నేటి తరానికి గొప్ప మార్గదర్శకమని పేర్కొన్నారు. సత్యం, అహింస, క్రమశిక్షణ, నిరాడంబరత, సేవా భావం వంటి విలువలను గాంధీజీ తన జీవితంలో ఆచరించి చూపారని తెలిపారు. సమాజంలో విభేదాలు, అసమానతలు తగ్గించి ప్రజల మధ్య ఐక్యతను పెంపొందించేందుకు గాంధీజీ ఆలోచనలు ఎంతో ఉపయోగకరమని అన్నారు.

గాంధీ ఆశయాలే ఆదర్శం

చర్ల, అక్టోబర్ 2:
(వుదయం ప్రతినిధి)

చర్లలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ నాయుడు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చీమలమర్రి మురళీకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ మహాత్మా గాంధీ అహింస, సత్యాగ్రహం, శాంతి మార్గాలను దేశ ప్రజలకు చూపించి స్వాతంత్ర్య ఉద్యమానికి నాయకత్వం వహించారని పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని సమాజంలో శాంతి, సామరస్యం, సోదరభావాన్ని పెంపొందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుండేపూడి భాస్కర రావు, మడకం పద్మ, లంక రాజు, మేడ బత్తిన వాసు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మచ్చ రాజా, సుధాకర్, పుగాకు సత్తిబాబు, భాస్కర్, నర్సింహామూర్తి, దారిశెట్టి బ్రదర్స్, పవన్, పొగల్ల రాము, హరిబాబు, చింతయ్య, అఖిల్‌తో పాటు కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గోదావరి పరివాహక సమస్యలు పరిష్కరించాలి

కోరేగడ్డ నిర్వాసితులకు నష్టపరిహారం ఇవ్వాలి: లోక్ రక్షక్ పార్టీ

చర్ల,
అక్టోబర్ 2 :(వుదయం ప్రతినిధి)

గోదావరి పరివాహక ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారానికి గ్రామపంచాయతీల జనరల్‌బాడీ సమావేశాల్లో తీర్మానాలు చేసి జిల్లా కలెక్టర్, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని లోక్ రక్షక్ పార్టీ రాష్ట్ర నాయకులు కొండా చరణ్ కోరారు. శుక్రవారం చర్ల మండలం లింగాపురం గ్రామపంచాయతీలో నిర్వహించిన గ్రామసభలో పార్టీ నాయకులు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా కొండా చరణ్ మాట్లాడుతూ.. సీతమ్మసాగర్ ప్రాజెక్టులో భాగంగా నిర్మిస్తున్న కరకట్ట కారణంగా కోరేగడ్డ నిర్వాసిత రైతు కూలీలకు అన్యాయం జరుగుతోందని పేర్కొన్నారు. నిర్వాసిత రైతు కూలీలకు తక్షణమే నష్టపరిహారం అందించడంతో పాటు జీవనోపాధి తులను గుర్తించి మెరక ప్రాంతంలో ఐదు సెంట్ల ఇంటి స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈతవాగు వంతెనపై హై లెవల్ బ్రిడ్జి నిర్మించి వరద ముప్పు నుంచి ప్రజలను కాపాడాలని, దండుపేట నుంచి సీకత్తిగూడెం వరకు ప్రారంభించిన రహదారి నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. గోదావరి పరివాహక ప్రాంతంలోని అన్ని పంచాయతీల ప్రజాప్రతినిధులు సమిష్టిగా జనరల్‌బాడీ సమావేశాలు నిర్వహించి సమస్యల పరిష్కారానికి తీర్మానాలు చేయాలని సూచించారు. గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు రాజకీయాలకు అతీతంగా సమస్యలపై ఐక్యంగా పోరాడి పరిష్కారానికి తమ వంతు బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో లోక్ రక్షక్ పార్టీ చర్ల మండల అధ్యక్షుడు ఎస్.కె. భాష, మండల నాయకురాలు చిట్టిమల్ల సుజాత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

గాంధీ ఆశయాలే నేటి తరానికి స్ఫూర్తి

చర్లలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

చర్ల, అక్టోబర్ 2:
(వుదయం ప్రతినిధి)

జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని చర్ల పంచాయతీ కార్యాలయం సమీపంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్పా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఇర్పా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. భారత దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో సత్యం, అహింస, సత్యాగ్రహం వంటి ఆయుధాలతో బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన మహోన్నత వ్యక్తి మహాత్మా గాంధీ అని కొనియాడారు. ప్రపంచానికి అహింసా మార్గాన్ని పరిచయం చేసిన గాంధీజీ ఆశయాలు ఎప్పటికీ చిరస్మరణీయమని అన్నారు. ఆయన చూపిన శాంతి మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని సూచించారు.దేశ పురోగతిలో, సమాజ నిర్మాణంలో యువత పాత్ర కీలకమని పేర్కొంటూ.. గాంధీజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని యువత దేశ, సమాజ సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎర్రంకి బాబ్జి, జవ్వాది రవి, ఆవుల విజయ భాస్కర్‌రెడ్డి, చల్లకోటి వాసు, జితేంద్ర నాయుడు, సుందరి సురేష్, పటేల్ వెంకటేశ్వర్లు, మహేష్ నాయుడు, రవికాంత్, పరిటాల సంతోష్, కుమార్ బాబు, తోటమల్ల వరప్రసాద్, కనితి శ్రీనివాస్, శ్యామల, తరుణ్, చిప్పనపల్లి శ్రీనివాస్, గోరంట్ల శ్రీనివాస్‌తో పాటు చర్ల మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భద్రాచలం పట్టణ పోలీస్‌స్టేషన్‌కు కొత్త సీఐగా సట్ల రాజు

భద్రాచలం,
వుదయం ప్రతినిధి:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణ పోలీస్‌స్టేషన్‌కు నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ (సీఐ)గా సట్ల రాజు నియమితులైనట్లు సమాచారం. పోలీస్‌శాఖలో వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వహించిన అనుభవం ఉన్న సట్ల రాజు గతంలో వాజేడు, అశ్వాపురం ప్రాంతాల్లో విధులు నిర్వహించినట్లు తెలుస్తోంది. ఆయా ప్రాంతాల్లో విధులు నిర్వహించిన అనుభవంతో భద్రాచలం పట్టణ సీఐగా బాధ్యతలు చేపట్టనున్న ఆయనపై స్థానికంగా ఆసక్తి నెలకొంది. భద్రాచలం పట్టణం ప్రముఖ పుణ్యక్షేత్రంగా ఉండటంతో పాటు జిల్లాలో కీలకమైన పట్టణంగా కొనసాగుతున్న నేపథ్యంలో నూతన సీఐపై బాధ్యతలు కూడా అధికంగా ఉన్నాయి. ప్రతిరోజూ వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు, పర్యాటకులు భద్రాచలానికి రాకపోకలు సాగిస్తుంటారు.ముఖ్యంగా పండుగలు, ఉత్సవాలు, ప్రత్యేక పర్వదినాల సమయంలో పట్టణంలో భక్తుల రద్దీ గణనీయంగా పెరుగుతుంది. ఈ నేపథ్యంలో పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజలకు భద్రత కల్పించడం, ట్రాఫిక్ నియంత్రణ, నేరాల నియంత్రణ వంటి అంశాలు పోలీస్‌శాఖకు కీలకంగా మారనున్నాయి. కొత్త సీఐగా సట్ల రాజు బాధ్యతలు చేపట్టిన అనంతరం పట్టణంలోని ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాలు, శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ పరిసరాలు, గోదావరి ఘాట్ ప్రాంతాలు, బస్టాండ్ తదితర ప్రాంతాల్లో భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ పరిస్థితులను పరిశీలించే అవకాశం ఉంది. పట్టణంలో అసాంఘిక కార్యకలాపాలపై నిఘా పెంచడం, రాత్రి వేళల్లో పోలీస్ పెట్రోలింగ్ ముమ్మరం చేయడం, ప్రజలకు ఇబ్బందులు కలిగించే సమస్యలపై తక్షణమే స్పందించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించే అవకాశం ఉందని స్థానికులు భావిస్తున్నారు. అదేవిధంగా రోడ్లపై అక్రమ పార్కింగ్, రద్దీ ప్రాంతాల్లో వాహనాల రాకపోకలు, ప్రధాన కూడళ్ల వద్ద ఏర్పడే ట్రాఫిక్ సమస్యలను నియంత్రించేందుకు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. భక్తులు అధిక సంఖ్యలో వచ్చే సమయాల్లో ట్రాఫిక్ పోలీసులు, ఆలయ అధికారులు, ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టడం కీలకంగా మారనుంది. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను వేగంగా పరిష్కరించడం, బాధితులకు న్యాయం జరిగేలా చూడడం, పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించడం, పట్టణంలో ప్రశాంతమైన వాతావరణాన్ని కొనసాగించడం వంటి అంశాలపై కూడా కొత్త సీఐ నుంచి ప్రజలు ఆశలు పెట్టుకున్నారు. ప్రజాప్రతినిధులు, వ్యాపారులు, వివిధ సంఘాల ప్రతినిధులు, ప్రజలతో సమన్వయం చేసుకుంటూ పట్టణంలో శాంతిభద్రతలను మరింత పటిష్టం చేయాలని స్థానికులు కోరుతున్నారు. గతంలో వాజేడు, అశ్వాపురం ప్రాంతాల్లో విధులు నిర్వహించిన అనుభవం భద్రాచలం వంటి కీలక ప్రాంతంలో విధుల నిర్వహణకు ఉపయోగపడుతుందని పోలీస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. నూతన సీఐగా సట్ల రాజు బాధ్యతలు చేపట్టడంతో భద్రాచలం పట్టణ పోలీస్‌శాఖలో మరింత సమన్వయంతో విధులు కొనసాగుతాయని,ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ పోలీస్ సేవలను మరింత చేరువ చేస్తారని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

నంబర్ ప్లేట్ అంకెలు మారుస్తూ చలాన్లకు ఎగవేత

పోలీసుల దృష్టి మళ్లించి ఇతర వాహనాలకు చలాన్లు పడేలా చేసిన కారు డ్రైవర్
ఇలా చేస్తే కఠిన చర్యలు తప్పవు: ట్రాఫిక్ ఎస్ఐ యాదవేంద్రా రెడ్డి

సూర్యాపేట అక్టోబర్ 02
వుదయం ప్రతినిధి

తన కారుకు ట్రాఫిక్ చలాన్లు పడకుండా తప్పించుకునేందుకు నంబర్ ప్లేట్ పై ఉన్న అంకెలను మారుస్తూ పోలీసుల దృష్టిని మళ్లించి ఇతర వాహనాలకు చలాన్లు పడేలా చేస్తున్న ఓ కారు డ్రైవర్‌ను సూర్యాపేట ట్రాఫిక్ పోలీసులు పట్టుకున్నారు.నంబర్ ప్లేట్ లోని అంకెలను మార్చడం ద్వారా తన వాహనానికి బదులుగా అదే నంబర్ గా కనిపించే ఇతర వాహనాలపై చలాన్లు పడేలా చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. వాహన తనిఖీల్లో భాగంగా అనుమానం వచ్చి ఆపి పరిశీలించగా ఈ మోసం బయటపడింది.ఈ ఘటనపై సూర్యాపేట ట్రాఫిక్ ఎస్ఐ యాదవేంద్ర రెడ్డి మాట్లాడుతూ వాహన నంబర్ ప్లేట్ లో అంకెలను మార్చడం, నంబర్ ను తారుమారు చేయడం, పోలీసులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం చట్టరీత్యా నేరమని తెలిపారు. పట్టుబడిన కారుపై కేసు నమోదు చేసి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఇకపై ఎవరైనా తమ వాహనాలకు చలాన్లు పడకుండా ఉండేందుకు నంబర్ ప్లేట్ లో అంకెలను మార్చడం, ఇతర వాహనాలకు చలాన్లు పడేలా చేయడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ యాదవేంద్రరెడ్డి హెచ్చరించారు.వాహనదారులు నంబర్ ప్లేట్లను ఎలాంటి మార్పులు చేయకుండా నిబంధనల ప్రకారం వినియోగించాలని సూచించారు.a

ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలి.

– బీఆర్ఎస్ నర్సంపేట రూరల్ మండల నాయకులు.

నర్సంపేట
వుదయం ప్రతినిధి అక్టోబర్ 2.

వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ నర్సంపేట రూరల్ మండల నాయకులు శుక్రవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్ల నరసింహరాములు, మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కోడారి రవి, న్యాయవాది క్లస్టర్ ఇన్‌చార్జి మోటూరి రవి మాట్లాడుతూ రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ నిర్ణయించే అభ్యర్థి విజయానికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు.ముఖ్యంగా పట్టభద్ర ఓటర్ల నమోదు ప్రక్రియను విస్తృతంగా చేపట్టాలని సూచించారు. అర్హులైన పట్టభద్రులను ఓటర్లుగా నమోదు చేయడంతో పాటు గ్రామాల వారీగా ఓటర్ల వివరాలను సేకరించి, కులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో పట్టభద్ర ఓటర్ల నమోదుపై అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి పట్టభద్రుడి ఓటు నమోదు జరిగేలా కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ నిర్ణయించే అభ్యర్థి విజయానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల క్లస్టర్ ఇన్‌చార్జిలు బండారి రమేష్, భూక్య వీరన్న, పెద్ది శ్రీనివాస్‌రెడ్డి, గడ్డం కొమురయ్య, భూక్య వీరునాయక్, తుత్తూరు రమేష్, బిరం మాధవరెడ్డి, అల్లి రవి, మాజీ సర్పంచ్ గొడిశాల రాంబాబు, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్లు మంచిక హరీష్, పెండ్యాల స్వామి, ప్రధాన కార్యదర్శి సంగెం శ్రీకాంత్, చిన్నపెళ్లి నరసింహం, పాత్కల కొమ్ములు, పత్రీ కుమారస్వామి, పిట్టల శ్రీనివాస్, జీనుకల విజేందర్, జాతోత్ బాలాజీ, జమండ్ల చంద్రమౌళి, మంచిక దేవేందర్, వైనాల పూర్ణచందర్, గాదం రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్ పంపిణీ

నర్సంపేట,
వుదయం ప్రతినిధి, అక్టోబర్ 2:

మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని నర్సంపేట పట్టణంలోని మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షులు సింగిరికొండ మాధవ శంకర్ గుప్తా, పబ్బా రమేష్ గుప్తా, తోట బాల భాస్కర్ గుప్తా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు, సభ్యులు పాల్గొని మహాత్మా గాంధీకి నివాళులర్పించారు.ఈ సందర్భంగా గాంధీజీ చూపిన సత్యం, అహింస, సేవా మార్గాలను స్మరించుకున్నారు. సమాజంలో సేవాభావాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని సంఘ నాయకులు పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాలను నేటి తరానికి అందించడంతో పాటు, ఆయన చూపిన సత్యం, అహింస మార్గాలను ఆచరించాల్సిన అవసరం ఉందన్నారు.రోగులకు బ్రెడ్ పంపిణీ
గాంధీ జయంతి కార్యక్రమం అనంతరం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్ పంపిణీ చేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి, వారికి బ్రెడ్ అందజేశారు. సేవా కార్యక్రమంలో సంఘ నాయకులు, సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సమాజ సేవలో భాగంగా పేదలు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని నాయకులు పేర్కొన్నారు. గాంధీజీ సేవా స్ఫూర్తిని కొనసాగిస్తూ భవిష్యత్తులోనూ పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. పబ్బా రమేష్ గుప్తా జన్మదిన వేడుకలు
అనంతరం మండల ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి పబ్బా రమేష్ గుప్తా జన్మదినాన్ని పురస్కరించుకుని సంఘ సభ్యుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాలతో నిర్వహించారు. సభ్యులు రమేష్ గుప్తాకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, ఆయన ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన సంఘం ఉపాధ్యక్షులు మల్యాల వినయ్ కుమార్ గుప్తా, వంగటి గోవర్ధన్ గుప్తా, వేముల శ్రీనివాస్ గుప్తా, బ్రాహ్మణపల్లి సుమన్ గుప్తా, శ్రీరామ్ కిరణ్ గుప్తా, శ్రీరామ్ ఈశ్వరయ్య గుప్తా, మాదారపు చంద్రశేఖర్ గుప్తా, గర్నాపెల్లి శ్రీనివాస గుప్తా, పాత శ్యాంప్రసాద్ గుప్తా, ఎం.వి. కృష్ణారావు గుప్తా, పాలడుగుల పూర్ణచందర్ గుప్తా, రాయపూడి హరికృష్ణ గుప్తా, చకిలం శ్రీకాంత్ గుప్తా, మంచినీళ్ల కృష్ణమూర్తి గుప్తా, సురేందర్ గుప్తా, అంచూరి కృష్ణమూర్తి గుప్తా, మల్యాల సదానందం గుప్తా తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలి

ములుగు,
అక్టోబరు 02 (వుదయం ప్రతినిధి) :

జాతిపిత మహాత్మా గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని ములుగు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్ రావు పిలుపునిచ్చారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా కేంద్రంలో వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) సమావేశ మందిరంలో గాంధీజీ చిత్రపటానికి అదనపు కలెక్టర్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1869 అక్టోబర్ 2న గుజరాత్‌లోని పోర్‌బందర్‌లో జన్మించిన గాంధీజీ, ఆంగ్లేయుల పాలన నుంచి భారత దేశానికి స్వాతంత్ర్యం సాధించిపెట్టిన నాయకులలో అగ్రగణ్యుడని కొనియాడారు. సత్యం, అహింసలే ఆయన సిద్ధాంత మూలాలని, సహాయలుగా మలుచుకొని పోరాడారని గుర్తుచేశారు. కుల, మతాలతీతంగా అందరూ ఒక్కటే అని చాటిచెప్పిన మహనీయుడని పేర్కొన్నారు.అనంతరం జిల్లా కేంద్రంలోని గాంధీ పార్క్‌లో ఉన్న గాంధీజీ విగ్రహానికి అదనపు కలెక్టర్ సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవిచందర్, మున్సిపల్ చైర్మన్ చింతని ప్పుల చంద్రకళ, వైస్ చైర్మన్ ఆసియా షాహిన్, స్థానిక కౌన్సిలర్లతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాలలో కలెక్టరేట్ ఏఓ రాజ్‌కుమార్, డిఐఓ అప్పలనాయుడు, జీఎం ఇండస్ట్రీస్ సిద్ధార్థ రెడ్డి, ఎస్.సి కార్పొరేషన్ ఈడి ధర్మ నాయక్, డిపిఆర్ఓ రఫీక్, కలెక్టరేట్ పర్యవేక్షకులు మహేష్ బాబు, ఈడిఎం దేవేందర్ మరియు క

గాంధీజీ ఆశయాలను ఆచరణలో చూపాలి

మునగాల,
అక్టోబర్ 2 (వుదయం):–

జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మునగాల మండల ఆర్య వైశ్య మహాసభ సంఘం, యువజన సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలోని గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీఓ రమేష్ ధీమ్ దయాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నాయకులు మాట్లాడుతూ సత్యమే మన బలం, అహింసే మన ఆయుధమని గాంధీజీ ప్రపంచానికి చాటి చెప్పారని అన్నారు. సత్యం, అహింస, శాంతి మార్గాలు ప్రతి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన త్యాగాలు భారత చరిత్రలో చిరస్మరణీయమని తెలిపారు. గాంధీజీ కలలుగన్న సమసమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఆయన ఆశయాలను కేవలం మాటల్లో కాకుండా ఆచరణలో చూపాలని, బలహీనులకు అండగా నిలవడం, సమాజ శ్రేయస్సు కోసం సేవ చేయడం ద్వారా గాంధీజీకి నిజమైన నివాళి అర్పించాలని అన్నారు. సమాజంలో ప్రేమ,ఐక్యత,సోదరభావాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.గాంధీజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సత్యం, అహింస, సేవాభావంతో సమాజ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం యువజన అధ్యక్షులు కాపర్తి మణికంఠ కుమార్, కోశాధికారి గన్నవరపు వెంకన్న, సంఘం కోశాధికారి నల్లపాటి నాగేశ్వరరావు, సంఘం పెద్దలు పోతుగంటి శ్రీనివాసరావు, నల్లపాటి శ్రీనివాసరావు, కందిబండ సత్యనారాయణ, బోనాల వెంకటప్పయ్య, అర్వపల్లి శంకర్, ఓరుగంటి రవి, పీవీడీ ప్రసాద్, వాస శ్రీనివాసరావు, కందిబండ మంగేష్, తోట రామకృష్ణ, చక్కా కిషోర్, మద్ది మల్లికార్జున్, దేవర శెట్టి శ్రీనివాస్, అర్వపల్లి ప్రవీణ్, మద్ది సతీష్, బ్రహ్మదేవర అఖిల్, కందిబండ సంతోష్, ఉప సర్పంచ్ అద్దంకి నరేష్, కాసర్ల వెంకన్న, కళింగరెడ్డి, రమేష్, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది, ఆర్యవైశ్య నాయకులు, గ్రామ పెద్దలు, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీ ఆశయాలే స్ఫూర్తిగా ముందుకు సాగాలి

మునగాల,
అక్టోబర్ 02 (వుదయం):–

మునగాల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కొమ్ము ఈదారావు ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసర్ల కోటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలు నేటి తరానికి కూడా ఆదర్శప్రాయమని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన పోరాటం, త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజంలో ఐక్యత,సోదరభావం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్, ఉప్పల జానకిరెడ్డి, కాసర్ల వెంకటేశ్వర్లు, వాస శ్రీనివాస్, గండు అంజయ్య, ఎం.డి. రషీద్, సెట్టిగిరి,గుండు నాగేశ్వరరావు, పసుపులేటి గోపి, అక్కినపల్లి రవి, మండవ శ్రీను (ఆర్ఎంపీ), మండవ శ్రీను (గాలి మిషన్) తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటు నమోదు తప్పనిసరి

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి పట్టభద్రుడు తన హక్కును వినియోగించుకోవాలి

జనసేన నాయకులు జూలకంటి శ్రీనివాస్

మునగాల,
అక్టోబర్ 2 (వుదయం):–

నల్గొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకుని తన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని జనసేన మండల నాయకులు జూలకంటి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. పట్టభద్రుల సమస్యలు, నిరుద్యోగం, విద్య, ఉద్యోగ అవకాశాలు వంటి అంశాలపై తమ గొంతును వినిపించేందుకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు కీలకమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నవంబర్ 6వ తేదీ వరకు ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నందున అర్హులైన వారు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. 2023 సంవత్సరం నాటికి డిగ్రీ లేదా బీటెక్ పూర్తి చేసిన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకునేందుకు అర్హులని తెలిపారు.గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్న పట్టభద్రులు కూడా ప్రస్తుత ఎన్నికలకు తిరిగి ఓటరుగా నమోదు చేసుకోవాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసిన అనంతరం అవసరమైన ధ్రువపత్రాలను స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.
ఓటు హక్కు కేవలం నమోదు చేసుకోవడంతో ముగియదని, ఎన్నికల సమయంలో బాధ్యతగా వినియోగించుకోవాల్సిన ప్రజాస్వామ్య ఆయుధమని జూలకంటి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని ప్రతి అర్హులైన పట్టభద్రుడు ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకుని ఎన్నికల ప్రక్రియలో భాగస్వామి కావాలని ఆయన కోరారు.

విదేశీ విద్య అధ్యయనానికి ఎంపికైన ఉపాధ్యాయుడు

జన్నారం,
అక్టోబర్ 2 (వుదయం విలేఖరి)



మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పొనకల్ లో ఎస్జీటీగా విధులు నిర్వహిస్తున్న కస్తూరి శ్రీకాంత్ రాష్ట్ర ప్రభుత్వం విదేశీ విద్య అధ్యయనానికై వియత్నాంకు ఎంపిక చేసిన బృందంలో చోటు దక్కించుకున్నారు.పాఠశాలలో విద్యార్థులకు వినూత్నమైన పద్ధతుల్లో బోధన అందిస్తూ, సమాజ సహకారంతో పాఠశాల అభివృద్ధి చేశారు. ఈయన జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలలో రీసోర్సు పర్సన్ గా, జాతీయస్థాయి దీక్ష పోర్టల్ లో కంటెంట్ క్రియేటర్ గా కూడా ఉన్నారు. గత సంవత్సరం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని జిల్లా ఆయనను విదేశీ పర్యటనకు ఎంపిక చేసింది.తోటి ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రుల సహకారంతో తనకు ఈ అవకాశం లభించడం చాలా ఆనందంగా ఉందని,ఈ పర్యటనలో వియత్నాం దేశ విద్యా విధానాలను సమగ్రంగా అధ్యయనం చేసి విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పడేలా అనుభవాలను పంచుకుంటానని శ్రీకాంత్ తెలిపారు.ఈ సందర్భంగా పొనకల్ గ్రామ పంచాయతీ సర్పంచ్ జక్కు సుష్మా భూమేష్, మండల విద్యాధికారి బి.రాజేందర్, కాంప్లెక్స్ హెచ్ఎం ఎన్.విజయకుమార్, పీఆర్టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు కట్ట రాజమౌళి, అనుముల రాజన్న, ఉపాధ్యాయులు కే.రాజేశం, బి.వనిత, సుజాత తదితరులు అభినందించారు

వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

జన్నారం,
అక్టోబర్ 2 (వుదయం విలేఖరి)

గాంధీ జయంతి సందర్భంగా జన్నారం మండల కేంద్రంలోని గాంధీ నగర్ లో గల గాంధీ విగ్రహానికి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జక్కు భూమేష్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహాత్మా గాంధీ చూపిన అహింస సత్యాగ్రహం శాంతి మార్గాలు ప్రతి ఒక్కరికి ఆదర్శమని ఆయన ఆశయాలను నేటి తరాలు ఆచరించాలని పేర్కొన్నారు. దేశ స్వాతంత్రం కోసం గాంధీజీ చేసిన సేవలను ఈ సందర్భంగా వారు స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో , సెక్రెటరీ నరేందుల గోపాలకృష్ణ, ట్రెజరర్ మల్యాల కిరణ్, వర్తక సంఘం కోశాధికారి కొమరవెల్లి శివరామకృష్ణ, వర్తక సంఘ,ఆర్యవైశ్య సంఘం నాయకులు కొత్త వేణుగోపాల్,శీల రమేష్, గుండ సుధాకర్,బాశెట్టి మనోహర్,ద్యావర శెట్టి శ్రీకాంత్,సూదం సంతోష్ గోలి చందు,కొమరవెల్లి శివకుమార్,చెన్న లచ్చన్న,గాదె రవీందర్,తదితరులు పాల్గొన్నారు.

కలకోవలో ఘనంగా గాంధీజీ జయంతి వేడుకలు

మునగాల,
అక్టోబర్ 2 (వుదయం):–

మునగాల మండలంలోని కలకోవ గ్రామ బస్టాండ్ సెంటర్‌లో గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీజీ 157వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పనస శంకర్,సీనియర్ నాయకులు దొంగరి అప్పారావు, పనస చిన్న శ్రీను, పనస సింహనాద్రి, మాజీ సర్పంచ్ చిర్రా శ్రీనివాస్, పనస సైదులు, నిమ్మ వెంకటేశ్వర్లు, పాతకోట్ల సురేష్, పాతకోట్ల లక్ష్మీనారాయణ, బంగారపు లింగభ్రమ్మం,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

గాంధీ జయంతి సందర్భంగా ప్రత్యేక గ్రామ సభ

మునగాల,
అక్టోబర్ 2 (వుదయం):

- జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మునగాల మండల కేంద్రంలో శుక్రవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రామసభను ఏర్పాటు చేసి గ్రామ అభివృద్ధి, పారిశుద్ధ్యం, నీటి సంరక్షణ తదితర అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం అహింసా మార్గంలో పోరాడి తన జీవితాన్ని దేశానికి అంకితం చేసిన మహనీయుడు మహాత్మా గాంధీ అని కొనియాడారు. గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా గ్రామాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు.
గ్రామ ప్రజలు వీబీజీ రామ్జీ పథకం కింద చేపట్టే పనులను సద్వినియోగం చేసుకోవాలని జన్నారం, అక్టోబర్ 2 (వుదయం విలేఖరి) వాలని కోరారు. ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు నిర్మించుకొని వర్షపు నీటిని భూమిలోకి ఇంకేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులు తమ పంట పొలాల్లో నీటి కుంటలు ఏర్పాటు చేసుకొని వర్షపు నీటిని నిల్వ చేసుకోవడంతో పాటు భూగర్భజలాల పెంపునకు సహకరించాలని అధికారులు కోరారు. అనంతరం గ్రామంలో నెలకొన్న పలు సమస్యలపై గ్రామసభలో చర్చించి వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు, ప్రజాప్రతినిధులు అభిప్రాయాలు వెల్లడించారు. గ్రామాభివృద్ధిలో ప్రజలు చురుకుగా పాల్గొనాలని సూచించారు.
ఈ కార్యక్రమానికి ఉపసర్పంచ్ కాసర్ల వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, టెక్నికల్ అసిస్టెంట్ వై.జ్యోతి, ఏఈఓ రమ్యతేజ, జీపీఓ జానకిరాములు, వార్డు సభ్యులు, ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణవేణి, అఖిలపక్ష రాజకీయ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభల్లో అభివృద్ధి ప్రణాళికలకు ఆమోదం

ఉపాధి పనుల గుర్తింపుపై అధికారుల దృష్టి
గాంధీ జయంతి సందర్భంగా ప్రత్యేక గ్రామసభలు

మునగాల,
అక్టోబర్ 2 (వుదయం):–

జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని మునగాల మండలంలోని వివిధగ్రామాల్లో శుక్రవారం ప్రత్యేక గ్రామసభలు నిర్వహించారు. గ్రామ పంచాయతీ ప్రణాళికలో భాగంగా వీబీజీ రామ్‌జీ పథకం కింద రాబోయే రెండేళ్లలో కూలీలకు ఉపాధి కల్పించేందుకు చేపట్టాల్సిన పనులను గుర్తించి, వాటికి ఆమోదం పొందేలా గ్రామసభల్లో చర్చించారు.విజయరాఘవాపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన గ్రామసభలో డిప్యూటీ సీఈఓ మహాలక్ష్మి మాట్లాడుతూ వీబీజీ రామ్‌జీ పథకం కింద చేపట్టగల 375 రకాల పనులపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. రైతులు, కూలీలు, గ్రామ ప్రజలు పథకాన్ని సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాలని సూచించారు. గ్రామ అవసరాలకు అనుగుణంగా పనులను గుర్తించి, వాటిని ప్రణాళికలో చేర్చి ఆమోదం పొందేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.
అదేవిధంగా బరకత్‌గూడెం గ్రామపంచాయతీలో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలో వీబీజీ రామ్‌జీ పథకం కింద చేపట్టగల 375 రకాల పనులను ప్రజలకు చదివి వినిపించి వివరించారు. గ్రామంలో అవసరమైన పనులను గుర్తించి, వాటి ఆమోదం కోసం గ్రామసభలో చర్చించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పనతో ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులు సూచించారు.విజయరాఘవాపురం గ్రామసభలో ఎంపీడీవో కె. రమేష్ దీనదయాల్,గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. బరకత్‌గూడెం గ్రామసభలో సర్పంచ్ చల్లా గుర వయ్య, ఉపసర్పంచ్ వేనేపల్లి సైలజ, డీఎల్‌పీఓ పార్థసారథి, ఎంపీడీవో కె. రమేష్ దీనదయాల్, ఎంపీఓ నరేష్, ఏపీఓ సైలజ, పంచాయతీ కార్యదర్శి పవన్, ఫీల్డ్ అసిస్టెంట్ డి. సులోచన, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నీటిని పొదుపుగా వినియోగించుకోవాలి

జన్నారం,
అక్టోబర్ 2 (వుదయం విలేఖరి)

నీటిని ప్రతి ఒక్కరూ పొదుపుగా వినియోగించుకోవాలని జన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, ధర్మారం సర్పంచ్ ఆత్రం గోదావరి అన్నారు.మండలంలోని ధర్మారం గ్రామ పంచాయతీలో జల్ జీవన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం హర్ ఘర్ జల్ కార్యక్రమాన్ని నిర్వహించారుఈ సందర్భంగా నీటి ప్రాముఖ్యత, నీటి సంరక్షణ మరియు ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీటి అందుబాటు గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.జల్ బంధన్, జల్ సంకల్ప్, జల్ వాక్ మరియు జల్ అర్పణ్ కార్యక్రమాలను నిర్వహించారు.నీటిని పొదుపుగా వినియోగించడం,నీటి వనరులను సంరక్షించడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఏఈఈ నందన వర్మ, పంచాయతీ సెక్రటరీ సర్వ జలంధర్ పాల్గొన్నారు.

వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళికపై గ్రామసభ

గాంధీ జయంతి సందర్భంగా నారాయణగూడెంలో ప్రత్యేక సమావేశం

మునగాల
, అక్టోబర్ 2 (వుదయం):–

మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని మునగాల మండలంలోని నారాయణగూడెం గ్రామంలో వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళికపై ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ గ్రామసభలో గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు.గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, గ్రామ సమస్యల పరిష్కారం తదితర అంశాలపై గ్రామసభలో చర్చించి భవిష్యత్ కార్యాచరణకు ప్రణాళిక రూపొందించే అంశాలపై అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామస్తులతో చర్చించారు. గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, గ్రామ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాంపాటి వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ విజయలక్ష్మి, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, ఈసీ కళ్యాణ్, ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామపెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

గాంధీ టీ20 కప్‌లో అహింస జట్టు విజయం

24 పరుగుల తేడాతో సత్యం జట్టుపై గెలుపు

కోదాడ, అక్టోబర్ 2(వుదయం)

మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని కోదాడ క్రికెట్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన “గాంధీ టీ20 కప్” క్రికెట్ పోటీలు ఉత్కంఠ భరితంగా సాగాయి. కోదాడ క్రికెట్ అకాడమీ గ్రౌండ్స్‌లో జరిగిన ఫైనల్‌లో అహింస జట్టు 24 పరుగుల తేడాతో సత్యం జట్టుపై విజయం సాధించింది. ఫైనల్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన అహింస జట్టు 144 పరుగులు చేసింది. షేక్ అర్హాన్ 43, వి. భాను ప్రకాశ్ 39, వరుణ్ సందేశ్ రెడ్డి 25 పరుగులతో రాణించారు. అనంతరం బ్యాటింగ్ చేసిన సత్యం జట్టు 120 పరుగులకే ఆలౌట్ అయింది. అహింస జట్టు బౌలర్ పి.యోగేశ్వర్ 4 వికెట్లు, ఈషాన్ 3 వికెట్లు తీసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు.మ్యాచ్ అనంతరం విజేతలు, ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. గాంధీజీ చూపిన శాంతి, అహింస, క్రమశిక్షణ, ఐక్యత స్ఫూర్తిని క్రీడల ద్వారా యువతలో పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ పోటీలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ నందకిషోర్, వేమూరి సతీష్, షేక్ ఖాజా మియా, ధరావత్ వీరబాబు, కోదాడ క్రికెట్ అకాడమీ క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కోదాడ క్రికెట్ అకాడమీ కోచ్ షేక్ సిద్దిక్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులకు నాణ్యమైన శిక్షణతో పాటు పోటీ అనుభవాన్ని అందించేందుకు అకాడమీ కృషి చేస్తోందన్నారు. క్రీడల ద్వారా యువతలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, ఐక్యత పెంపొందించడమే తమ లక్ష్యమని తెలిపారు.

ద్విచక్ర వాహనం అదుపుతప్పి రోటి గూడ వాసి మృతి

జన్నారం,
అక్టోబర్ 3 (వుదయం విలేఖరి)

జన్నారం మండల కేంద్రంలో రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుందని ఎస్ఐ గుర్రపు ఉదయ్ కిరణ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం, రోటిగూడ గ్రామానికి చెందిన పురంశెట్టి నగేష్ (58) గురువారం సాయంత్రం జన్నారం నుండి రోటిగూడకు ద్విచక్ర వాహనం TS01 EH 2313 పై వెళ్తుండగా సబ్ స్టేషన్ సమీపంలో వాహనం అదుపుతప్పి కిందపడిపోవడంతో తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు.జన్నారం లోని ఆరోగ్య ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడు మార్బుల్ మేస్త్రిగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు.మృతుని కుమారుడు పురంశెట్టి శ్రావణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం లక్సెట్టిపేట ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య వెంకటవ్వ, ఇద్దరు కుమారులు వేణుగోపాల్, శ్రావణ్, కుమార్తె శ్రావణి ఉన్నారు

అమీన్‌పూర్ పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం

తేదీ 02102026 రోజున అమీన్‌పూర్ పట్టణ పద్మశాలి సంఘం మరియు అమీన్పూర్ మండల పద్మశాలి సంఘం నూతన కార్యవర్గాలను గౌరవ అధ్యక్షులు శ్రీ కోకల శ్రీనివాస్, శ్రీ ఆదేల్లి రవీందర్, శ్రీ మాకం మల్లేష్ గార్ల ఆధ్వర్యంలో అమీన్పూర్ పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు కుంట్ల యెల్లప్ప, ప్రధాన కార్యదర్శి ఆనందపు మహేందర్, కోశాధికారి పంచల జనార్ధన్ అలాగే అమీన్పూర్ మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు చెన్న మోహన్, ప్రధాన కార్యదర్శి వేముల మల్లేశం, కోశాధికారి పొన్న ప్రభాకర్ గార్లను ఎన్నుకోవడం జరిగింది.
ఈ కార్యక్రమానికి వనం యాదగిరి, గోప దుర్గయ్య, ఆలె వెంకట నారాయణ, ఉడుత ఆనంద్, గోనె లింగం, టి. కుమారస్వామి, ముండ్రాతి సురేష్, భామిని జోగినాథ్, సంబారి నాగరాజు, బలభద్ర విద్యాసాగర్, గోప శ్రీ విష్ణు, జిట్టె ఆనంద్, కందుగట్ల శ్రీనివాస్, ఎనగందుల గంగాధర్, భోగ రఘు, మాకం చంద్రశేఖర్, సంగు ప్రభాకర్, వి అశోక్, వెంకటేశ్వర్లు, పాందురంగం పట్నం కృష్ణ మరియు పద్మశాలి కుల బంధువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

జర్నలిస్ట్ లకు క్యాష్ లెస్ హెల్త్ కార్డులు ఇవ్వాలి

కుత్బుల్లాపూర్,
అక్టోబర్ 2,(వుదయం ప్రతినిధి),

జర్నలిస్టుల ఆరోగ్య భద్రత విషయంలో ప్రస్తుత ప్రభుత్వం అవలంబిస్తున్న ఉదాసీన వైఖరిని ఎండగట్టేందుకు,రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే క్రమంలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ రాష్ట్ర కమిటీ దశలవారీ ఉద్యమానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు క్యాష్ లెస్ హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సికింద్రాబాద్ రాంగోపాల్ పేటలోని గాంధీ చౌక్ వద్ద టి యు డబ్ల్యూ జె ఆధ్వర్యంలో పోస్ట్ కార్డులతో శాంతియుత నిరసన తెలిపారు. దీనిలో భాగంగా అన్ని జిల్లా కేంద్రాలతో పాటు మేడ్చల్ జిల్లా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో జర్నలిస్ట్ లు పెద్ద ఎత్తున పాల్గొని పోస్ట్ కార్డ్ ఉద్యమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి అస్కాని మారుతి సాగర్,రమేష్‌హజారీ ఎ.రమణ కుమార్, యోగానంద్, తిరుపతి నాయక్, నవీన్ కుమార్ యాదా, రాకేష్ రెడ్డి, బాపూ రావు, కల్కూరి రాజు, భాస్కర్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహాత్ముడికి ఘన నివాళులు

మునగాల, అక్టోబర్ 2 (వుదయం):–

మునగాల మండలంలోని కలకోవ గ్రామ బస్టాండ్ సెంటర్‌లో గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ 157వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం మహాత్మా గాంధీ చేసిన పోరాటం, ఆయన చూపిన అహింసా మార్గం, సత్యాగ్రహ స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షులు పనస శంకర్, సీనియర్ నాయకులు దొంగరి అప్పారావు, పనస చిన్న శ్రీను, పనస సింహానాద్రి, మాజీ సర్పంచ్ చిర్రా శ్రీనివాస్, పనస సైదులు, నిమ్మ వెంకటేశ్వర్లు, పాతకోట్ల సురేష్, పాతకోట్ల లక్ష్మీనారాయణ, బంగారపు లింగభ్రహ్మంతో పాటు పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

కవ్వాల్ మత్స్య సహకార సంఘం ఏకగ్రీవం

జన్నారం, అక్టోబర్ 2 (వుదయం విలేఖరి)

జన్నారం మండలం కవ్వాల్ గ్రామ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గ్రామంలోని మత్స్యకారులందరూ ఐక్యంగా ఉండి సంఘ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ఏకగ్రీవంగా తమ ప్రతినిధులను ఎన్నుకున్నారు.కవ్వాల్ గ్రామ మత్స్యకారులు చూపిన ఐక్యత అభినందనీయమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మత్స్యకారులకు స్వర్ణయుగం వస్తుందని, కవ్వాల్ చెరువును అభివృద్ధి చేసి ఎక్కువ చేప పిల్లలు విడుదల చేసి మత్స్యకారుల ఆదాయం పెంచేందుకు కృషి చేస్తామని నూతన నాయకులు తెలిపారు. అధ్యక్షులుగా లకావత్ బన్సీ నాయక్, ఉపాధ్యక్షులుగా భానోత్ అక్కా,ప్రధాన కార్యదర్శిగా బోడ జలపతి నాయక్,డైరెక్టర్లుగా బాదావత్ శ్రీనివాస్ నాయక్, బోడ కొమురు నాయక్, బోడ విజయ్ కుమార్, రాథోడ్ దివ్ రావ్, లకావత్ బలిరాం, లకావత్ తిరుపతి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు..నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, ఉపాధ్యక్షులు మరియు కార్యవర్గ సభ్యులకు గ్రామస్తులు, మత్స్యకారులు శుభాకాంక్షలు తెలిపారు.

సత్యం, అహింస మార్గాలు అందరికీ ఆదర్శం..

పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి..
రామచంద్రాపురంలో మహాత్మా గాంధీ విగ్రహావిష్కరణ

రామచంద్రపురం (వుదయం):

జాతిపిత మహాత్మా గాంధీ చూపిన సత్యం, ధర్మం, సహనం, అహింస మార్గాలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి గారు అన్నారు. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ విగ్రహాన్ని శాసన మండలి మాజీ ప్రొటెం చైర్మన్ శ్రీ భూపాల్ రెడ్డి గారితో కలిసి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్య సమరంలో మహాత్మా గాంధీ పోషించిన పాత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. సత్యం, అహింస, సహనం, ధర్మం వంటి విలువలను తన జీవితంలో ఆచరించి చూపిన గాంధీజీ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. యువత ఆయన ఆశయాలను తెలుసుకుని, సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, నైతిక విలువలను పెంపొందించే దిశగా ముందుకు సాగాలని సూచించారు. అనంతరం గాంధీ బాలవిహార్ పార్కులోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అంజయ్య, సీనియర్ నాయకులు ఆదర్శ్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, పరమేష్ యాదవ్, కుమార్ గౌడ్, ఐలేష్ తదితరులు పాల్గొన్నారు.

గీతం హైదరాబాదులో ఘనంగా గాంధీ జయంతి

పటాన్చెరు (వుదయం):

హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, మహాత్మా గాంధీ 157వ జయంతిని పురస్కరించుకుని, ఆయన శాశ్వత ఆదర్శాలైన సత్యం, అహింస, నిరాడంబరత, స్వదేశీలకు ఘన నివాళులర్పించింది.భారత స్వాతంత్ర్య పోరాటానికి గాంధీజీ చేసిన విశేష కృషిని, ఆయన విశ్వవ్యాప్త శాంతి, అహింసా సందేశాన్ని ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఆయన కాలాతీత సూత్రాలు సత్యం, కరుణ, సామాజిక బాధ్యత, శాంతియుత సహజీవనాన్ని నిలబెట్టడానికి వ్యక్తులను, సమాజాలను ప్రేరేపిస్తూనే ఉన్నాయి.ఈ నివాళులర్పించే కార్యక్రమంలో గీతం హైదరాబాదు రెసిడెంట్ డైరెక్టర్ డీపీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ డైరెక్టర్ డాక్టర్ బందన్ కుమార్ మిశ్రా, స్కూల్ ఆఫ్ సైన్స్ డైరెక్టర్ డాక్టర్ ఎం.రెజా, హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ డైరెక్టర్ ఇన్ ఛార్జి డాక్టర్ శామ్యూల్ థరు, బాబా అణు పరిశోధనా సంస్థ పూర్వ శాస్త్రవేత్త ప్రొఫెసర్ జి.ఎ. రామారావు, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు. వారు మహాత్మాకు నివాళులర్పించి, నేటి ప్రపంచంలో ఆయన ఆదర్శాల ఔచిత్యాన్ని స్మరించుకున్నారు.
గీతం హైదరాబాదు తన విద్యార్థులలో ఈ విలువలను పెంపొందించడానికి,సత్యం, అహింస, సామాజిక బాధ్యత, సేవ అనే సంస్కృతిని ప్రోత్సహించడానికి కట్టుబడి ఉంది.ప్రపంచం సవాళ్లు,సంఘర్షణలను ఎదుర్కొంటున్న ఈ తరుణంలో, గాంధీజీ శాంతి, సామరస్య సందేశం నేటికీ ప్రగాఢంగా, స్ఫూర్తిదాయకంగా నిలిచింది.

సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా మహిళలకు ఉచిత క్యాన్సర్ పరీక్షలు

ఎంపీ రఘునందన్ రావు ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం – పెద్ద సంఖ్యలో మహిళల పాల్గొనిక

పటాన్చెరు (వుదయం):

సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ఆధ్వర్యంలో పటాన్చెరు నియోజకవర్గంలోని రామచంద్రపురం డివిజన్ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (PHC) ఆవరణలో మహిళల కోసం ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరాన్ని నిర్వహించారు. శిశిర ఆసుపత్రి మరియు శ్రేష్ఠ ఆసుపత్రిల సహకారంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు.
ఈ సందర్భంగా మహిళల్లో క్యాన్సర్ వ్యాధులపై అవగాహన కల్పించడంతో పాటు, ప్రారంభ దశలోనే వ్యాధిని గుర్తించడం ద్వారా ప్రాణాపాయం నుంచి రక్షించవచ్చని వైద్య నిపుణులు వివరించారు. ముఖ్యంగా రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ వంటి వ్యాధులపై ప్రత్యేక పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి వైద్య సూచనలు అందించారు.
కార్యక్రమంలో పాల్గొన్న మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు మాట్లాడుతూ, మహిళల ఆరోగ్యం కుటుంబ ఆరోగ్యానికి పునాది అని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత మహిళలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఇటువంటి ఉచిత ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలు ఆరోగ్యంపై అవగాహన పెంచుకొని క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజిరెడ్డి, డాక్టర్ శ్రవణ్, డాక్టర్ సింధూ మాధవనేని, డాక్టర్ అర్విన్, డాక్టర్ స్పందన నల్లగండ్ల తదితరులు పాల్గొన్నారు. వైద్య బృందం మహిళలకు ఆరోగ్య సలహాలు అందించి, అవసర మైన వారికి తదుపరి చికిత్సల కోసం మార్గనిర్దేశం చేసింది.
సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా నిర్వహించిన ఈ ఉచిత క్యాన్సర్ పరీక్షల శిబిరం మహిళల్లో ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించడంతో పాటు, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను చేరువ చేసే దిశగా ఉపయోగపడింది ని నిర్వాహకులు తెలిపారు.

గుమ్మడిదలలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

గుమ్మడిదల, అక్టోబర్ 2 (వుదయం):

మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలో పలు ప్రాంతాల్లో గాంధీజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.అనంతరం గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలోని రైతు సంఘం వద్ద నిర్వహించిన గాంధీ జయంతి వేడుకల్లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డితో పాటు గ్రామ పెద్దలు పాల్గొని మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గాలు సమాజానికి ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాలను నేటి తరానికి అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

వట్‌పల్లి, అక్టోబర్ 2): (వుదయం ప్రతినిధి)

వట్‌పల్లి మండలం పోతులబొగుడ గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వజనాల విశ్వాస్, ఆత్మ కమిటీ చైర్మన్ కచూర్ రావు పాల్గొని లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా లబ్ధిదారులకు రేషన్‌తో పాటు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల ప్రయోజనాలు సులభంగా అందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.
గ్రామస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హబీబ్, రేషన్ డీలర్ విజయ్, ఉప సర్పంచ్ దత్తు, వార్డు సభ్యులు, నాయకులు పెంటయ్య, నాగరాజు, ఎన్ఎస్యూఐ మండల అధ్యక్షుడు బగ్గీ రుక్మోద్దీన్, యువజన కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, మహిళలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

కోదాడలో నేడు చెన్నై షాపింగ్ మాల్ ప్రారంభం

పట్టణ వాణిజ్య రంగానికి కొత్త కళ.. వినియోగదారులకు విస్తృత వస్త్ర శ్రేణి సరసమైన ధరలకు వస్త్రాలు లభిస్తాయని ప్రజల్లో ఆనందం భారీ షాపింగ్ మాల్స్‌తో స్థానిక యువతకు పెరుగుతున్న ఉపాధి అవకాశాలు

కోదాడ అక్టోబర్ 2 (వుదయం)

వేగంగా అభివృద్ధి చెందుతున్న కోదాడ పట్టణంలో వాణిజ్య రంగం మరింత విస్తరిస్తోంది. పట్టణంలో చెన్నై షాపింగ్ మాల్ నేడు ప్రారంభం కానుండటంతో కోదాడతో పాటు నియోజకవర్గ పరిధిలోని ప్రజల్లో ఆసక్తి నెలకొంది. ప్రముఖ వస్త్ర వ్యాపార సంస్థలు కోదాడలో తమ షోరూమ్‌లను ఏర్పాటు చేస్తుండటంతో వస్త్రాల కొనుగోలుకు హైదరాబాద్ వంటి దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతుందని వినియోగదారులు భావిస్తున్నారు.చెన్నై షాపింగ్ మాల్ అందుబాటులోకి రావడంతో మహిళలు, పురుషులు, చిన్నారులకు అవసరమైన వివిధ రకాల వస్త్రాలు ఒకేచోట లభించే అవకాశం ఏర్పడ నుంది. పండుగలు, వివాహాలు, శుభ కార్యాలకు అవసరమైన సంప్రదాయ, ఆధునిక వస్త్రాలు విస్తృత శ్రేణిలో అందుబాటులో ఉంటాయని ప్రజలు ఆశిస్తున్నారు. వివిధ ధరల శ్రేణుల్లో వస్త్రాలు లభించడం వల్ల సామాన్య, మధ్యతరగతి కుటుంబాలకు కూడా ప్రయోజనం కలుగుతుందని స్థానికులు పేర్కొంటున్నారు.యువతకు ఉపాధి అవకాశాలు
కోదాడలో పెద్ద వస్త్ర దుకాణాలు, షాపింగ్ మాల్స్ వరుసగా ఏర్పాటు కావడం స్థానిక ఉపాధి రంగానికి కూడా ఊతమిస్తోంది. సేల్స్, క్యాషియర్, అకౌంట్స్, సెక్యూరిటీ, హౌస్‌కీపింగ్ తదితర విభాగాల్లో యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు ఏర్పడుతున్నాయి. ముఖ్యంగా ఉద్యోగాల కోసం హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లే పరిస్థితి కొంతవరకు తగ్గి, స్థానికంగానే ఉపాధి పొందే అవకాశాలు పెరుగుతున్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.వాణిజ్య కేంద్రంగా కోదాడజాతీయ రహదారికి అనుసంధానంగా ఉండటం, పరిసర మండలాలు, గ్రామాలకు ప్రధాన వ్యాపార కేంద్రంగా కొనసాగుతుండటంతో కోదాడలో వాణిజ్య కార్యకలాపాలు విస్తరిస్తున్నాయి. పెద్ద వ్యాపార సంస్థలు పట్టణంలో తమ కేంద్రాలను ఏర్పాటు చేయడం వల్ల స్థానిక వ్యాపార రంగంలో పోటీ పెరిగి, వినియోగదారులకు మరిన్ని ఎంపికలు అందుబాటులోకి వస్తున్నాయి.
చెన్నై షాపింగ్ మాల్ ప్రారంభంతో కోదాడ వస్త్ర వ్యాపార రంగంలో మరో ప్రముఖ సంస్థ చేరనుంది. వినియోగదారులకు విస్తృత ఎంపికలు అందుబాటులోకి రావడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరగడం పట్టణ వాణిజ్యాభివృద్ధికి దోహదపడుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

బైరుని చెరువు పరిసర ప్రాంతంలో స్వచ్ భారత్

బాచుపల్లి, అక్టోబర్ 2,(వుదయం ప్రతినిధి),

గాంధీ జయంతి సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు మేడ్చల్ మల్కాజ్గిరి అర్బన్ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గిరివర్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు 274 డివిజన్ బిజెపి అధ్యక్షులు మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు ఆధ్వర్యంలో బైరుని చెరువు వద్ద స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా చెరువు పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను, చెత్తను తొలగించారు. చెరువులోకి డ్రైనేజ్ వాటర్ కలవడానికి కారణమైన డ్రైనేజ్ పైప్ లైన్ లీకేజ్ ని అరికట్టాలని అలాగే ఐదు కోట్లతో చెరువు అభివృద్ధికి కేటాయించిన నిధుల కు టెండర్ ప్రక్రియలు ప్రారంభించి సుందీకరణ చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసి నాగరాజు, బిల్డర్ సెల్ కన్వీనర్ పద్మ ప్రసాద్, ప్రగతి నగర్ అధ్యక్షులు నరేంద్ర చౌదరి, జిల్లా బిజెపి నాయకులు వెంకట సుబ్బారావు, కాకతీయ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, శ్రీనివాస లేపిఓ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రణవీర్, బిజెపి డివిజన్ నాయకులు శివ గణేష్, రమేష్, సత్యనారాయణ, జమదగ్ని, జనార్దన్, శివకాంత్, శ్రీకాంత్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళికపై గ్రామసభ

ఘనంగా గాంధీ జయంతి వేడుకలు
ప్రతి ఒక్కరూ గాంధీజీ చూపిన మార్గంలో పయనించాలి: సర్పంచ్ మండవ వెంకటాద్రి

మునగాల, అక్టోబర్ 02 (వుదయం):–

మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకొని మునగాల మండలంలోని కలకోవ గ్రామంలో వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళికపై ప్రత్యేక గ్రామసభను శుక్రవారం నిర్వహించారు. గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ మండవ వెంకటాద్రి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తొలుత మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
అనంతరం గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై గ్రామసభలో విస్తృతంగా చర్చించారు. గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, వీధి దీపాలు తదితర సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై గ్రామస్తుల అభిప్రాయాలను తెలుసుకున్నారు.గ్రామ అవసరాలకు అనుగుణంగా భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికను రూపొందించుకోవాలని నిర్ణయించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మండవ వెంకటాద్రి మాట్లాడుతూ మహాత్మాగాంధీ చూపిన సత్యం, అహింస, సేవా మార్గాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకమని, గ్రామసభల ద్వారా ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అమరగాని వీరభద్రం గౌడ్, గ్రామపంచాయతీ కార్యదర్శి కిన్నెర వీరబాబు, ఫీల్డ్ అసిస్టెంట్ దొడ్డారపు నాగేశ్వరరావు,ఏఎన్ఎం,ఆశా కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామపెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నీటిని వృథా చేయొద్దు.. ప్రతి నీటి చుక్కను ఒడిసిపట్టాలి

న్యాలటలో ఘనంగా హర్ ఘర్ జల్ కార్యక్రమం

చేవెళ్ల, అక్టోబర్ 02 (వుదయం)

నీటిని వృథా చేయుండా ప్రతి నీటి చుక్కను పొదుపుగా వినియోగించాలని న్యాలట సర్పంచ్ గూడెపు బుచ్చయ్య, మిషన్ భగీరథ ఏఈ మనీషా ప్రజలకు సూచించారు. ప్రతి ఇంటికీ మిషన్ భగీరథ ద్వారా సరిపడా తాగునీరు అందేలా కృషి చేస్తున్నామని వారు తెలిపారు. చేవెళ్ల మండల పరిధిలోని న్యాలట గ్రామంలో మిషన్ భగీరథ అధికారుల ఆధ్వర్యంలో హర్ ఘర్ జల్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు.ముందుగా వాటర్ ట్యాంక్‌కు పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులతో మిషన్ భగీరథ నీటి సంరక్షణపై ప్రతిజ్ఞ చేయించి తీర్మానం చేయించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. భవిష్యత్ తరాలకు నీటి కొరత లేకుండా ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వినియోగించాలని, అవసరానికి మించి నీటిని వృథా చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎర్రవల్లి అశోక్, పంచాయతీ కార్యదర్శి శేఖర్, మిషన్ భగీరథ అధికారులు, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

SGT ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

ఎమ్మెల్యే కాలే యాదయ్యకు వినతిపత్రం అందజేసిన ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు

చేవెళ్ల,అక్టోబర్ 02 (వుదయం)



SGT ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని SGT ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు శుక్రవారం కోరారు.మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా చేవెళ్ల మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యకు ఉపాధ్యాయులు వినతిపత్రం అందజేశారు.ముందుగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం SGT ఉపాధ్యాయుల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.ఎమ్మెల్యే స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాను వారికి మాట ఇచ్చారు.ఉపాధ్యాయులప్రధాన డిమాండ్లు ఇవే...ఉపాధ్యాయులకు MLC ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలి.G.O. నం.25ను రద్దు చేసి, ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా చర్యలు తీసుకోవాలి.ప్రతి పాఠశాలకు తప్పనిసరిగా హెడ్‌మాస్టర్‌ను నియమించాలి.ప్రతి పాఠశాలకు ఒక అటెండర్‌ను ఏర్పాటు చేయాలి.ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు సానుకూలంగా పరిశీలించి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సమతా వెంకట్‌రెడ్డి, పలువురు కౌన్సిలర్లు, SGTU రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు డి. గణేష్, ప్రధాన కార్యదర్శి ఎం. శ్రీనివాస్, చేవెళ్ల SGT మండల అధ్యక్షురాలు అనసూయ, ఉపాధ్యాయులు లక్ష్మి, సంతోష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ల పరిధుల్లో మార్పులు

రామచంద్రాపురం: అక్టోబర్ 2 (వుదయం)

పోలీస్ స్టేషన్ల ప్రాదేశిక పరిధుల పునర్వ్యవస్థీకరణలో భాగంగా ప్రభుత్వం జారీ చేసిన G.O. Ms. No. 85 ప్రకారం పలు ప్రాంతాలను సంబంధిత పోలీస్ స్టేషన్ల పరిధిలోకి మార్పు చేసినట్లు పోలీసులు తెలిపారు.
ఇప్పటివరకు కొల్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న BHEL NEW MIG PhaseII (విద్యుత్ నగర్ కాలనీ) ప్రాంతాన్ని ఇకపై రామచంద్రాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోకి చేర్చారు.అదేవిధంగా BDL భానూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఈదుల నాగులపల్లి గ్రామాన్ని కొల్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలోకి చేర్చారు.ఈ మార్పులు 2026 అక్టోబర్ 2వ తేదీ నుంచి అమల్లోకి వచ్చినట్లు పోలీసులు వెల్లడించారు. ఇకపై ఈదుల నాగులపల్లి గ్రామ ప్రజలు పోలీసు సేవలు, ఫిర్యాదులు, ఇతర సహాయం కోసం కొల్లూరు పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు. కొల్లూరు పోలీస్ స్టేషన్ ఫోన్ నంబర్ 8712663376, ఎస్‌హెచ్‌ఓ నంబర్ 8712663370.అదేవిధంగా BHEL NEW MIG PhaseII (విద్యుత్ నగర్ కాలనీ) ప్రజలు ఇకపై పోలీసు సేవలు, ఫిపోలీస్ స్టేషన్ల పరిధుల్లో జరిగిన ఈ మార్పులను ప్రజలు గమనించి, తమ ప్రాంతానికి సంబంధించిన పోలీసు సేవలు, ఫిర్యాదుల కోసం సంబంధిత పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని పోలీసులు కోరారు.

మామునూరు విమానాశ్రమంకు దొడ్డి కొమురయ్య పేరు పెట్టాలి

తెలంగాణ ఇంటలేక్షవల్ ఫోరం డిమాండ్

తెలంగాణ ఇంటలెక్చువల్ ఫోరం ఆధ్వర్యంలో హన్మకొండ ప్రెస్ క్లబ్లో జర్నలిస్ట్ దామెర రవీందర్ అధ్యక్షతన దొడ్డి కొమురయ్య పేరును వరంగల్ మామునూరు విమానాశ్రయంకు పెట్టాలని రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి హాజరై మాట్లాడుతూ.... ప్రపంచంలోనే తెలంగాణ మట్టి మనుషులు చేసిన సాయుధ పోరాటం ఉద్యమాల చరిత్రలో ప్రాముఖ్యత సంతరించుకుంది 1946 జూలై 4న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రలో తుపాకీ గుళ్లకు ఎదురుగా నిలిచి దొడ్డి కొమరయ్య అమరత్వం పొందడం జరిగింది తెలంగాణ ప్రాంతంలో కొనసాగడానికి వీలులేదని ఆత్మగౌరవం కోసం ప్రాణాలు ఇచ్చిన పీర్ల చరిత్ర ప్రపంచానికి తెలియ జేయాల్సిన అవసరం ఉందని కులాలకు మతాలకు అతీతంగా దొడ్డు కొమురయ్య పేరు సముచితంగా ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది ప్రభుత్వం దొడ్డి కొమరయ్య పేరు పెట్టని పక్షంలో కాంగ్రెస్ పార్టీ భూస్థాపితం అయిందని ఈ సందర్భంగా హెచ్చరించడం జరిగింది .ముఖ్యమంత్రి గతంలో ఒక సమావేశంలో దొడ్డి కొమురయ్య పేరును పెడతామని మాట్లాడడం జరిగింది ఇప్పుడు మాట మార్చితే తెలంగాణ బహుజన ప్రజల ఆగ్రహానికి గురిగావాల్సి వస్తుంది. కాబట్టి సాయుధ పోరాట అమరుల పేర్లు పెట్టాల్సిన అవసరం ఉందని ప్రభుత్వం సీరియస్ గా తీసుకోవాలని తెలియడం జరిగింది ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో అజాద్ కడమంచి రాంబాబు, ఐలయ్య, మహేష్, పాణి, శ్రావణ్, శివ, తిరుపతి, లింగయ్య, శ్రీనివాస్, చార్వాక, కోడల ప్రసాద్, రమేష్, ప్రభాకర్, విద్యార్థి యువజన ప్రజాసంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

గాంధీజీ ఆశయాలను ఆచరణలో పెట్టడమే జాతిపితకు అందించే నిజమైన నివాళి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జయశంకర్ భూపాలపల్లి.

అక్టోబర్ 02(వుదయం ప్రతినిధి) :

మహాత్మా గాంధీజీ బోధించిన సత్యం, అహింస, శాంతి, సహనం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని, ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడమే జాతిపితకు అందించే నిజమైన నివాళి అని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం భూపాలప ఐడీఓసీ సమావేశ మందిరంలో నిర్వహించిన వేడుకల్లో కలెక్టర్ పాల్గొని మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో గాంధీజీ అనుసరించిన అహింసా మార్గం ప్రపంచ దేశాలకు స్ఫూర్తిగా నిలిచిందన్నారు. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరిస్తూ సమాజంలో శాంతి, సమానత్వం, సోదరభావం పెంపొందించాలని సూచించారు. అధికారులు, సిబ్బంది గాంధీజీ సిద్ధాంతాలను స్ఫూర్తిగా తీసుకొని అంకితభావంతో పని చేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అన్నారు. భావితరాలకు గాంధీజీ ఆశయాలు, సిద్ధాంతాలను అందించడం ప్రతి ఒక్కరి బాధ్యతని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డీఆర్వో వసంతకుమారి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, గిరిజన సంక్షేమ అధికారి నాగసాగర్, గృహనిర్మాణ శాఖ పీడీ శ్రీకాంత్, పశువైద్యశాఖ ఏడీ డాక్టర్ వెంకన్న, ఏఈఏస్ శ్రీనివాస్, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాసులు, హెచ్ సెక్షన్ పర్యవేక్షకులు విజయలక్ష్మి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మహాదేవపూర్ ఉమ్మడి మండలంలో నేడు మంత్రి శ్రీధర్ బాబు పర్యటన

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్కం అశోక్

భూపాలపల్లి: అక్టోబర్ 02

(వుదయం విలేకరి) :

మహాదేవపూర్ ఉమ్మడి మండలంలో నేడు తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పర్యటన ఉన్నట్లు కాంగ్రెస్ పార్టీ మహాదేవపూర్ మండల అధ్యక్షుడు కట్కం అశోక్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహాదేవపూర్, పలిమెల మండలాల్లో విస్తృతంగా పర్యటించనున్నారు అని మంథని నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా రూ.7.88 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు అని తెలిపారు. ఉదయం 10:00 గంటలకు: మహాదేవపూర్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన అగ్నిమాపక కేంద్రం భవనాన్ని ప్రారంభిస్తారు అని ఉదయం 10:30 గంటలకు రూ. 65లక్షలతో ఆధునికీకరించిన మహాదేవపూర్ తాహశీల్దార్ నూతన కార్యాలయ భవన ప్రారంభోత్సవం.ఉదయం 11:30 గంటలకు పలిమెల మండలం పంకెన గ్రామంలో రూ.2.30 కోట్ల వ్యయంతో నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నూతన అదనపు బ్లాక్ ప్రారంభిస్తారు అని మధ్యాహ్నం 12:00 గంటలకు: రూ.20 లక్షలతో నిర్మించిన నూతన ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం (సబ్ సెంటర్) భవనాన్ని ప్రారంభించి అనంతరం పలిమెలలో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొంటారు అని మధ్యాహ్నం 1:00 గంటలకు: సి.ఆర్.ఆర్.నిధులు రూ.3 కోట్లతో మంజూరైన పలిమెల నుంచి గోదావరి వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారు.మధ్యాహ్నం 2:00 గంటలకు రూ. 1.93 కోట్ల వ్యయంతో పలిమెలలో నిర్మించిన నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని ప్రారంభిస్తారు. అదే వేదికపై రూ.80లక్షలతో మంజూరైన 8 గ్రామాల (పలిమెల, నీలంపల్లి, లెంకలగడ్డ, పంకెన, దమ్మూరు, సర్వాయిపేట, మోదేడు, ముకునూరు) మహిళా సమైక్య భవనాలకు శంకుస్థాపన చేయనున్నారు అని అశోక్ ప్రకటనలో వెల్లడించారు.

అబ్బనీకుంటలో రక్తదాన ప్రతిజ్ఞ, లేబర్ కాలనీలో అన్నదానం

వరంగల్ సిటీ, అక్టోబర్ 02

(వుదయం ప్రతినిధి) :

మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, వరంగల్ ఆధ్వర్యంలో బుధవారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మొదటగా అబ్బనీకుంటలోని గాంధీజీ విగ్రహానికి రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ బేతి అశోక్ బాబు, వైస్ చైర్మన్ శానబోయిన రాజ్ కుమార్, హనుమకొండ TNGOS అధ్యక్షులు ఆకుల రాజేందర్ పాలక మండలి సభ్యులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హాజరైన వారితో రక్తదాన ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం లేబర్ కాలనీలో 'చేయూత' సభ్యుడు కుడికాల శ్యామ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని చైర్మన్ బేతి అశోక్ బాబు ప్రారంభించారు. అటు పిమ్మట రెడ్ క్రాస్ నూతన పాలక మండలి సభ్యులు ఎమ్మెల్సీ, మాజీ మంత్రి బస్వారాజు సారయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భవిష్యత్తులో రెడ్ క్రాస్ చేపట్టబోయే సేవా కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలపై చర్చించగా, ఎమ్మెల్సీ సారయ్య పాలక మండలిని సన్మానించి అభినందించారు. గాంధీజీ చూపిన సేవా మార్గాన్ని ఆచరణలో పెట్టడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని, భవిష్యత్తులో పేదలకు సహాయం, విపత్తుల సమయంలో సేవలందించే కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తామని చైర్మన్ బేతి అశోక్ బాబు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమాల్లో రెడ్ క్రాస్ పాలక మండలి సభ్యులు కుసుమ సత్యనారాయణ, మామిడాల రమేష్ బాబు, తోట సంపత్ కుమార్, పుల్లూరు ప్రవీణ్ కుమార్, పలువురు నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

గాంధీ చూపిన మార్గం అందరికీ ఆదర్శనీయం డీఎంహెచ్ఓ డా. బి. రాజా రెడ్డి

వరంగల్ టౌన్, అక్టోబర్ 02

(వుదయం ప్రతినిధి) :

జాతిపిత మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, స్వచ్ఛత, మానవతా విలువలు ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని వరంగల్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్ఓ) డా. బి. రాజా రెడ్డి అన్నారు. శుక్రవారం మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా వరంగల్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ డా. బి. రాజా రెడ్డి గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... గాంధీజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, ఆయన బోధించిన మహనీయ విలువలను సమాజంలో ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డా. రాజమౌళి, డీఎంహెచ్ఓ కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొని గాంధీజీకి నివాళులర్పించారు.

గాంధీ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన కాంగ్రెస్ నేతలు

హసన్‌పర్తి, అక్టోబర్ 2

(వుదయం ప్రతినిధి):

మహాత్మా గాంధీ 157వ జయంతిని పురస్కరించుకుని హసన్‌పర్తి 66వ డివిజన్‌లో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. హసన్‌పర్తి బస్టాండ్ ఆవరణలోని గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా 66వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు గొరె కిరణ్‌కుమార్ మాట్లాడుతూ... గాంధీజీ ఒక పేరు కాదని, ఒక మార్గదర్శకుడని అన్నారు. సత్యాన్ని ఆయుధంగా, అహింసను మార్గంగా, త్యాగాన్ని జీవితంగా, స్వాతంత్ర్యాన్ని సంకల్పంగా చేసుకున్న మహనీయుడు గాంధీజీ అని పేర్కొన్నారు. సత్యం, అహింస, సమానత్వం కోసం నిలబడటమే గాంధీజీకి అందించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంపత్ యాదవ్, పెద్దమ్మ నరసింహారాములు, పోతరాజు ప్రభాకర్, బిగుళ్ల సురేష్, సాంబయ్య యాదవ్, సతీష్, శీలం రమేష్, పెద్దమ్మ జితేందర్, బొల్లె రంజిత్, రాణి, జన్ను భద్రయ్యతో పాటు వివిధ కుల సంఘాల పెద్దలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

దళితులపై అగ్రవర్ణ పెత్తందార్ల దాడులను అరికట్టాలి

ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రామ్ రామ్ చందర్ మాదిగ.
ఎమ్మెస్ పి మండల అధ్యక్షులు మాడుగుల వీరయ్య మాదిగ.

భూపాలపల్లి అక్టోబర్ 2

(వుదయం ప్రతినిధి):

టేకుమట్ల మండలం కుందన పెల్లి గ్రామానికి చెందిన ఎస్సీ మాదిగలు గత 30 సంవత్సరాలుగా అసైన్డ్ ల్యాండ్ భూములను దున్నుకొని జీవనం సాగిస్తున్నారు దాన్ని జీర్ణించుకోలేని కొంతమంది అగ్రవర్ణాలు ఎస్సీ మాదిగలు దున్నుతున్నటువంటి భూమి పైకి ఎడ్ల నా గండ్లు గట్టి వారు వేసుకున్నటువంటి పంటను నష్టం చేయడం జరిగింది . అంతేకాకుండా వారు ఇదెక్కడి అన్యాయమని అడగగా వారిని కులం పేరుతో దూషిస్తూ వారిపై చేతులతో నెట్టి వేయడం జరిగింది దీనికి కారకులైన అగ్రవర్ణాలను వెంటనే అరెస్టు చేసి ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని ఎంఆర్పిఎస్ పక్షాన డిమాండ్ చేస్తా ఉన్నాం అదేవిధంగా కుందన పెల్లి గ్రామానికి చెందిన అసైన్ ల్యాండ్ భూమి గత కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో దళితులకు ఇచ్చిందని అట్టి భూమిని దళితులకే చెందే విధంగా స్థానిక ఎమ్మార్వో చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ మండల కో శాధికారి మచ్చ పైడి మాదిగ,అరకొండ రాజయ్యప్రారంద రాజు మాడుగుల రాజకొరయ్య, అరకొండ సదయ్య, నక్క స్వరూప, మాడుగుల కొమురమ్మ, మాడుగుల ప్రకాష్, చింతల స్వరూప, మాడుగుల శంకర్, మాడుగుల స్వామి తదితరులు పాల్గొన్నారు.

ముస్మిలో మద్యానికి 'నో'

గాంధీ జయంతి స్ఫూర్తితో గ్రామపంచాయతీ కీలక తీర్మానం.. ఉల్లంఘిస్తే జరిమానాలు

కొత్తగూడ అక్టోబర్ 02

(వుదయం ప్రతినిధి):

గాంధీ జయంతి సందర్భంగా మండలంలోని ముస్మి గ్రామపంచాయతీ పాలకవర్గం మద్యపాన నిషేధంపై కీలక నిర్ణయం తీసుకుంది.గ్రామపంచాయతీ పరిధిలో గుడుంబా తయారీ, మద్యం విక్రయాలు, బెల్ట్‌షాపులు నిర్వహించడం, మద్యం సేవించడాన్ని నిషేధిస్తూ తీర్మానం చేసింది.ఈ సందర్భంగా సర్పంచ్ బానోత్ దేవేందర్ మాట్లాడుతూ.. గుడుంబా తయారీలో చక్కెర, రసాయన పదార్థాలు వినియోగించడం వల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందని అన్నారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు, మద్యానికి అలవాటు పడి తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యపానం వల్ల కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా ఇబ్బందులకు గురవుతున్నాయని తెలిపారు. చిన్న వయసులోనే మద్యానికి బానిసై జీవితాలను చిద్రం చేసుకోవద్దని, ప్రతి ఒక్కరూ ముందుగా తమ ఇంటిని తామే చక్కదిద్దుకుని, గ్రామాన్ని మంచి మార్గంలో నడిపించుకోవాలని సర్పంచ్ సూచించారు.ఆరోగ్యకరమైన, మద్యపాన రహిత సమాజం నిర్మించడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. గ్రామంలో గుడుంబా తయారీ, మద్యం విక్రయాలు లేదా బెల్ట్‌షాపుల నిర్వహణకు సంబంధించిన సమాచారం అందించిన వారికి రూ.2,000 బహుమతి అందించాలని గ్రామపంచాయతీ నిర్ణయించిందన్నారు.మద్యపాన నిషేధాన్ని ఉల్లంఘించిన వారికి వరుసగా జరిమానాలు విధించాలని తీర్మానించారు.10000 జరిమానాతో పాటు మంచినీటి కనెక్షన్ నిలిపివేయాలని, పట్టుబడితే రూ.10,000 జరిమానాతో పాటు విద్యుత్ కనెక్షన్, రేషన్ బియ్యం నిలిపివేయాలని నిర్ణయించారు.
ఈ నిర్ణయాన్ని నేటి నుంచి అమలు చేయాలని ముస్మి గ్రామపంచాయతీ పాలకవర్గం తీర్మానం చేసిందన్నారు.గ్రామ ప్రజలు, యువత, మహిళలు సహకరించి ముస్మిని మద్యపాన రహిత గ్రామంగా తీర్చిదిద్దాలని సర్పంచ్ బానోత్ దేవేందర్ కోరారు.

గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు

హనుమకొండ అర్బన్, అక్టోబర్ 02

(వుదయం ప్రతినిధి) :

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో శుక్రవారం జాతిపిత మహాత్మా గాంధీ, భారత మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి ఇరువురి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గాంధీజీ సత్యం, అహింస, శాంతి మార్గాలను ప్రపంచానికి చాటిచెప్పిన మహోన్నత నాయకుడని అన్నారు. ఆయన ఆశయాలు నేటి యువతకు మార్గదర్శకమని పేర్కొన్నారు. లాల్ బహదూర్ శాస్త్రి నిరాడంబరత, నిజాయితీ, దేశభక్తికి ప్రతీకగా నిలిచారని, దేశ సేవలో ఆయన చూపిన అంకితభావం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. విద్యార్థులు ఇరువురు మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని సూచించారు.
గాంధీ జయంతిని పురస్కరించుకొని విద్యార్థులకు వ్యాసరచన పోటీ నిర్వహించగా, విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి బహుమతులను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎస్.ఎన్. రెహమాన్, డాక్టర్ గిరిప్రసాద్, రాజేంద్రప్రసాద్, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రేగొండలో మండల కేంద్రంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

భూపాలపల్లి అక్టోబర్ 2

(వుదయం ప్రతినిధి):

రేగొండ మండల కేంద్రంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ రేగొండ మండల అధ్యక్షులు పున్నం రవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీ అందించిన సేవలను, అహింసా మార్గంలో ఆయన సాగించిన పోరాటాన్ని నాయకులు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టయ్య, రేగొండ టౌన్ అధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల బిక్షపతి, ముల్కనూరి బిక్షపతి, మైస బిక్షపతి, కొయ్యడ బిక్షపతి, నిమ్మల విజేందర్, మేకల రవికుమార్, కట్టంగూరు మనోహర్ రెడ్డి, ఎడ్ల మల్లారెడ్డి, వానరాశి అంజి, ముద్దమల్ల రవి, నీరటి భద్రయ్య, జున్ను సదయ్య, కోసరి నరేందర్, ఆకుల రఘు, ఎండి ఫారుక్, కొలెపాక ప్రసంగి, సామల సురేందర్, మల్యాల రమేష్, రెంటాల వెంకటస్వామి, పల్నాటి శ్రీనివాస్, బండి శ్రీనివాస్, చిలువేరు సాంబయ్య, మంతెపూరి తిరుపతి, మైస సురేందర్, కొమ్మూరా జు భాస్కర్ తదితర మండల, జిల్లా స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ మరియు ప్రస్తుత ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహాత్మా గాంధీ లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు

చిట్యాల, అక్టోబర్ 02

(వుదయం ప్రతినిధి):

జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మహానీయుల చిత్రపటాలకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దబ్బెట అనిల్ మాట్లాడుతూ, సత్యం, అహింస, శాంతి అనే సిద్ధాంతాలతో స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చి యావత్ దేశాన్ని ఏకతాటిపై నడిపించిన జాతిపిత మహాత్మా గాంధీ, దేశ ఐక్యత, సమగ్రత కోసం కృషి చేసిన మహనీయుడు, నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం దివంగత ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి, వారి జయంతి సందర్భంగా వారు చేసిన త్యాగాలను గుర్తు చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పింగళి జ్యోతి, జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, జిల్లా నాయకులు చిలుకల రాయకోమురు, చిట్యాల టౌన్ అధ్యక్షుడు గంగాధర రవీందర్, సర్పంచ్‌లు కొడారి అశోక్, పర్లపెల్లి రవి, మాజీ ఎంపీటీసీ కట్కూరి పద్మ నరేందర్, ఉపసర్పంచ్ ఘోరం మండల అధ్యక్షుడు ముద్దన నాగరాజు, సీనియర్ నాయకులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, బుర్ర లక్ష్మణ్ గౌడ్, సిరిపురం కుమారస్వామి, కాల్వ లక్ష్మారెడ్డి, ఆరెపెల్లి నర్సింహా రాములు, కొర్రి మైసయ్య, క్యాతం మార్కండేయ, గ్రామ వార్డు సభ్యులు శనిగరపు మొగిలి, తీగల నాగరాజు, ఏకు కిషన్, గుర్రపు నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ శాంతికి అహింస మార్గమే అనుసరణీయం

ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్
మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి కి నివాళి తెలిపిన చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు

తొర్రూరు అక్టోబర్ 2

(వుదయం ప్రతినిధి):

ప్రపంచ శాంతికి గాంధీజీ చూపెట్టిన అహింస శాంతియుత మార్గమే అనుసరణీయమని చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్ వెల్లడించారు శుక్రవారం మహాత్మా గాంధీ 157 జయంతి సందర్భంగా తమ ఆధ్వర్యంలో 25 సంవత్సరాల క్రితం నెలకొల్పిన మహాత్మా గాంధీ విగ్రహానికి సభ్యులతో కలిసి పూలమాలలు వేసి ఘన పుష్పాంజలి తెలిపారు అనంతరం మాట్లాడుతూ స్వాతంత్ర సమర పోరాటంలో జరిగిన యుద్ధాలలో భారతీయులు ఎంతోమంది అసువులు బాసారని,,
ఇలాగే పోరాటాలు, కొట్లాటలతో దేనిని సాధించలేమని ఆలోచించి మహాత్మాగాంధీ శాంతియుత స్థాపన తోనే మార్గంలో పయనిస్తేనే స్వాతంత్రం సిద్ధిస్తుందని అనాటి నాయకులతో కలిసి ఎన్నో ఉద్యమాలు చేపట్టారని ఉప్పు సత్యాగ్రహం , విదేశీ వస్తు బహిష్కరణ తదితర శాంతియుత నిరసనలతో బ్రిటిష్ పాలకులు దిగివచ్చి స్వాతంత్రాన్ని ప్రకటించారని ,స్వాతంత్ర లభించడానికి గాంధీజీ చేపట్టిన శాంతియుత మార్గమే ప్రపంచానికి ఎలుగెత్తి చాటిందని ప్రస్తుతం కొన్ని దేశాల మధ్య జరుగుతున్న యుద్ధ వాతావరణంలో కూడా శాంతియుతంగానే సమస్యలు పరిష్కారం అవుతాయని చెప్పారు అదేవిధంగా లాల్ బహదూర్ శాస్త్రి దేశ ప్రధానిగా దేశానికి తన పాలనలో ఎన్నో సంస్కరణలు చేపట్టారని ప్రత్యేక ముద్రగ పరిపాలన చేశాడని ఆయనకు కూడా పుష్పాంజలి తెలియజేస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షులు పంజాల ఉపేందర్, ఉపాధ్యక్షులు చలువది సత్యనారాయణ పెరిమాళ్ళ చక్రపాణి ,ప్రధాన కార్యదర్శి కోశాధికారి తల్లాడ హిరాధర్ చిదురాల శ్రీనివాస్ మచ్చ లక్ష్మయ్య, ప్రతాపని వెంకటేశ్వర్లు, ఇమ్మడి రాంబాబు మిగతా కార్యవర్గం చిదురాల రవి రేగురి శ్రీనివాస్, మిన్న కంటి శ్రీనివాస్,ఆర్గనైజింగ్ సెక్రటరీ వనమాల జయప్రకాష్ తాటికొండ శ్రీనివాస్, భాస్కర్, కిరాణం మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు దొడ్డ రఘు ప్రధాన కార్యదర్శి తమ్మెర రమేష్, బిజ్జాల ప్రసాద్, మా శెట్టి రమేష్, మచ్చ సోమయ్య ,రమేష్ జర్నలిస్టులు అమీర్, పూర్ణచందర్,రాజేందర్,కిషన్ చారి, జగదీశ్వర్, తదితరులు పాల్గొన్నారు.
ఎంపీపీఎస్ పాఠశాలలో ఉన్న గాంధీజీ విగ్రహానికి వాసవి క్లబ్ అధ్యక్షులు చిదురాల రవి సిల్వర్ స్టార్ క్లబ్బు సరస్వతి క్లబ్ ఆధ్వర్యంలో గాంధీజీ విగ్రహానికి పుష్పమాలలు వేసి ఘనపు ష్పాంజలి ఘటించారు .గాంధీజీ విగ్రహానికి అభ్యాస్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ అధినేత నరేష్ రెడ్డి తో పాటు పాఠశాల విద్యార్థినిలు పూలమాలలు వేసి నివాళులర్పించారు

భూగర్భ జలాలను కాపాడుట ప్రతి ఒక్కరి బాధ్యత

ప్రతి ఇంటికి ఇంకుడు గుంత నిర్మాణం చేసుకోవాలి.
వికసిత్ గ్రామపంచాయతీ గ్రామసభలు.
సర్పంచ్ల ఫోరం మండల ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్.

ఖానాపురం, సెప్టెంబర్ 2

(వుదయం ప్రతినిధి):

ప్రస్తుత పరిస్థితిలో ఎల్ నినో ప్రభావంతో ప్రతి ఇంటికి ఇంకుడు గుంతను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వికసిత్ గ్రామపంచాయతీ గ్రామసభలు ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా మండల అభివృద్ధి అధికారి వనపర్తి అద్వైత పాల్గొని మాట్లాడుతూ మండలంలోని 21 గ్రామపంచాయతీల పరిధిలోని ప్రభుత్వ ఆదేశాలనుసారం వికసిత్ గ్రామ సభలు ఏర్పాటు చేశారని తెలుపుతూ, మండలంలోని 21 గ్రామ పంచాయతీల పరిధిలోని ప్రజలు ఎల్ నినో ప్రభావం వల్ల భూగర్భ జలాలను కాపాడే విధంగా ప్రతి ఇంటికి ఇంకుడు గుంతను నిర్మాణం చేసుకోవాలని తెలిపారు. మండల కేంద్రంలో పాటు మండలంలోని 21 గ్రామ పంచాయతీల పరిధిలోని వికసిత్ గ్రామసభలు ఆయా గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో గ్రామ సభలు ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో తెలుపుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వీబీపీజీరామ్ జీ పథకంలో ప్రతి వ్యక్తి తన ఇంటి వద్ద ఇంకుడు గుంతను నిర్మించుకొని భూగర్భ జలాలను పెంపొందించాలని మండల ప్రజలకు ఎంపీడీవో తెలిపారు. బాల్య వివాహ రైత గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దాలని గ్రామ ప్రజలకు ఎంపీడీవో సర్పంచ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో షేర్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిదులు పాలొన్నారు.

గాంధీ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన కాంగ్రెస్ నేతలు

ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

హనుమకొండ సిటీ, అక్టోబర్ 02

(వుదయం ప్రతినిధి) :

హనుమకొండలోని పింగిళి ప్రభుత్వ మహిళా (స్వయం ప్రతిపత్తి) కళాశాలలో ఎన్ఎస్ఎస్, ఎన్సీసీ, మైభారత్ సంయుక్త ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్

ఘనంగా గాంధీ జయంతి

తెలకపల్లి అక్టోబర్ 2 (వుదయం ప్రతినిధి):
మండల కేంద్రంలోని సిద్ధార్థ విద్యాలయంలో గాంధీ జయంతి వేడుకలను విద్యార్థులు, ఉపాధ్యాయులు శుక్రవారం ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. శాంతి అహింసతో స్వాతంత్ర్య ఉద్యమాన్ని నడిపిన మహాత్మా గాంధీ అడుగుజాడల్లో నడాల్సిన అవసరం ఎంతైనా ఉందని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

కల్వకుర్తిలో ఘనంగా గాంధీ విగ్రహావిష్కరణ

- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆవిష్కరణ, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

కల్వకుర్తి, అక్టోబరు 2 (వుదయం ప్రతినిధి):
కల్వకుర్తి మున్సిపాలిటీ ఆవరణలో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహ ఆవిష్కరణ వేదుక శుక్రవారం ఘనంగా జరిగింది.జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం పట్టణంలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, బాలాజీ సింగ్, మున్సిపల్ చైర్మన్ రత్నమాల, షానవాజ్ ఖాన్, మున్సిపల్ కౌన్సిలర్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి, మండల అధ్యక్షుడు బాల్ రెడ్డి, పుస్తకాల రాహుల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సత్యం,అహింసా మార్గంలో నడవాలిసర్పంచ్:షహజద్ బీ

ఝరాసంగం ,అక్టోబర్-2 (వుదయం ప్రతినిధి)
ఝరాసంగం మండలంలోని, గంగాపూర్, కొల్లూర్,వనంపల్లి, కప్పాడ్.గ్రామాలలోని పంచాయతీ కార్యాలయాల్లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు మరియు 'గ్రామ సభలు' జరిగాయి. గంగాపూర్ గ్రామంలోసర్పంచ్,& పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో,మన"జాతి పితా మహాత్మగాంధీ" జయంతి కార్యక్రమం ప్రారంభించి,మొదటగా గాంధీజీ చిత్రపటానికి పూజ చేసి ,పూలమాలవేసి "గ్రామ సభ"ను ప్రారంభించడం జరిగింది.యువ నాయకుడు ఇమ్రాన్ పటేల్ మాట్లాడుతూ గాంధీజీ గారు,దేశ స్వాతంత్రం కోసం సత్యం, అహింసా మార్గాలను ఎన్నుకున్నారు,మనం కూడ సత్యం,అహింసా మార్గాలను ఆచరించడమే నిజమైన దేశభక్తి అని చెప్పడం జరిగింది.అలాగే గ్రామ సభలో నీటి సమస్య,ఉపాధి హామీని "విబిజీ రామ్జీ గా మార్చారు అనే అంశం,పంచాయతీ అభివృద్ధి పనుల గురించి మాట్లాడటం జరిగింది.ఈ కార్యక్రమం లో,సర్పంచ్:షహజద్ బీ,& పంచాయతీ సెక్రటరీసయ్యద్ అబ్దుల్ గౌస్,యువ నాయకుడు ఇమ్రాన్ పటేల్,ఉపసర్పంచ్ సుజాతయాదయ్య,మాజీ సర్పంచ్ ఉమేష్,అంగన్వాడీ టీచర్: పెంటమ్మ, ఆశావర్కర్ సుజాత,మాలన్ బీనభి పటేల్, సంజీవ్ పాటిల్ ,జ్ఞానోభా పాటిల్,బాబుపాటిల్, యాదయ్య (వి.వి),రమేష్,మోహన్,మరి యుగ్రామప్రజలు,తదితరులు,పాల్గొన్నారు.

ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

మరియు గ్రామ సభ

న్యాల్కల్ అక్టోబర్-2 (వుదయం ప్రతి నిధి)
న్యాల్కల్ మండలంలోని టేకుర్ గ్రామంలో సర్పంచ్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతితో పాటు గ్రామ సభ నిర్వహించడం జరిగింది.మొదటగా గాంధీజీ చిత్రానికి పూలమాలవేసి గ్రామ సభ ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమం లో,ఎల్నినో ప్రభావంతో ఏర్పడిన నీటి సమస్య,గురించి, మరియు ఎవరి ఇంటి వద్ద వారి ఇంకుడు గుంతలులలో నీటిని వాడుకోవాలి.నీటి కొరత తీరడానికి మినీ వాటర్ ట్యాంకులు నిర్మించుదామని చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్:సంగీతనాగేష్, పంచాయతీ కార్యదర్శి రజిని,
ఆశావర్కర్ లక్ష్మి,బక్కయ్య స్వామి ,నభి, అంజయ్య, పెద్దపులి.అశోక్, చిన్న,మక్ సూద్ ద్,రజినీకాంత్,అమిద్, జీవన్,ఉస్సేన్ సాబ్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మి పథకానికి 12 ఏళ్లు

- కేసీఆర్ చిత్రపటానికి మహిళల పాలాభిషేకం

నాగర్ కర్నూల్, అక్టోబరు 2 (వుదయం బ్యూరో):
పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు బాసటగా నిలిచిన 'కళ్యాణ లక్ష్మి' పథకానికి 12 ఏళ్లు పూర్తయిన సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ మహిళా నాయకురాళ్లు కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు.ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, కళ్యాణ లక్ష్మి పథక రూపకర్త కేసీఆర్ చిత్రపటానికి మహిళలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ.. ప్రతి ఆడబిడ్డ పెళ్లికి మేనమామలా అండగా నిలిచిన అపూర్వ పథకం కళ్యాణ లక్ష్మి అని, కళ్యాణ లక్ష్మితోనే తమ బిడ్డల పెళ్లిళ్లు జరిగాయని తెలిపారు.

ఎవరూ అడగకుండానే, దరఖాస్తు పెట్టకుండానే పేద ప్రజల గురించి ఆలోచించి కళ్యాణ లక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టి దాదాపు 12 లక్షల పెళ్లిళ్లకు సహాయం చేసిన గొప్ప మనసున్న వ్యక్తి కేసీఆర్ అని కొనియాడారు. దేశంలోనే ఆడబిడ్డల పెళ్లిళ్ల కోసం ఇలాంటి పథకం తీసుకొచ్చిన ఏకైక నాయకుడు కేసీఆర్ అని, ఆయనకు జీవితాంతం కృతజ్ఞులుగా ఉంటామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పి మోసం చేసిందని, ఉన్న కళ్యాణ లక్ష్మి కూడా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో పెళ్లయిన నెలకే కళ్యాణ లక్ష్మి వచ్చేదని, నేడు రేవంత్ పాలనలో పెళ్లయి పిల్లలు పుట్టినా చెక్కు రావడం లేదని, మళ్లీ కేసీఆర్ వస్తేనే ఆడ పిల్లల పెళ్లిళ్లకు కళ్యాణ లక్ష్మి అందుతుందని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ కౌన్సిలర్లు కవిత, జయలక్ష్మి, మాజీ మున్సిపల్ చైర్మన్ కల్పన,
మహిళా సర్పంచులు శ్రీలత, పుష్పలత, ఉషారాణి, శ్రీదేవి, మాజీ కౌన్సిలర్ విజయమ్మ, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భార్య పదవిలో భర్త పెత్తనం

- ప్రత్యేక గ్రామసభకు హాజరుకాని మహిళ సర్పంచ్.
- అధికారిక కార్యక్రమాల్లో భర్తే అన్నీ తానై వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు.

దౌల్తాబాద్ అక్టోబర్ 02(వుదయం) :
మహిళలకు రాజకీయాల్లో సమాన అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో రాజ్యాంగబద్ధంగా కల్పించిన మహిళా రిజర్వేషన్ ఉన్నప్పటికీ కొందరు గ్రామాల్లో దాని స్ఫూర్తి అమలు కావడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. దౌల్తాబాద్ మండలం ఇందుప్రియాల్ గ్రామంలో మహిళా సర్పంచ్ వీరమ్మ స్వాతి పదవిలో ఉన్నప్పటికీ అధికారిక కార్యక్రమాల్లో ఆమె స్థానంలో భర్త స్వామి పెత్తనం చెలాయిస్తున్నారనే ఆరోపణలు గ్రామస్థుల నుంచి వ్యక్తమవుతున్నాయి.గాంధీ జయంతి సందర్భంగా గురువారం నిర్వహించిన ప్రత్యేక గ్రామ సభకు మహిళా సర్పంచ్ స్వాతి హాజరుకాకపోవడం చర్చనీయాంశంగా మారింది. గ్రామంలో నిర్వహించే పలు అధికారిక కార్యక్రమాల్లోనూ సర్పంచ్ స్వాతి కంటే ఆమె భర్త స్వామే ముందుండి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని గ్రామస్థులు పేర్కొంటున్నారు. సర్పంచ్‌గా ఎన్నికైన తొమ్మిది నెలల కాలంలో అధికారిక కార్యక్రమాలకు ఆమె రెండు, మూడు సార్లు మాత్రమే హాజరయ్యారని ఆరోపిస్తున్నారు.ఉప సర్పంచ్‌తో కలిసి సర్పంచ్ భర్త స్వామి అధికారిక కార్యక్రమాలను నిర్వహించడం, నిర్ణయాల్లో జోక్యం చేసుకోవడం పట్ల గ్రామస్థులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.ప్రజలు ఎన్నుకున్న పదవికి సంబంధించిన అధికారాలు ఎన్నికైన సర్పంచ్ ద్వారా మాత్రమే వినియోగించాల్సి ఉండగా, భర్త పెత్తనం కొనసాగడం అధికార దుర్వినియోగానికి దారితీస్తోందని వారు అంటున్నారు.మహిళలు గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయి వరకు పాలనలో భాగస్వాములు కావాలనే లక్ష్యంతో మహిళా రిజర్వేషన్ అమలు చేస్తున్నప్పటికీ, ఇందుప్రియాల్‌లో పరిస్థితి అందుకు విరుద్ధంగా ఉందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మహిళా ప్రజాప్రతినిధులు స్వయంగా పరిపాలనా బాధ్యతలు నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

బీసీ జనగణనపై కేంద్రం వెనుకడుగు ఎందుకు

- బీసీల జనాభా లెక్కలు తీయాల్సిందే రాజ్యాంగబద్ధమైన వాటా దక్కాలి
- జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్

వెల్దండ అక్టోబర్ 2 (వు దయం)
దేశవ్యాప్తంగా బీసీల జనాభా లెక్కలు చేపట్టాలని దశాబ్దాలుగా పోరాటం చేస్తున్నామని జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం బీసీ కులాల లెక్కలు తీస్తామని ప్రకటించి, జనగణన ప్రక్రియ ప్రారంభమైనప్పటికీ బీసీల జనాభా లెక్కలు తీసేందుకు వెనుకడుగు వేయడం బాధాకరమనీ పేర్కొన్నారుమండల కేంద్రంలోని డాక్టర్ బీహార్ అంబేద్కర్ విగ్రహానికి జాజుల శ్రీనివాస్ గౌడ్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం కార్యనిర్వాహక అధ్యక్షుడు కొనకచర్ల శ్రీనివాస్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ.. దేశంలో బీసీలకు జరుగుతున్న అన్యాయం మరే వర్గానికి జరగడం లేదన్నారు. బీసీల జనాభా ఎంత ఉందో అధికారికంగా లెక్కిస్తేనే జనాభా ప్రాతిపదికన తమకు రాజ్యాంగబద్ధమైన వాటా దక్కుతుందని తెలిపారు.స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి బీసీల పరిస్థితి 'ఎక్కడ వేసిన గొంగడి అక్కడే' అన్న చందంగా ఉందని, జనాభాకు అనుగుణంగా అన్ని రంగాల్లో వాటా దక్కకపోవడంతో అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో బీసీ జనగణన చేపట్టిన విధంగానే దేశవ్యాప్తంగా బీసీ కులాల సమగ్ర లెక్కలు చేపట్టాలని డిమాండ్ చేశారు. బీసీల జనాభా లెక్కలు తీయకపోవడం వల్ల తమ జనాభా ఎంత ఉందో స్పష్టంగా తెలియడం లేదని, లెక్కలు తేలితే జనాభా ప్రాతిపదికన తమ వాటా కోసం హక్కుగా డిమాండ్ చేయవచ్చని ఈ కార్యక్రమంలో యువజన సంఘం ఉపాధ్యక్షుడు గూడూరు భాస్కర్, రాష్ట్ర కార్యదర్శి రాజు, జేపీసీ చైర్మన్ సదానందం గౌడ్, జంగయ్య, కూన స్మైలాబ్, మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్, ప్రసాద్, నరసింహ, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య అనుసంధానకర్తలు గ్రామ పాలనాధికారులే

- గ్రామ పాలనాధికారుల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తాను!
- ఆయా డిమాండ్లు పరిష్కారమయ్యేలా మా వంతుగా కృషి చేస్తాం
- జీపీవోల ప్రథమ మహాసభలో నిర్మలా జగ్గారెడ్డి

సంగారెడ్డి వుదయం
ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య అనుసంధానకర్తలు గ్రామ పాలనాధికారులేనని డీసీసీ మాజీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి అన్నారు. ప్రభుత్వం చేసే మంచి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో వారిదే కీలక పాత్ర అని ఆమె వివరించారు. గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ తెలంగాణ, సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం సంగారెడ్డి పట్టణంలో నిర్వహించిన ప్రథమ మహాసభకు డీసీసీ మాజీ అధ్యక్షురాలు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇష్టారాజ్యంగా వ్యవహరించి వీఆర్వో వ్యవస్థను నాశనం చేసిందన్నారు. వాళ్లు చేసే భూ అక్రమాలు వెలుగులోకి రావద్దని ఉద్దేశంతోనే వీఆర్వో వ్యవస్థను తొలగించారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టగానే, తిరిగి వారి సేవలను వినియోగించుకునేలా గ్రామ పాలనాధికారులుగా నియమించారని ఆమె గుర్తు చేశారు. రానున్న రోజుల్లోనూ వారిని మరింత ప్రోత్సహించేలా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు కొన్ని డిమాండ్లను నిర్మలా జగ్గారెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. తప్పకుండా ఈ డిమాండ్లను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళతానని ఆమె హామీ ఇచ్చారు. వాటి పరిష్కారం కోసం తనవంతుగా కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో జీపీవోల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు మల్లారం అర్జున్, విజయ్, రాష్ట్ర కార్యదర్శి దాసరి వీరన్న, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఎం. చిరంజీవి, ఆర్గనైజింగ్ సెక్రటరీ పృథ్వి రాజ్, జిపివో ల సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, సహాయ కార్యదర్శి సుజాత, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కూన సంతోష్ , మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ హఫీజ్, టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కిరణ్ గౌడ్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఉత్తమ టీచర్ ఎడ్యుకేటర్ అవార్డు అందుకున్న సురేఖ రెడ్డి

నాగర్ కర్నూల్ రూరల్, అక్టోబరు 2 (వుదయం ప్రతినిధి):
జిల్లా కేంద్రంలోని మోడరన్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ సీనియర్ అధ్యాపకురాలు సి.సురేఖ రెడ్డి రాష్ట్రస్థాయి ఉత్తమ టీచర్ ఎడ్యుకేటర్ అవార్డు2026 అందుకున్నారు.హైదరాబాద్‌లోని రవీంద్రభారతి ఆడిటోరియంలో టీచర్‌ప్లస్ ఈలెర్నింగ్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'గురు వందనం' కార్యక్రమంలో ఆమెకు ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు.
ఉపాధ్యాయ విద్యారంగంలో అంకిత భావంతో అందిస్తున్న సేవలు, విద్యాపరమైన కృషి, వృత్తిపరమైన నైపుణ్యానికి గుర్తింపుగా ఈ అవార్డుకు ఎంపిక చేశారు.ఈ సందర్భంగా సురేఖ రెడ్డి మాట్లాడుతూ ఈ గౌరవం తన బాధ్యతను మరింత పెంచిందని, అవార్డును విద్యార్థులు, సహచర అధ్యాపకులు, కళాశాల యాజమాన్యానికి అంకితం చేస్తున్నట్లు తెలిపారు.అవార్డు అందుకున్న సురేఖ రెడ్డిని మోడరన్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ అధ్యక్షుడు విశ్వప్రసాద్, డైరెక్టర్ డాక్టర్ పుల్లారెడ్డి, రెడ్డి సేవా సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఇంద్ర సేనా రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి, పాలమూరు యూనివర్సిటీ విద్యా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆదేర్ల కరుణాకర్ రెడ్డితో పాటు పలువురు అధ్యాపకులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు అభినందించారు.

మండల కేంద్రంలో పుల్లుగా కల్లు విక్రయాలు

గాంధీ జయంతి నాడే నిబంధనలకు తూట్లు

బిజినేపల్లి, అక్టోబరు 2 (వుదయం ప్రతినిధి):
మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలు, జనవాసాల్లో గాంధీ జయంతి వేడుకలు నిర్వహిస్తుండగానే కల్లు విక్రయాలు పుల్లుగా సాగుతున్నాయి.
బిజినేపల్లి గ్రామంలోని రెండవ కల్లు దుకాణంలో కల్లు విక్రయాలు జోరుగా జరుగుతుండగా, మొదటి దుకాణంలో రహస్యంగా విక్రయాలు జరుగుతున్నాయి.గాంధీ జయంతి వేడుకల వేళ కల్లు, మద్యం, మాంసం, ఇతర మాదక ద్రవ్యాల క్రయవిక్రయాలు నిలిపివేయాల్సి ఉండగా,మండల కేంద్రంలోనే జోరుగా కల్లు విక్రయాలు జరగడం వెనుక ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారుల పాత్ర ఉందా అని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక కల్లు వ్యాపారికి, ఎక్సైజ్ శాఖలో ఒక ఉన్నతాధికారికి సన్నిహిత సంబంధం ఉందని, అందువల్లనే మండల కేంద్రంలో పుల్లుగా కల్లు విక్రయం జరుగుతోందని పలువురు చర్చించుకుంటున్నారు.

జర్నలిస్టుల రక్షణకు... కదం తొక్కిన కలం కవాతు

- సమస్యల పరిష్కారం కోరుతూ గాంధీ విగ్రహానికి వినతిపత్రం

నాగర్ కర్నూల్, అక్టోబరు 2 (వుదయం ప్రతినిధి):
జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని, విధి నిర్వహణలో రక్షణ కల్పించాలని కోరుతూ TUWJ IJU ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలో జర్నలిస్టులు ర్యాలీ నిర్వహించారు.
బస్టాండ్ కూడలి నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ కొనసాగింది. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం గాంధీ పార్క్ వరకు ర్యాలీ నిర్వహించారు.గాంధీ విగ్రహానికి పూలమాల వేసి జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోరుతూ వినతిపత్రం సమర్పించారు. జర్నలిస్టులపై దాడులు, అవమానాలను అరికట్టడంతో పాటు ప్రత్యేక రక్షణ చట్టాన్ని పటిష్టం చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. పత్రికా స్వేచ్ఛ, జర్నలిస్టుల హక్కులను కాపాడాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు.జర్నలిస్టులకు హెల్త్ కార్డులు, అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, ఉద్యోగ భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అక్రిడిటేషన్, బస్సు పాసులను పూర్తిస్థాయిలో మంజూరు చేయాలని, కనీస వసతులు కల్పించాలని కోరారు. ప్రత్యేక మీడియా కమిషన్ ఏర్పాటు చేసి జర్నలిస్టుల సంక్షేమం, కుటుంబ భద్రతకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో TUWJ IJU రాష్ట్ర నాయకుడు వెంకటేశ్వరరావు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి.విజయకుమార్, సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అహింసా మార్గమే మాకు ఆదర్శం: అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు

- పోలీస్ కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

నాగర్‌కర్నూల్, అక్టోబరు 2 (వుదయం ప్రతినిధి):
జిల్లా పోలీస్ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ 157వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.జిల్లా అదనపు ఎస్పీ ఎన్.వెంకటేశ్వర్లు గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు
.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ చూపిన అహింస, సత్యం, శాంతి మార్గాలు నేటి సమాజానికి, పోలీసు వ్యవస్థకు మార్గదర్శకమని అన్నారు. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ జీవితంలో అలవరచుకోవాలని, సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజాసేవకు నిబద్ధతతో కృషి చేయడమే గాంధీజీకి ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.కార్యక్రమంలో రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ జగన్, ఎస్ఐలు రమేష్, శ్రీనివాస్, ఆర్ఎస్ఐలు ప్రశాంత్, గౌస్ పాషా, శివాజీ తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఉత్తమ టీచర్ ఎడ్యుకేటర్ అవార్డులు

మహబూబ్‌నగర్ జిల్లా
02అక్టోబర్(వుదయం బ్యూరో)
టీచర్‌ప్లస్ ఈలెర్నింగ్ అకాడమీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని రవీంద్రభారతి ఆడిటోరియంలో శుక్రవారం నిర్వహించిన 'గురు వందనం - స్టేట్ బెస్ట్ టీచర్ ఎడ్యుకేటర్ అవార్డ్స్ - 2026' కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో విద్యాసంస్థలకు చెందిన పలువురు ప్రముఖ అధ్యాపకులు రాష్ట్రస్థాయి ఉత్తమ టీచర్ ఎడ్యుకేటర్ అవార్డులను అందుకున్నారు. ఉపాధ్యాయ విద్యారంగంలో వీరు అందిస్తున్న అంకితభావంతో కూడిన సేవలు, విద్యాపరమైన కృషి, వృత్తిపరమైన నైపుణ్యానికి గుర్తింపుగా ఈ అవార్డును ప్రదానం చేశారు.ఈ సందర్భంగా పాలమూరు యూనివర్సిటీ విద్యా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆదేర్ల కరుణాకర్ రెడ్డి అవార్డు గ్రహీతలను ప్రత్యేకంగా అభినందించారు. ఉపాధ్యాయ విద్యారంగంలో వీరు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని, ఇలాంటి పురస్కారాలు అధ్యాపకుల్లో మరింత బాధ్యతను, నిబద్ధతను పెంపొందించడంతో పాటు భావి ఉపాధ్యాయులకు స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. సురేష్, నలంద కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ రఘు రామ్ శర్మ, శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి కళాశాల ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ డాక్టర్ మహమ్మద్, ఆదర్శ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ సీనియర్ అధ్యాపకులు డీజే రాజు, మోడ్రన్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ సీనియర్ అధ్యాపకురాలు సి సురేఖ తదితరులు అవార్డులు అందుకున్నారు. పాలమూరు యూనివర్సిటీ ఎడ్యుకేషన్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్‌పర్సన్ డాక్టర్ డి. సునీత, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ లలిత పాల్గొన్నారు. గౌరవ అతిథిగా ప్రొఫెసర్ వి. సుధాకర్, ప్రత్యేక అతిథిగా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ప్లానింగ్ అండ్ అడ్మినిస్ట్రేషన్ (NIEPA), న్యూఢిల్లీ ప్రొఫెసర్ పి. శంకర్, విశిష్ట అతిథిగా ప్రొఫెసర్ ఘంటా చంద్రశేఖర్ హాజరయ్యారు. టీచర్‌ప్లస్ ఈలెర్నింగ్ అకాడమీ వ్యవస్థాపకులు డాక్టర్ పి. వేదప్రకాష్ కార్యక్రమాన్ని నిర్వహించారు అవార్డులు అందుకున్న అధ్యాపకులను వారి కుటుంబ సభ్యులు, సహచర అధ్యాపకులు, శ్రేయోభిలాషులు అభినందించారు. ఈ కార్యక్రమానికి PACE-ఇండియా తెలంగాణ, తెలంగాణ బి.ఎడ్. లెక్చరర్స్ అసోసియేషన్, తెలంగాణ ప్రైవేట్ బి.ఎడ్. కాలేజ్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్, వైపిఆర్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ సహకారం అందించాయి.

కుల వివక్షకు వ్యతిరేకంగా ఉద్యమాలను ఉధృతం చేస్తాం

- **సంక్షేమ హాస్టళ్లకు నిధులు కేటాయించాలి - కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న డిమాండ్**

నాగర్‌కర్నూల్, అక్టోబరు 2 (వుదయం ప్రతినిధి):

కుల వివక్షకు వ్యతిరేకంగా, దళితులు, గిరిజనులు, పేదల హక్కుల సాధన కోసం జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న తెలిపారు.జిల్లా కేంద్రంలోని ఎస్సీ కాంప్లెక్స్ వద్ద కెవిపిఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఉపాధ్యక్షులు గుంపుల అశోక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న జెండాను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1998 అక్టోబరు 2న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కెవిపిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పాదయాత్రల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో కొనసాగుతున్న 62 రకాల కుల వివక్ష రూపాలు వెలుగులోకి వచ్చాయని తెలిపారు. ఈ ఉద్యమాల ఫలితంగా అసెంబ్లీలో చర్చ జరిగి 106 ప్రభుత్వ ఉత్తర్వులు వెలువడ్డాయని పేర్కొన్నారు.

నేటికీ కులం పేరుతో దూషణలు, దాడులు, హత్యలు, కులాంతర వివాహాలపై దాడులు కొనసాగడం ఆందోళనకరమన్నారు. సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి, మెస్ ఛార్జీలు పెంచడంతో పాటు నాణ్యమైన భోజనం, దుస్తులు, తాగునీరు, కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

రాజ్యాంగాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అందించిన రాజ్యాంగ ఫలాలు దళితులు, గిరిజనులకు పూర్తిస్థాయిలో అందడం లేదని అన్నారు.

కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వి.పర్వతాలు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు, కోశాధికారి పొదిలి రామయ్య, కెవిపిఎస్ నాయకులు కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎనుపోతుల కాశన్న, అంతటి శంకర్, మహేష్, వెంకటస్వామి, బోనాసి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ చిన్నారుల ఆరోగ్యకర ఎదుగుదలకు
'తొలిముద్ద' దోహదం

- **కల్వకుర్తిలో కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, ఎమ్మెల్యే కసిరెడ్డి, ఎంపీ మల్లు రవి**

కల్వకుర్తి, అక్టోబరు 2 (వుదయం ప్రతినిధి):

చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నివారించి, వారి ఆరోగ్యకరమైన ఎదుగుదలకు తోడ్పడే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'తొలిముద్ద' కార్యక్రమాన్ని కల్వకుర్తి పట్టణంలోని 7వ వార్డు హరిజనవాడ కాలనీలోని 2వ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం ప్రారంభించారు.నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ బృంగి రత్నమాల, డీఆర్వో పాండుతో కలిసి ఎంపీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.తొలిరోజు అంగన్‌వాడీ చిన్నారులకు కిచిడీ, ఉప్మా, ఉడకబెట్టిన గుడ్లను అందించారు. చిన్నారులకు రుచికరమైన, పోషక విలువలు కలిగిన ఆహారం అందించడం ద్వారా వారి శారీరక, మానసిక వికాసానికి అవసరమైన పోషకాలను అందించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు.ఎంపీ డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ.. చిన్నారుల పోషణ అనేది భవిష్యత్ తరాల ఆరోగ్యంతో ముడిపడి ఉన్న అంశమని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు పౌష్టికాహారం అందించడంతో పాటు, వారి ఎదుగుదలను నిరంతరం పర్యవేక్షించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో అంగన్‌వాడీల నుంచి ఇంటర్మీడియట్ విద్యార్థుల వరకు అల్పాహారంతో పాటు మధ్యాహ్న భోజన కార్యక్రమాలను అమలు చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు.

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ.. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు కార్యక్రమం పూర్తి ప్రయోజనం అందేలా స్థానికంగా సహకారం అందిస్తామని తెలిపారు. చిన్నారుల ఆరోగ్యం, పరిశుభ్రత, పోషకాహారంపై తల్లిదండ్రుల్లో అవగాహన పెంచాలని అన్నారు.

జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ మాట్లాడుతూ.. 'తొలిముద్ద' కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు అందించే ఆహార నాణ్యత, పరిమాణం, మెనూ అమలుపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని అంగన్‌వాడీల్లో పటిష్టంగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, సిబ్బంది, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

కళాశాల హాస్టళ్లకు పక్కా భవనాలు నిర్మించాలి: ఏబీవీపీ

నాగర్ కర్నూల్, అక్టోబరు 2 (వుదయం ప్రతినిధి):

జిల్లా కేంద్రంలోని కళాశాలలకు సంబంధించిన బీసీ, ఎస్సీ సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో పక్కా భవనాలు నిర్మించాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంగనమోని బంగారు బాబు డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలో ఇంటర్మీడియట్, డిగ్రీ చదువుతున్న విద్యార్థులు బీసీ, ఎస్సీ హాస్టళ్లలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పక్కా భవనాలు లేక, వాష్‌రూమ్‌లు లేక, గట్టిగా వాన పడితే హాస్టల్‌లోకి నీళ్లు వస్తున్నాయని, సరైన మౌలిక వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

మహిళా బీసీ హాస్టల్‌లో కూడా పక్కా భవనం లేక వర్షం పడితే విద్యుత్ లేక పోవడంతో నిద్రపోలేని పరిస్థితి ఉందని, వర్షపు నీరు రూమ్‌లోకి వస్తోందని, వాష్‌రూమ్‌లు సరిగా లేవని పేర్కొన్నారు. తక్షణమే సమస్యలు పరిష్కరించి పక్కా భవనాలు ఏర్పాటు చేయాలని, లేనియెడల ఏబీవీపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

సోలార్.. ఉచిత విద్యుత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నాగర్ కర్నూల్ రూరల్, అక్టోబరు 2 (వుదయం ప్రతినిధి):

ప్రధానమంత్రి సూర్య ఘర్‌ముఫ్త్ బిజ్లీ యోజన (PMSG: MBY) పథకంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు నాగర్ కర్నూల్‌లో అక్టోబరు 2 నుంచి 4వ తేదీ వరకు 'సేవా సేతు క్యాంపు' నిర్వహించనున్నట్లు TGSPDCL అధికారులు తెలిపారు.గృహ విద్యుత్ వినియోగదారులు రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసుకుని ప్రభుత్వ సబ్సిడీ పొందేందుకు ఈ కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించనున్నారు. దరఖాస్తు విధానం, బ్యాంకు రుణాలు, నెట్ మీటరింగ్ తదితర అంశాలపై అధికారులు వివరించనున్నారు. అర్హత కలిగిన వినియోగదారులు నాగర్ కర్నూల్ డివిజన్ పరిధిలోని సేవా సేతు క్యాంపును సద్వినియోగం చేసుకుని PMSG పథకం ద్వారా లబ్ధి పొందాలని డివిజనల్ ఇంజినీర్ విజ్ఞప్తి చేశారు.

జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- **అర్హులైన ప్రతి జర్నలిస్టుకు హెల్త్‌కార్డులు, రైలు పాసులు, ఇంటి స్థలాలు, అక్రిడిటేషన్ కార్డులు అందించాలి**
- **గన్‌పార్క్ వద్ద TUWJ నిరసన.. డిమాండ్ చేసిన IJU మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, డి. అమర్**

తాండూర్, అక్టోబర్ 2 (వుదయం ప్రతినిధి):)

జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని IJU మాజీ అధ్యక్షులు కె. శ్రీనివాస్ రెడ్డి, డి. అమర్ డిమాండ్ చేశారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని IJU పిలుపు మేరకు TUWJ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని రాష్ట్ర అసెంబ్లీ ఎదురుగా గన్‌పార్క్ వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో వారు మాట్లాడారు.అర్హులైన ప్రతి జర్నలిస్టుకు వెంటనే హెల్త్‌కార్డులు, రైల్వే పాసులు, ఇంటి స్థలాలు, అక్రిడిటేషన్ కార్డులు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టులు ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు.

ప్రతి రిపోర్టర్‌కు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించి, అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు చేపట్టాలని కోరారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాటం కొనసాగిస్తామని వారు తెలిపారు.ఈ నిరసన కార్యక్రమంలో IJU స్టీరింగ్ కమిటీ సభ్యుడు ఎం.ఏ. మజీద్, IJU ఉపాధ్యక్షుడు వై. నరేందర్ రెడ్డి, NEC సభ్యుడు కె. సత్యనారాయణ, TUWJ అధ్యక్షుడు కె. విరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి కె. రామనారాయణ, HUJ అధ్యక్షుడు ఎస్. శంకర్ గౌడ్, కార్యదర్శి షౌకత్‌తో పాటు వివిధ జర్నలిస్టు సంఘాల నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

మహాత్మాగాంధీకి జనసేన ఘన నివాళి

నారాయణపేట అక్టోబర్ 02 (వుదయం ప్రతినిధి)

జనసేన ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ లాల్ బహుదూర్ శాస్త్రి లకు జయంతి సందర్భంగా నివాళులర్పించారు.

నారాయణపేట జిల్లా కేంద్రంలో జనసేన పార్టీ జిల్లా నాయకులు కోస్గి విష్ణువర్ధన్ రెడ్డి, గుడిసె నరసింహ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాతిపిత మహాత్మా గాంధీ సేవలను స్మరించుకుంటూ భారత స్వతంత్ర ఉద్యమంలో ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అరుణ్, రాజేష్ గౌడ్, సత్యనారాయణ రెడ్డి, కృష్ణ, రాజారెడ్డి, బాలకృష్ణ, వెంకట్రావు, విజయ్, సాయినాథ్ వీర మహిళలు సవిత, చందన పాల్గొన్నారు.

జూరాల బ్యాక్‌వాటర్‌లో నీటి రంగు మార్పుపై కలకలం

- **జూరాల బ్యాక్‌వాటర్‌లో నీటి రంగు మార్పుపై కలకలం**
- **గాలిలో చక్కర్లు కొట్టిన గుర్తుతెలియని 'పై మోటర్'పై మత్స్యకారుల అనుమానాలు**
- **30 ఏళ్లలో ఇలాంటి వింత చూడలేదంటున్న జాలరి లచ్చుమమ్మ**

ధరూర్, అక్టోబర్ 02 (వుదయం బ్యూరో)

ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు పరిసర ప్రాంతాల్లో కొద్దిరోజులుగా చోటుచేసుకుంటున్న పరిణామాలు స్థానికంగా తీవ్ర ఆందోళనకు దారితీశాయి. జూరాల డ్యామ్ బ్యాక్‌వాటర్, పరివాహక ప్రాంతాల గగనతలంలో చక్కర్లు కొడుతూ కనిపించిన గుర్తుతెలియని 'పై మోటర్' కారణంగానే కృష్ణానది నీటి రంగు మారిందా? అన్న అనుమానాలు స్థానిక మత్స్యకారుల్లో వ్యక్తమవుతున్నాయి. స్థానికుల కథనం ప్రకారం, సుమారు నాలుగు రోజుల క్రితం జూరాల డ్యామ్ బ్యాక్‌వాటర్ పరిధిలో శబ్దం చేస్తూ ఒక పై మోటర్ పలుమార్లు చక్కర్లు కొట్టినట్లు వారు చెబుతున్నారు. ఆ సమయంలో ఏదైనా వాయు లేదా రసాయన పదార్థాన్ని నీటిలోకి విడుదల చేశారా? అనే సందేహాలను వారు వ్యక్తం చేస్తున్నారు. అయితే, ఈ అనుమానాలకు ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి నిర్ధారణ వెలువడలేదు. 30 ఏళ్లలో ఇలాంటి వింత చూడలేదంటున్న లచ్చుమమ్మ ఈ పరిణామాలపై స్థానిక మత్స్యకారులు లక్ష్మమ్మ (లచ్చుమమ్మ) తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. గడిచిన 30 ఏళ్లుగా జూరాలలో స్వచ్ఛమైన నీటిపై పడవలు నడుపుతూ, చేపలు పడుతూ జీవనం సాగిస్తున్నాం. మా జీవితంలో ఎన్నడూ కృష్ణమ్మ నీరు ఇలా అకస్మాత్తుగా ఆకుపచ్చగా మారడం, నదిలో వింత వాసనలు రావడం చూడలేదు. గాలిలో తిరిగిన ఆ పై మోటర్ ఏంటి? అది నీటిలో ఏం చల్లింది? అనే విషయాలు తెలియక భయంగా ఉంది. ఈ పరిస్థితి మా జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతుందేమోనని ఆందోళనగా ఉంది," అని ఆమె వాపోయారు. మత్స్యకార కుటుంబాల్లో ఆందోళన నీటి రంగులో వచ్చిన మార్పుతో జలాశయంలోని చేపల మనుగడపై మత్స్యకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నీటి నాణ్యత దెబ్బతింటే చేపలు మృతి చెందే అవకాశం ఉంది, అదే జరిగితే జూరాల పరిసర ప్రాంతాల్లో జీవనోపాధి పొందుతున్న వందలాది మత్స్యకార కుటుంబాలపై తీవ్ర ప్రభావం పడుతుందని వారు చెబుతున్నారు. మరోవైపు, జూరాల నీటిని సాగు అవసరాలతో పాటు పలు ప్రాంతాల్లో తాగునీటి అవసరాలకు వినియోగిస్తున్న నేపథ్యంలో నీటి నాణ్యతపై ప్రజల్లో కూడా ఆందోళన నెలకొంది. నీటి నమూనాలను పరీక్షించాలంటున్న ప్రజలు నీటి రంగు మారడానికి అసలు కారణం ఏమిటో తక్షణమే నిర్ధారించాలని స్థానికులు కోరుతున్నారు. సంబంధిత ఇరిగేషన్, కాలుష్య నియంత్రణ మండలి (పిసిబి), రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి జూరాల బ్యాక్‌వాటర్ నుంచి నీటి నమూనాలను సేకరించి గుర్తింపు పొందిన ప్రయోగశాలల్లో పరీక్షించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అలాగే, నదిపై చక్కర్లు కొట్టినట్లు చెబుతున్న గుర్తుతెలియని 'పై మోటర్' ఎవరిది? అక్కడ ఎందుకు సంచరించింది? దానికి అనుమతులు ఉన్నాయా? నీటి రంగు మార్పుకు దాని కార్యకలాపాలకు ఏమైనా సంబంధం ఉందా? అనే అంశాలపై అధికారులు విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు. నీటి పరీక్షల నివేదికలు వెలువడిన తర్వాతే రంగు మార్పునకు అసలు కారణం, నీటిలో ఏదైనా రసాయన కాలుష్యం ఉందా లేదా అనే అంశంపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

తాండూరు మండలంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

- **కొత్తాపూర్ గ్రామ సర్పంచ్ చంద్రకళ వెంకటరామిరెడ్డి, గుంత బాస్ పల్లి సరిత అమృతయ్య గౌడ్ గ్రామపంచాయతీ కార్యాలయాల్లో మహాత్ముడి చిత్రపటానికి పూలమాలలు గ్రామ సర్పంచ్ చంద్రకళా వెంకటరామిరెడ్డి**

తాండూరు అక్టోబర్ 2 వుదయం ప్రతినిధి):

జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని తాండూరు మండలంలోని పలు గ్రామపంచాయతీలలో శుక్రవారం గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గుంతబాస్‌పల్లి, కొత్తాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయాల్లో మహాత్మాగాంధీ చిత్రపటాలకు ప్రజాప్రతినిధులు, అధికారులు పూలమాలలు

గుంతబాస్‌పల్లి గ్రామపంచాయతీలో సర్పంచ్ సరిత అమృతయ్యగౌడ్, కొత్తాపూర్ గ్రామపంచాయతీలో చంద్రకళ వెంకట్రాంరెడ్డి ఆధ్వర్యంలో గాంధీ జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి, స్వచ్ఛత మార్గాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. గ్రామాల అభివృద్ధితో పాటు పరిశుభ్రత, సామాజిక బాధ్యతపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

గాంధీజీ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని వారు సూచించారు. కార్యక్రమంలో ఆ మూర్తయా గౌడ్ కొత్తాపూర్ గ్రామ పెద్దలు ప్రతీప్ రెడ్డి, సందీప్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శులు ,వార్డు సభ్యులు,సిబ్బంది,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా జైలులో ఘనంగా ఖైదీల సంక్షేమ దినోత్సవం

మహబూబ్‌నగర్ జిల్లా 02అక్టోబర్ (వుదయం బ్యూరో)

గాంధీ జయంతి సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా జైలులో ఖైదీల సంక్షేమ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ & డిస్ట్రిక్ట్ జడ్జి ప్రేమలత ముఖ్యఅతిథిగా హాజరుకాగా, జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ విశిష్ట అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఖైదీల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని నిర్వహించిన కార్యక్రమంలో ఖైదీలతో అధికారులు మాట్లాడారు.

జిల్లా ప్రిన్సిపల్ & డిస్ట్రిక్ట్ జడ్జి మాట్లాడుతూ, ఖైదీలు చేసిన తప్పులను పునరావృతం చేయకుండా, జైలు జీవితాన్ని తమలో మార్పు తీసుకురావడానికి ఒక అవకాశంగా భావించాలని సూచించారు. క్రమశిక్షణతో జీవిస్తూ, జైలు నుంచి బయటకు వెళ్లిన అనంతరం సమాజంలో గౌరవప్రదమైన జీవితాన్ని కొనసాగించేందుకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని తెలిపారు. న్యాయపరమైన సహాయం అవసరమైన ఖైదీలకు అందుబాటులో ఉన్న న్యాయ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఖైదీల సంక్షేమం, వారి పునరావాసం, సమాజంలో తిరిగి గౌరవప్రదమైన జీవితాన్ని ప్రారంభించేలా ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. జైలు శిక్ష అనేది జీవితానికి ముగింపు కాదని, తమలో మార్పు తెచ్చుకొని భవిష్యత్తును మంచిగా తీర్చిదిద్దుకునేందుకు ఒక అవకాశంగా భావించాలని ఖైదీలకు సూచించారు. ఖైదీలు కూడా తమలో సానుకూల మార్పు తీసుకువచ్చి, భవిష్యత్తులో చట్టాన్ని గౌరవిస్తూ మంచి పౌరులుగా జీవించాలని ఎస్పీ ఆకాంక్షించారు. జైలు సిబ్బంది ఖైదీల సంక్షేమం, భద్రతతో పాటు వారి మానసిక, సామాజిక పునరావాసానికి అవసరమైన సహకారం అందించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ కాళిదాస్, DLSA చైర్‌పర్సన్ ఇందిరా, DM&HO శ్రీనివాస్, DSP వెంకటేశ్వర్లు తదితర అధికారులు, సిబ్బంది మరియు ఖైదీలు పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ నంగునూరు మండల నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

టీ పీ టీ ఎఫ్ నంగునూరు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎన్నికైన పాశమ్ల జగదీశ్వర్, నాగయ్య

నంగునూరు, అక్టోబర్ 2: వుదయం

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ఉద్యమించాలని టీపీటీఎఫ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు గాడిపల్లి తిరుపతిరెడ్డి పిలుపునిచ్చారు. సిద్దిపేటలోని టీపీటీఎఫ్ జిల్లా కార్యాలయం ఉపాధ్యాయ భవన్‌లో శుక్రవారం నంగునూరు మండల శాఖ సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షుడు పొనమల్ల హరికృష్ణ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా నంగునూరు మండల శాఖ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా పొనమల్ల హరికృష్ణ, ప్రధాన కార్యదర్శిగా పొట్లచెరువు నాగయ్య ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా వై.రాజిరెడ్డి, సరోజ, జి. శ్రీనివాస్ ఎన్నికయ్యారు. జిల్లా కౌన్సిలర్లుగా ఎస్.కనకయ్య, అంబిక, పీరెళ్ల రాజు, కోరమైన రవి ఎన్నికయ్యారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు గాడిపల్లి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో టిపిటిఎఫ్ ఎల్లప్పుడూ ముందుండి పోరాడుతుందని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పీఆర్సీ నివేదికను వెంటనే తెప్పించి 41 శాతం ఫిట్‌మెంట్ ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఉపాధ్యాయ పత్రిక సంపాదక వర్గ సభ్యుడు ఎస్.కనకయ్య మాట్లాడుతూ విశ్రాంత ఉపాధ్యాయులకు రావాల్సిన ప్రయోజనాలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిట్యాల విజయేందర్‌రెడ్డి మాట్లాడుతూ కామన్ స్కూల్ విధానాన్ని కొనసాగించాలని కోరారు. సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల ఉపాధ్యాయుల బదిలీలను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. కేజీబీవీ ఉపాధ్యాయులకు పేస్కేల్ వర్తింప జేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమానికి ఎన్నికల అధికారిగా పొనమల్ల సత్యకృష్ణ,

ఎన్నికల పరిశీలకులుగా జి.జానకి రాములు వ్యవహరించారు. టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, రాజిరెడ్డి, పీరెళ్ల రాజు, విశ్రాంత ఉపాధ్యాయులు పొనమల్ల రాములు, కైరంకొండ తిరుపతి, అంబిక, శివాజీ, అశోక్ తదితరులు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను ఉపాధ్యాయులు, నాయకులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

గాంధీ బాటలో అహింస.. శాస్త్రి బాటలో నిరాడంబరత

- **పీయూ పీజీ కళాశాలలో ఘనంగా జయంతి వేడుకలు**

మహబూబ్‌నగర్ జిల్లా 02అక్టోబర్(వుదయం బ్యూరో)

పాలమూరు యూనివర్సిటీ పీజీ కళాశాలలో మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చీఫ్ వార్డెన్ డాక్టర్ మన్నెమోని కృష్ణయ్య గాంధీ, శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గాంధీజీ సత్యం, శాంతి, అహింసా మార్గాలతో ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారని, లాల్ బహదూర్ శాస్త్రి నిరాడంబరత, నిజాయితీ, అంకితభావంతో ప్రజాసేవకు ఆదర్శంగా నిలిచారని అన్నారు. యువత వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ ఎస్.ఎన్. అర్జున్ కుమార్ మాట్లాడుతూ గాంధీ, శాస్త్రి ఆశయాల సాధనకు యువత కృషి చేయాలని అన్నారు.ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఈశ్వర్ కుమార్ మాట్లాడుతూ 'సత్యమేవ జయతే', 'జై జవాన్-జై కిసాన్' స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని సూచించారు.

కార్యక్రమంలో పీయూ పీఆర్ఓ డాక్టర్ ఎస్. రవికుమార్, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయ ఉత్తమ ఫోటోగ్రాఫర్ అవార్డు అందుకున్న సూర్యాపేట ఫోటోగ్రాఫర్ మడూరి బ్రహ్మాచారి

అక్టోబర్ 02, సూర్యాపేట ప్రతినిధి

జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ పత్రిక ఫోటోగ్రాఫర్ మడూరి బ్రహ్మాచారి జాతీయ ఉత్తమ ఫోటోగ్రాఫర్ అవార్డును అందుకున్నారు. శుక్రవారం గుంటూరు జిల్లాలోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వికాస్ క్యాంపస్ లో 157వ గాంధీ జయంతి ఉత్సవాల్లో భాగంగా జరిగిన సమావేశంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు తీసిన ఫోటోలలో రెండింటిని ప్రదర్శించగా ఆయనకు ఈ అవార్డు దక్కింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రియేటివిటీ ఆఫ్ కల్చర్ కమిషన్, గవర్నమెంట్ ఆఫ్ ఏపీ, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ గుంటూరు మరియు ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా సంయుక్తంగా దేశ స్థాయిలో ఈ పోటీలను నిర్వహించారు. మాజీ మంత్రి, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్, రిజిస్ట్రార్ సింహాచలం, మల్లికార్జున రావు, శివ వరప్రసాద్, ప్రిన్సిపాల్ సురేష్ కుమార్, తమ్మా శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును అందుకున్నారు. ఆయనకు ధ్రువ పత్రం, నగదు బహుమతితో పాటు శాలువాతో సన్మానించారు. తెలంగాణలోని సూర్యాపేటకు పేరు తెచ్చిన సందర్భంగా పలువురు నాయకులు, బంధుమిత్రులు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ జయంతి

ఇండ్లు, గుడులు, బడులు వద్ద మద్యం దుకాణాల పై నల్ల బ్యాడ్జీలతో నిరసన, మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం

దమ్మపేట (అక్టోబర్ 02): (వుదయం ప్రతినిధి):

దమ్మపేట మండల కేంద్రంలో గల గాంధీ బొమ్మ సెంటర్ వద్ద గాంధీ విగ్రహంకు శుక్రవారం గాంధీ జయంతి పురస్కరించుకొని పంచాయతీ సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, పాలక వర్గ సభ్యులు పూల దండలు వేసి మహాత్మా గాంధీ కీ జై అంటూ మహాత్ముని స్మరించుకున్నారు. తదనంతరం ఆర్యవైశ్య సంఘం మండల, పట్టణ సభ్యులు మహాత్ముడి విగ్రహంకు పూలమాలలు వేసి, కొబ్బరికాయలు కొట్టి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారత దేశానికి స్వేచ్ఛా స్వాతంత్యం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ధన్యజీవి మహాత్మా అని, శాంతి, సహన, సత్య మార్గంలో పయనిద్దాం అనే వారు గాంధీజీ అని, సమానత్వం, గ్రామ స్వరాజ్యం, స్వావలంబన, స్వచ్ఛత సాధించి, ఆ మహాత్ముని ఆశయాల సాకారానికి కృషి చేద్దాం అని నినాదాలు చేశారు. మద్యపాన నిషేధం అనేది మహాత్మా గాంధీజీ ఆశయం అని, సమాజంలో నైతిక విలువలను పెంపొందించడానికి, పేదరికాన్ని నిర్మూలనకు మద్యం మహమ్మారికి దూరంగా ఉండాలని ఆకాంక్షించారు. కానీ మన దమ్మపేటలో ఇండ్ల మధ్య, బడులు, గుడుల వద్ద మద్యం దుకాణాలతో మహిళలు, పిల్లలు, వృద్ధులు, యువత, చదువు కునే పిల్లలకు ఆటంకం కల్గుతుంది అని, కూలీ పని చేసుకునే సామాన్యులు మద్యం దుకాణాలను ఇండ్ల వద్ద 24 గంటలు తెరిచి మద్యం అమ్మడంతో ఆర్థికంగా, ఆరోగ్యంగా చితికిపోతున్నారు అని, తొలగించాలి అని పలుమార్లు అధికారులకు, ప్రజావాణి కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ప్రజలు పిర్యాదులు ఇచ్చిన ప్పటికీ అధికారులు చర్యలు తీసుకోకపోవ డంతో శుక్రవారం గ్రామ పెద్దల సమక్షంలో మహాత్మా గాంధీ విగ్రహం కు వినతి పత్రం ఇచ్చి నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. పిర్యాదులు ఇస్తున్నప్పటికీ అధికారుల చర్యలు తీసుకోక పోవడం వెనక ఆంతర్యం ఏమిటి అని మహాత్ముడికి తమ ఆవేదనను తెలియజే శారు. వెంటనే అధికారులు స్పందించి ఇండ్ల మధ్య, గుడులు, బడుల వద్ద మద్యం దుకాణాలు తొలగించకపోతే భవిష్యత్తులో మరిన్నీ నిరసన కార్యక్రమాలు చేపట్టుతాం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ దారా యుగంధర్, మాజీ వైస్ ఎంపీపీ మల్లిఖార్జునరావు, గ్రామ పెద్దలు అత్యం వెంకటేశ్వరరావు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి రామభద్రం, ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులు అత్తులూరి సతీష్, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, రూపా రాంబాబు, గోళ్ళ భవాని కృష్ణ యాదవ్, దాసరోజు రామారావు, గ్రామస్తులు పసుమర్తి మురళీ, పాకనాటి శ్రీను, ఖండవల్లి రాజు, దారా వెంకటేశ్వరరావు, గంగిశెట్టి వెంకన్న, దారా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలను రాష్ట్రపతి దృష్టికి తీసుక వెళ్తాం

యాదాద్రి భువనగిరి జిల్లా. 02/10/26

దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయు) పిలుపుమేరకు గాంధీ జయంతి రోజున భువనగిరిలో టి యు డబ్ల్యూ జే (ఐజేయు) ఆధ్వర్యంలో వినతి పత్రాలు సమర్పించిన సందర్భంగా వారు మాట్లాడారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు కేటాయించేందుకు, అన్ని ఆసుపత్రులలో జర్నలిస్టుల హెల్త్ బీమా వర్తించేలా ప్రభుత్వం దృష్టికి ఇసుక వెళ్తామని అన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా వ్యవహరిస్తున్న జర్నలిస్టుల సేవలు అమూల్యమైనవని కొనియాడారు. ముందుగా యూనియన్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి నివాళులు అర్పించారు.

కార్యక్రమాలలో అదనపు కలెక్టర్లు భాస్కర్ రావు, వెంకా రెడ్డి, మునిసిపల్ చైర్ పర్సన్ తంగేళ్లపల్లి శ్రీవాణి, వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఎండి అవేజ్ చిస్తి,యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యంబ నరసింహులు, పోతంశెట్టి కరుణాకర్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి కె నరసింహ చారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వెలిమినేటి జహంగీర్, కే మల్లేష్ చారి, పట్టణ అధ్యక్షుడు పి లక్ష్మీనారాయణ చారి,ఎం చెన్నయ్య, పీ మల్లేశం,పాశం నవీన్, జి హరిబాబు, ఎం అనిల్ కుమార్, ఆరే కుమార్,నల్ల వేణు, ఉదయ్ రెడ్డి, కిషన్, మహేష్ , బుగ్గ శ్రీనివాస్, భరత్ జాకీర్, బండారు జగదీష్, సత్యం, ముద్ర శివ, నిమ్మల సురేష్ గౌడ్, కె బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వడాయిగూడెం శ్రీ బుగ్గ పోచమ్మ దేవాలయ యాదవ సంఘం అధ్యక్షులుగా రాసాల రాజు యాదవ్

యాదాద్రి భువనగిరి, 02/10/2026

భువనగిరి మండలం వడాయిగూడెం గ్రామంలో ఈరోజు పెద్ద గొల్ల శెట్టి కిరణ్ యాదవ్ సారి గొల్ల సుక్కల శంకరయ్య యాదవ్ అధ్యక్షతన యాదవ కులస్తుల ఆధ్వర్యంలో శ్రీ బుగ్గ పోచమ్మ దేవాలయ యాదవ సంఘం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా రాసాల రాజు యాదవ్ ప్రధాన కార్యదర్శిగా శెట్టి సుమన్ యాదవ్ ఉపాధ్యక్షులుగా శెట్టి అశోక్ యాదవ్ కార్యదర్శిగా సోముల నరసింహ యాదవ్ కోశాధికారిగా సుక్కల శ్రీశైలం యాదవ్ సహాయ కోశాధికారిగా శెట్టి వంశీ యాదవ్ ముఖ్య సలహాదారులుగా.. శెట్టి ముత్తయ్య యాదవ్, చుక్కల శంకర్ యాదవ్, శెట్టి యాదగిరి సుప్రీం యాదవ్, శెట్టి గోపాల్ యాదవ్, చుక్కల దుర్గయ్య యాదవ్, రాసాల నరసింహ యాదవ్, శెట్టి శ్రీకాంత్ యాదవ్, శెట్టి నరసింహ యాదవ్ గార్లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

శబరి బాలికా నిలయం లోఘనంగా శాస్త్రి జయంతి

చర్ల, అక్టోబర్ 2: (వుదయం ప్రతినిధి)

శబరి బాలిక నిలయంలో భారత మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి 122వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. 1904 అక్టోబర్ 2న జన్మించిన లాల్ బహదూర్ శాస్త్రి దేశానికి రెండవ ప్రధానమంత్రిగా సేవలందించారు. స్వాతంత్ర్య సమరంలో పాల్గొని బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన ఆయన, స్వాతంత్ర్యం అనంతరం రైల్వేలు, రవాణా, వాణిజ్యం, పరిశ్రమలు, హోంశాఖ వంటి కీలక బాధ్యతలు నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయులు జవ్వాది నరేంద్ర మాట్లాడుతూ శాస్త్రి జీవిత విశేషాలను బాలికలకు వివరించారు. దేశ రక్షణలో సైనికులు, దేశ ఆహార భద్రతలో రైతుల పాత్రను గుర్తించి శాస్త్రి అందించిన "జై జవాన్.. జై కిసాన్" నినాదం దేశ ప్రజల్లో స్ఫూర్తిని నింపిందన్నారు. బాలికలతో కలిసి "జై జవాన్.. జై కిసాన్" నినాదాలు చేయించారు. కార్యక్రమంలో జవ్వాది మురళీకృష్ణ, పెద్దాడ ఆశాలత, వేములపల్లి ప్రవీణ్ బాబు, రమాదేవి, సుజాత, నిలయ ప్రముఖులు వరలక్ష్మి, బందా స్వరూపరాణి, తదితరులు పాల్గొన్నారు.

దమ్మపేటలో గ్రామసభ నిర్వహణ

బస్టాండ్ లో కట్టిన పెట్రోల్ బంక్ ని తొలగించే అధికారం మాది కాదు ఆర్టీసీ సంస్థది - సర్పంచ్ పగడాల

దమ్మపేట(అక్టోబర్ 02), (వుదయం ప్రతినిధి):

వీబీ–జీ రామ్ జీ పథకంపై నిర్వహించే గ్రామ సభను శుక్రవారం దమ్మపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పగడాల రమాదేవి, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, కార్యదర్శి కొల్లు దుర్గారావు అధ్యక్షతన నిర్వహించారు. గాంధీ జయంతి సందర్భంగా మహాత్ముడి చిత్రపటానికి పూల మాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమాదేవి మాట్లాడుతూ ప్రతీ గ్రామం తన అవసరాలను తానే తీర్చుకునే ఒక స్వయం సమృద్ధి గల వ్యవస్థగా గ్రామ స్వరాజ్యం గా ఉండాలని ఆకాంక్షించిన మన జాతిపిత మహాత్మా గాంధీ అన్నారు. తదనంతరం గ్రామ సభ ను ఉద్దేశించి కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో నూతనంగా ప్రవేశపెట్టిన "వికసిత్ భారత్ – గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవిక మిషన్ గ్రామీణ్ చట్టం అమలు, ప్రణాళికల రూపకల్పన ముఖ్య ఉద్దేశం అన్నారు. కొత్త వీబీ–జీ రామ్ జీ చట్టానికి ఉన్న మార్పులను, వేతనదారులకు ఇచ్చేవి, పని దినాల పెంపు, పనుల గుర్తింపు, గ్రామ పంచాయతీ పరిధిలో ఏ పనులు చేపట్టాలి, కొత్తగా పనులకు వచ్చే కుటుంబాలను గుర్తించి, వారికి గ్రామీణ రోజ్ గార్ గ్యారెంటీ కార్డులను మంజూరు చేసే ప్రక్రియను, ఇంకుడు గుంతలు, మరుగుదొడ్లు, కాలువల మరమ్మతులు, చెరువుల పునరుద్ధరణ, పంటల నిల్వ కోసం గిడ్డంగులు, ఎండ పెట్టే ప్లాట్ ఫారాలు, రోడ్ల నిర్మాణం తదితర దాదాపు 318 నుండి 375 రకాల పనులు ఉన్నాయని కార్యదర్శి కొల్లు దుర్గారావు, ఫీల్డ్ అసిస్టెంట్ గొల్లపల్లి వెంకటేష్ సభలో పాల్గొన్న ప్రజలకు తెలియజేశారు. గ్రామస్తులు గ్రామంలో గల సమస్యలపై సర్పంచ్ కి వినతి పత్రాలు ఇచ్చారు. గ్రామస్తులు దమ్మపేట మండల కేంద్రంలో గల సువిశాల బస్టాండ్ ప్రాంగణంతో కూడిన బస్టాండ్ కావాలని పంచాయతీ పర్మిషన్ లేకుండా గ్రామస్తుల అభిప్రాయాలు తెలుసుకోకుండా పోలీసులను పెట్టి దౌర్జన్యంగా కట్టిన పెట్రోల్ బంకును వెంటనే కోర్ట్ ఆదేశాల మేరకు నిర్మాణాలను కూల్చాలి అని, పంచాయతీ పాలక వర్గం వెంటనే తీర్మానం చేసి సంబంధిత అధికారులకు నోటీసులు ఇవ్వాలి అని, రానున్న రోజుల్లో పోలవరం ప్రాజెక్టు పూర్తి అయితే సుమారు 100కు పైగా బస్ సర్వీసులు దమ్మపేట గుండా ప్రయాణిస్తాయి అని భవిష్యత్తు తరాలు బస్ ఎక్కే పరిస్థితి లేక నడి రోడ్డు పై కనిపించి కనిపించని సందులో ఉన్న బస్టాండ్ లో మహిళలకు భద్రత ఎక్కడ ఉంటుంది అని, నామ మాత్రంగా బస్టాండ్ లోకి పిర్యాదులు ఇచ్చినప్పుడు ఒకటి రెండు బస్సులు బస్టాండ్ లోకి వెళ్ళాయి అని ఇప్పుడు ఆ పరిస్థితి లేదని తమ వాదనలు వినిపించారు.

తదనంతరం ఈ సమస్యపై కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్నశెట్టి యుగంధర్ మాట్లాడుతూ దమ్మపేట బస్టాండ్ అభివృద్ధికి నిధులు కావాలంటే దాదాపు 90 లక్షల రూపాయలు సమకూర్చిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ దృష్టికి పలుమార్లు ప్రజలు ఇట్టి సమస్యను తెలియజేశారు కానీ పర్మిషన్లనేవి మా పరిధిలో జరగలేదని ఆర్టీసీ సంస్థ మరియు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నిరుపయోగంగా ఉన్న బస్టాండ్ లో పెట్రోల్ బంక్ నిర్మాణాలు చేపట్టే ఉద్దేశంతో దమ్మపేటలో జరిగింది అని, ప్రభుత్వంలో ఒక ఎమ్మెల్యేగా ఉన్న నేను ప్రభుత్వ నిర్ణయాలకు విరుద్ధంగా నిర్ణయాలు తీసుకోలేనని కానీ దమ్మపేట బస్టాండ్ అభివృద్ధి తన బాధ్యతని అందులో భాగంగా పెట్రోల్ బంకు నిర్మాణానికి ముందే అసాంఘిక కార్యక్రమాలు బస్టాండ్ లో జరుగుతున్నాయని ప్రజలు ఇచ్చిన పిర్యాదుతో బస్టాండ్ కు రక్షణ కల్పించే ప్రహరీ గోడ నిర్మించారు అని తెలియజేశారు.

గ్రామ పెద్దలు పగడాల రాంబాబు మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో మేము చేయగలిగినవి మేము చేస్తున్నామని కానీ బస్టాండ్ లో కట్టిన పెట్రోల్ బంక్ ని మేము తొలగించలేమని తమ పరిధి కాదని ఆర్టీసీ సంస్థకే ఆ పూర్తి హక్కులు ఉంటాయని తెలియజేశారు. అప్పికుంట చెరువు నుండి వచ్చే వరద మోడల్ కాలనీ, గాయత్రి నగర్, అర్బన్ కాలనీ జంక్షన్ వద్ద రోడ్లను ముంచ కుండా కాలవ ను తీసి రాంజీకుంట ద్వారా కోమలచెరువు వెళ్లే విధంగా ఏర్పాటు చేయాలని గట్ల నాగరాజు కోరారు. ఈ గ్రామ సభలో వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, రూపా రాంబాబు, బత్తుల సాయి, గోళ్ళ భవాని కృష్ణ యాదవ్, ఉయ్యాల లక్ష్మీనారాయణ, పూనెం పోలమ్మ, బద్దె వెంకటలీల, పసుమర్తి కుసుమాంబ, చిన్నశెట్టి నాగలక్ష్మి ముక్తేశ్వరరావు, దాసరోజు సరిత రామారావు, గ్రామస్తులు అత్యం వెంకటేశ్వర రావు, చిన్నశెట్టి చిట్టిబాబు, పండూరి వీరబాబు, పసుమర్తి మురళి, పసుపులేటి కృష్ణారావు, రహీం, యార్లగడ్డ ఈశ్వరరావు, నల్లగట్ల సత్యంబాబు, గట్ల సర్వేశ్వరరావు, నాగరాజు, పిట్టల శ్రీనివాసరావు, ఎస్ కే వలీ, సుధా ప్రసాద్, గంగిశెట్టి వెంకన్న, ఆరేటి రాజు, అంగన్వాడి టీచర్లు, ఆశాలు, పత్రిక విలేకరులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలు పన్నులు కడుతుంటే బాధ్యత లేదా

- **ప్రభుత్వ అధికారుల తీరుపై సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్**
- **ప్రజల పన్నులతోనే అధికారులకు జీతాలు వస్తున్నాయన్న ఎమ్మెల్యే...**

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరిక

కల్లూరు, అక్టోబర్ 2 (వుదయం ప్రతినిధి)

ప్రజాస్వామ్యంలో ప్రజలే బాసులని,వారు కడుతున్న పన్నుల నుంచే అధికారులు జీతాలు తీసుకుంటున్నారని సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తీవ్ర స్థాయిలో స్పందించారు. ప్రభుత్వ ఉద్యోగులు తమకు జీతాలు ఇస్తోంది ప్రభుత్వమని భావిస్తున్నారని, కానీ అది పూర్తిగా ప్రజలేనని ఆమె స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆమె ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వ అధికారులు తమ బాధ్యతను మర్చిపోయి వ్యవహరిస్తున్నారని, ప్రజలను గాలికి వదిలేస్తే చూస్తూ ఊరుకోబోమని ఆమె అన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా నిలిచే మీడియా పట్ల అధికారులు గౌరవంగా వ్యవహరించాలని ఎమ్మెల్యే హితవు పలికారు. ఫోర్త్ స్టేట్ అయిన మీడియా వ్యవస్థలు, ప్రభుత్వ తప్పులను ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఎంతో ఉందని పేర్కొన్నారు. మీడియాకు ఉన్న అసలు బలం ప్రజలేనని, అధికారుల వైఫల్యాలపై వార్తలు రాస్తున్న మీడియాను యూనియన్ల పేరుతో బెదిరింపులకు దిగడం తగదని హెచ్చరించారు. ప్రభుత్వోద్యోగం అంటే బాధ్యతతో కూడుకున్న సేవ మాత్రమే నని, విలాసాలకు, అహంకారానికి, నిర్లక్ష్యానికి ఇందులో తావులేదని స్పష్టం చేశారు. అధికారులు తమ పనితీరును మార్చుకోవాలని కోరారు. "మీరు తీసుకునే వేతనం లక్షల్లో ఉన్నా, ఒక్క రూపాయి ఉన్నా, అది ప్రజలు కడుతున్న పన్నుల నుంచి వచ్చిందేనని గుర్తుంచుకోవాలి." అధికారులు తమ విధులను రాగద్వేషాలు లేకుండా సక్రమంగా నిర్వర్తించాలనీ, నిర్లక్ష్యానికి పాల్పడితే వారిపై కలెక్టర్ నివేదిక సమర్పిస్తానని ఎమ్మెల్యే హెచ్చరించారు. ప్రజల ప్రతి రూపాయికి అధికారులు జవాబుదారీగా ఉండాలని స్పష్టం చేశారు. సత్తుపల్లి ప్రజల సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలు కోసం తాను బిజీగా ఉన్నందున, అందరితో మాట్లాడలేకపోతున్నానని క్యాంప్ కార్యాలయం ద్వారా తెలిపారు. అయితే, అధికారుల తీరులో మార్పు రావాలని ఆమె తీవ్ర స్థాయిలో కోరారు.

శ్రీ సీతారామచంద్రస్వామివారి అన్నదానానికి రూ.లక్ష విరాళం

భద్రాచలం 2/10/26 వుదయం ప్రతినిధి:

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి హైదరాబాద్ వాస్తవ్యులు శ్రీ శాగంటి సహదేవ్ రూ.1,00,000/- (ఒక లక్ష రూపాయలు) విరాళంగా అందించారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామివారి దర్శనం కోసం వచ్చే భక్తులకు దేవస్థానం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు భోజన సదుపాయం కల్పించడంతో పాటు, భక్తి భావంతో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి పలువురు భక్తులు, దాతలు తమ వంతు సహాయ సహకారాలను అందిస్తున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్‌కు చెందిన శ్రీ శాగంటి సహదేవ్ స్వామివారి అన్నదాన కార్యక్రమానికి రూ.1,00,000/- విరాళాన్ని అందజేయడం విశేషం. హైదరాబాద్‌లోని గూడెం ఓల్డ్ అల్వాల్ ప్రాంతానికి చెందిన శాగంటి సహదేవ్ శ్రీ సీతారామచంద్రస్వామివారిపై ఉన్న భక్తిశ్రద్ధలతో అన్నదాన కార్యక్రమానికి ఈ విరాళాన్ని సమర్పించారు. భక్తులకు అన్నదానం చేయడం ఎంతో పవిత్రమైన సేవగా భావిస్తూ, స్వామివారి సేవలో భాగస్వామ్యం కావాలనే ఉద్దేశంతో ఈ విరాళాన్ని అందించినట్లు తెలిపారు. శాగంటి సహదేవ్ అందించిన రూ.లక్ష విరాళం కూడా స్వామివారి అన్నదాన సేవకు మరింత తోడ్పాటును అందించనుంది. భక్తి, సేవాభావంతో అన్నదానానికి విరాళాలు అందిస్తున్న దాతలను పలువురు భక్తులు అభినందించారు. శ్రీ సీతారామచంద్రస్వామివారి కృపా కటాక్షాలు శాగంటి సహదేవ్ కుటుంబ సభ్యులపై ఎల్లప్పుడూ ఉండాలని, వారు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని భక్తులు ఆకాంక్షించారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామివారి సేవా కార్యక్రమాలకు భక్తులు, దాతలు మరింతగా సహకరించాలని కోరుతున్నారు. అన్నదానం ద్వారా భక్తులకు సేవ చేయడం స్వామివారి సేవలో భాగమేనని, భక్తుల సహకారంతో ఇలాంటి కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగాలని పలువురు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా శాగంటి సహదేవ్‌కు శ్రీ సీతారామచంద్రస్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని భక్తులు కోరుకున్నారు.

అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు మంజూరు చేయాలి

గాంధీ జయంతి సందర్భంగా సత్తుపల్లి ఐజేయూ యూనియన్ వినతి

సత్తుపల్లి అక్టోబర్ 2 (వుదయం ప్రతినిధి)

అర్హత కలిగిన వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు మంజూరు చేయడంతో పాటు, అక్రిడిటేషన్‌తో సంబంధం లేకుండా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించి, ప్రభుత్వ గృహ పథకాల ద్వారా ఇళ్లు మంజూరు చేయాలని సత్తుపల్లి ఐజేయూ యూనియన్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. ప్రింట్ మీడియా అధ్యక్షుడు నిమ్మగడ్డ శ్రీకాంత్ అధ్యక్షతన శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని సత్తుపల్లిలో మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి, జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తున్న జర్నలిస్టుల సంక్షేమంపై ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేస్తున్న జర్నలిస్టులు తమ కుటుంబాల ఆరోగ్య భద్రత, సొంత ఇంటి కల నెరవేర్చుకోవడంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి వర్కింగ్ జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు అందించాలని, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించి, ఇళ్ల నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించాలని కోరారు. అలాగే జర్నలిస్టుల కుటుంబ భద్రతకు ప్రత్యేక సంక్షేమ పథకాలు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా డివిజన్ ప్రెసిడెంట్ సతీష్ , యూనియన్ బాధ్యులు తడికమళ్ల దేవా, కందుల గురవయ్య మునీర్, పాలకుర్తి శ్రీను, లింగగిరి రామకృష్ణ, భల్లెం చిరంజీవి ,కోట అశోక్, తడికమళ్ల అప్పారావు,బివి రామారావు ,తదితరులు హాజరయ్యారు.

ప్రత్యేక గ్రామ సభ

యాదాద్రి భువనగిరి, 2.10.2026

శుక్రవారం రోజు వంగపల్లి గ్రామ పంచాయతీలో VB-G RAM G వికసిత గ్రామ పంచాయతీ ప్రణాళికపై నిర్వహించిన ప్రత్యేక గ్రామ సభ సమావేశానికి యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) భాస్కర్ రావు, హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, ప్రజల అవసరాలు, మౌలిక వసతుల కల్పన, పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, ఉపాధి అవకాశాలు తదితర అంశాలపై గ్రామ సభలో చర్చించారు. గ్రామ ప్రజల అభిప్రాయాలు, సూచనలను పరిగణనలోకి తీసుకుని గ్రామాభివృద్ధికి అవసరమైన పనులను ప్రణాళికలో చేర్చాలని అధికారులు సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా VB-G RAM G వికసిత గ్రామ పంచాయతీ ప్రణాళికను ప్రజల భాగస్వామ్యంతో రూపొందించి, గ్రామ సమగ్ర అభివృద్ధికి చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ గ్రామ సభలో పంచాయతీ అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మర్లపాడు రింగ్ సెంటర్‌లో గాంధీ జయంతి వేడుకలు

సత్తుపల్లి, అక్టోబర్ 2 (వుదయం ప్రతినిధి):

వేంసూరు మండల పరిధిలోని మర్లపాడు, వెంకటాపురం గ్రామాల్లో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మర్లపాడు రింగ్ సెంటర్‌లో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పుచ్చకాయల సోమిరెడ్డి, మర్లపాడు సర్పంచ్ కనుమాల ఆంధ్రయ్య, మాజీ సర్పంచ్ పావని శ్రీనివాస్ రెడ్డి, ఏఎస్ఓ వంట్ల ఉదయ్ బాబు, ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి నడిపల్లి వాసు, చిలుకూరి సత్యనారాయణ రెడ్డి, గొర్ల సుధాకర్ రెడ్డి, వెధుళ్ల శ్రీను, గొర్ల సుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ మేడా వెంకటేశ్వరరావు, కొణిజర్ల వెంకటేశ్వరరావు, నడిపల్లి దామోదర్ రావు, తుమ్మూరు రామిరెడ్డి, బుజ్జోడు శిరిదిల వెంకటేశ్వరరావు, నడిపల్లి సతీష్, బర్ల చెన్నకేశవులు, శ్రీను, కలకోట వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైన గణేష్

గట్టుప్పల్, అక్టోబర్ 2(వుదయం):

మండలానికి చెందిన ఎ

వుదయం

జర్నలిస్టుల హామీలు అమలు చేయాలి

టీయూడబ్ల్యూజే(ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి

నల్లగొండ, జిల్లా వుదయం ప్రతినిధి అక్టోబరు 2

నల్గొండ పట్టణ కేంద్రంలో ఎన్నికల సమయంలో జర్నలిస్టులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని టీయూడబ్ల్యూజే(ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి కోరారు. జర్నలిస్టుల హక్కుల సాధన కోసం టీయూడబ్ల్యూజే(ఐజేయూ) పిలుపు మేరకు శుక్రవారం నల్లగొండ రామగిరిలోని గాంధీ పార్కులో నిరసన చేపట్టారు. అనంతరం గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. గత 30 ఏళ్లుగా జర్నలిజం వృత్తిలో కొనసాగుతున్న జర్నలిస్టులందరికీ ప్రభుత్వం స్థలాలతో పాటు ఇళ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా జర్నలిస్టులకు హెల్త్ కార్డులు అందించి నగదు రహిత వైద్య సేవలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పులిమామిడి మహేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు ఎండీ. అశ్వక్ అహ్మద్, చిన్న పత్రికల సంఘం జిల్లా అధ్యక్షుడు అబ్బోజు మదనాచారి, ప్రధాన కార్యదర్శి పిట్టల రామకృష్ణ, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి దోటి శ్రీనివాస్, ప్రెస్‌క్లబ్ జిల్లా ఉపాధ్యక్షుడు మాదరి యాదగిరి, నల్లగొండ డివిజన్ అధ్యక్షుడు వంగాల శ్రీనివాసరెడ్డి, జిల్లా సంయుక్త కార్యదర్శి యాదయ్య, ప్రచార కార్యదర్శి కె. జగదీశ్వరాచారి, డివిజన్ ఉపాధ్యక్షులు చింత యాదయ్య, తెలగమళ్ల దశరథ బుంగ సతీష్ చంద్ర శేఖర్ డి ఎస్ యాదవ్ రమేష్ సత్తిరెడ్డి స్వామి , పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలి

టీయూడబ్ల్యూజే (ఐజేయు) భద్రాచలం డివిజన్, పట్టణ కమిటీల డిమాండ్స్

భద్రాచలం, 2/10/26 వుదయం ప్రతినిధి:

జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టడంతో పాటు పాత్రికేయుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం దేశవ్యాప్తంగా చేపడుతున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే–ఐజేయు) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లాలు, నియోజకవర్గాల వారీగా నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా భద్రాచలం డివిజన్, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యులు బి.వి. రమణారెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి సోముల గిరిప్రసాద్ తదితరులు పాల్గొని జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లేలా కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి జర్నలిస్టులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు, వృత్తిపరంగా ఎదురవుతున్న ఇబ్బందులు, భద్రతకు సంబంధించిన అంశాలు, సంక్షేమానికి సంబంధించిన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అంబేద్కర్ విగ్రహం వద్ద సమర్పించారు. అక్కడి నుంచి జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో ర్యాలీగా పాత మార్కెట్ ప్రాంతానికి చేరుకుని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జాతీయ కౌన్సిల్ సభ్యులు బి.వి. రమణారెడ్డి, భద్రాచలం పట్టణ అధ్యక్షులు విజ్జిగిరి రాజా కిరణ్ మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తున్నారని, సమాజంలో జరుగుతున్న అనేక అంశాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లడంలో పాత్రికేయుల పాత్ర కీలకమని అన్నారు. అలాంటి జర్నలిస్టులపై దాడులు జరగడం ఆందోళనకరమని, పాత్రికేయులు స్వేచ్ఛగా విధులు నిర్వహించేందుకు అవసరమైన భద్రతను ప్రభుత్వాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేకంగా జాతీయ చట్టాన్ని తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐజేయు జాతీయ కమిటీ సభ్యులు బి.వి. రమణారెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి సోముల గిరిప్రసాద్, భద్రాచలం పట్టణ అధ్యక్షులు విజ్జిగిరి రాజా కిరణ్, కోశాధికారి నాయుడు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ఉపాధ్యక్షులు ప్రభుదాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎర్రం శెట్టి కృష్ణ, మదర్, నియోజకవర్గ కమిటీ కోశాధికారి రాము, ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గ కమిటీ కార్యదర్శి జయరాం, కోశాధికారి బి. బాలకిరణ్, యూనియన్ సీనియర్ నాయకులు జ్ఞానేందర్, సోమ రైతు శ్రీనివాసరావు, జక్కిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పిల్లి రాజు, ప్రేమ్ కుమార్, దిలీప్ కుమార్, చారుగుండ్ల రామకృష్ణ,బాబు నాయుడు, జగన్, ప్రదీప్, మున్నా, వెంకట్ తదితరులతో పాటు దుమ్మగూడెం, చర్ల ప్రాంతాల నుంచి వచ్చిన పలువురు యూనియన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల హక్కులు,భద్రత, సంక్షేమం కోసం ఐక్యంగా పోరాడాలని నాయకులు పిలుపునిచ్చారు.

గాంధీ జయంతి సందర్భంగా ప్రత్యేక గ్రామ సభ

చిలుకూరు అక్టోబర్ 02:(వుదయం)

మండలంలోని ప్రభుత్వ కార్యాలయంలో పోలీస్ స్టేషన్లో గ్రంథాలయంలో జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా, చిలుకూరు గ్రామపంచాయతీలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు, ఏర్పాటు చేసిన గ్రామసభకు అధ్యక్షత వహించిన గ్రామ సర్పంచ్ కొల్లు పుల్లమ్మ నాగయ్య, మాట్లాడుతూ,గ్రామ ప్రజలు వీబీజీ రామ్జీ పథకం పనుల ద్వారా గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వారు తెలిపారు, గ్రామాల్లో మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యమిస్తూ నిధులు కేటాయించి పనులు చేపడతామన్నారు,ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని రైతులు పంట పొలాలలో నీటి కుంటలు ఏర్పాటు చేసుకొని భూగర్భజలాలను నిల్వ చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో, ఉప సర్పంచ్ బెల్లంకొండ నాగయ్య, పంచాయతీ కార్యదర్శి షరీఫుద్దీన్,వార్డు సభ్యులు,గ్రామ పంచాయితీ సిబ్బంది,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు,

రెడ్ క్రాస్‌లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

సత్యం, అహింస మార్గాలు సమాజానికి ఆదర్శం: రెడ్ క్రాస్ ప్రతినిధులు

భద్రాచలం 02 అక్టోబర్ 26 వుదయం ప్రతినిధి:

భద్రాచలం పట్టణంలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భవనంలో శుక్రవారం గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ ఎస్.ఎల్. కాంతారావు, వైస్ చైర్మన్ చల్లగుల్ల నాగేశ్వర రావు, జిల్లా కోశాధికారి తోటమల్ల బాలయోగి, సొసైటీ సభ్యులు, నర్సింగ్ విద్యార్థినులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మహాత్మా గాంధీ దేశానికి చేసిన సేవలను, స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన పోషించిన కీలక పాత్రను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ ఎస్.ఎల్. కాంతారావు, వైస్ చైర్మన్ చల్లగుల్ల నాగేశ్వర రావు మాట్లాడుతూ భారత జాతీయ ఉద్యమానికి మహాత్మా గాంధీ అందించిన నాయకత్వం, ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చిన విధానం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని అన్నారు.గాంధీజీ సత్యం, అహింస అనే సిద్ధాంతాలను ఆయుధాలుగా చేసుకుని బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యపరిచారని పేర్కొన్నారు. హింసకు తావులేకుండా శాంతియుత మార్గంలో స్వాతంత్ర్య పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లిన గాంధీజీ ఆలోచనలు నేటి సమాజానికి కూడా ఎంతో ప్రాధాన్యత కలిగివున్నాయని తెలిపారు. సమాజంలో శాంతి, సోదరభావం, పరస్పర గౌరవం, సేవా భావం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ గాంధీజీ చూపిన మార్గాన్ని అనుసరించాలని సూచించారు. ముఖ్యంగా యువత గాంధీజీ జీవిత చరిత్ర,ఆయన సిద్ధాంతాలను తెలుసుకుని దేశ సేవ, సమాజ సేవ పట్ల బాధ్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గాంధీజీ కలలు కన్న స్వచ్ఛమైన, సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని అన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మానవతా సేవలను మరింత విస్తృతం చేస్తూ ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. గాంధీ జయంతి సందర్భంగా సత్యం, అహింస, సేవ అనే విలువలను ప్రజల్లో మరింతగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం పాల్గొన్న వారు గాంధీజీ చిత్రపటానికి నివాళులర్పించి ఆయన ఆశయాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కోశాధికారి తోటమల్ల బాలయోగి, సభ్యులు బీబీజీ తిలక్, జక్కం ప్రసాద్, నర్సింగ్ విద్యార్థినులు, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవ యాత్రకు మద్దతు

మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నల్లగొండ జిల్లా ,
వుదయం ప్రతినిధి అక్టోబర్ 2

నల్గొండ పట్టణ కేంద్రంలో తెలంగాణ బ్రాహ్మణ ఐక్యవేదిక, తెలంగాణ బ్రాహ్మణ ఉద్యమకారుల ఐక్యవేదిక సంయుక్తంగా చేపట్టనున్న 'తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవ యాత్ర'కు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం నల్లగొండలోని తన క్యాంపు కార్యాలయంలో యాత్రకు సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా కంచర్ల భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలో మహిళలకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. మాతృత్వ మాధుర్యాన్ని పంచడంతో పాటు అవసరమైన ప్పుడు ఆయుధం చేపట్టి పోరాడిన చరిత్ర తెలంగాణ మహిళలదని పేర్కొన్నారు. ఆడబిడ్డల ఆత్మగౌరవం కోసం చేపడుతున్న యాత్ర మంచి కార్యక్రమమని అన్నారు. మహిళా శాసనసభ్యులకు అవమానం జరిగిన అసెంబ్లీ వద్ద నుంచే యాత్రను ప్రారంభిస్తే బాగుంటుందని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో బ్రాహ్మణులకు ప్రాధాన్యం, గౌరవం లభించిందని కంచర్ల పేర్కొన్నారు. రూ.100 కోట్లతో బ్రాహ్మణ పరిషత్ ఏర్పాటు చేశారని, పేద బ్రాహ్మణ విద్యార్థుల విదేశీ విద్య కోసం రూ.20 లక్షల వరకు సాయం అందించారని తెలిపారు. ధూపదీప నైవేద్య పథకం కింద అర్చకుల గౌరవ వేతనాలను తొలుత రూ.6 వేల నుంచి రూ.10 వేలకు పెంచారని చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల్లో బ్రాహ్మణ పరిషత్‌కు బస్వరాజు శ్రీనివాస్ వంటి వ్యక్తిని చైర్మన్‌గా నియమించడం దురదృష్టకరమని ఆయన వ్యాఖ్యానించారు. వారి వ్యవహార శైలి కారణంగా ప్రభుత్వం, బ్రాహ్మణ సంఘాల ప్రతిష్ఠ దెబ్బతింటోందని ఆరోపించారు. ఉద్యమాల ఖిల్లా నల్లగొండ గడ్డ నుంచి ఆత్మ గౌరవ యాత్రను ప్రారంభించడం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. అన్ని బ్రాహ్మణ సంఘాలు ఐక్యంగా ముందుకు సాగాలని, తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. పోచంపల్లి రమణారావు అధ్యక్షతన తెలంగాణ బ్రాహ్మణ సమైక్య సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు పోచంపల్లి రమణారావు అధ్యక్షతన సమావేశం జరిగింది. జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ యజ్ఞం పవన్‌కుమార్ శర్మ, దేవులపల్లి రంగారావు, గంప రామశర్మ, కిరణ్‌కుమార్ శర్మ, కంచన పల్లి రవీందర్‌రావు, గూడా జయరావు, గూడా రాజేశ్వరరావు, నారపరాజు రజనీరావు, జ్యోతి కులకర్ణి, చకిలం వేణుగోపాలరావు, కందాల శ్రీనివాసాచార్యులు, పసునూరి రాంబాబు తదితరులతో పాటు వివిధ జిల్లాల నుంచి వచ్చిన బ్రాహ్మణ సంఘాల నాయకులు పాల్గొన్నారు

గిరిజన భవనంలో గోండి–కోయ భాషా వర్క్‌షాప్

కోయ భాషలో ప్రసంగించిన ఐటీడీఏ పీవో బి. రాహుల్

భద్రాచలం 2/10/26 వుదయం ప్రతినిధి:

భద్రాచలం గిరిజన భవనంలో నిర్వహించిన గోండి–కోయ భాషా వర్క్‌షాప్‌లో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ కోయ భాషలో ప్రసంగించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన కోయ, గోండి భాషా నిపుణులు, పరిశోధకులు, భాషా పరిరక్షణకు కృషి చేస్తున్న ప్రతినిధులు, రాజకీయ నాయకులు, పెద్దలు, ఇతర ప్రముఖులను కోయ భాషలో ఆత్మీయంగా పలకరించి, వారి సేవలను కొనియాడారు. కోయ, గోండి భాషల పరిరక్షణ, అభివృద్ధి, భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యతపై ఆయన తన ప్రసంగంలో విస్తృతంగా వివరించారు. కోయ జాతికి భాష అనేది కేవలం మాట్లాడుకునే సాధనం మాత్రమే కాదని, అది వారి సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలు, జీవన విధానం, చరిత్రకు ప్రతిబింబమని పేర్కొన్నారు. ఆదివాసీలు ఈ దేశపు మూలవాసులని, వారి భాషలు, సంస్కృతులు, సంప్రదాయాలకు తగిన గుర్తింపు, గౌరవం లభించాల్సిన అవసరం ఉందన్నారు. కోయ భాష పట్ల తనకున్న అభిమానాన్ని కోయ భాషలోనే వ్యక్తం చేసిన పీవో బి. రాహుల్ ప్రసంగానికి వర్క్‌షాప్‌లో పాల్గొన్న ప్రతినిధులు, పెద్దలు, భాషా నిపుణులు హర్షం వ్యక్తం చేశారు.కోయ భాషలో అధికారిక వేదికపై ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రసంగించడం భాషా పరిరక్షణకు ప్రోత్సాహాన్నిచ్చే అంశంగా పలువురు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా కోయ భాష, ఆది వాసీ సంస్కృతి, సంప్రదాయాలకు మరింత గుర్తింపు, గౌరవం లభించాలనే ఆకాంక్షను పీవో వ్యక్తం చేశారు. చివరగా కోయ భాషలో పాల్గొన్న వారందరినీ ఆత్మీయంగా పలకరిస్తూ "జై సేవా... జై జోహార్... జై కోయ" అంటూ తన ప్రసంగాన్ని ముగించారు.

కాజీపేట 48 డివిజన్ దర్గా కాంగ్రెస్ పార్టీ

- **నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మా గాంధీ లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు**
- **మాజీ కార్పొరేటర్ అబుబక్కర్ డివిజన్ అధ్యక్షుడు చందు**

కాజీపేట అక్టోబర్ 02 (వుదయం ప్రతినిధి):-

జాతిపిత మహాత్మా గాంధీ గారు మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి గారి జయంతి సందర్భంగా దర్గా పరిధిలోని జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహానీయుల చిత్రపటాలకు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అబుబక్కర్ డివిజన్ అధ్యక్షుడు చందు మాజీ డివిజన్ అధ్యక్షుడు, సింగారపు రవి ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పి, శ్రీనివాస్, సర్వర్, ఇంతియాజ్, కుమార్, మొజుమ్ మరియు దర్గా స్థానిక ప్రజలు పాల్గొన్నారు

మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం

ఆపదలో బాధితులకు భరోసా.. ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

పర్వతగిరి ,
అక్టోబర్ 2 (వుదయం ప్రతినిధి):

పర్వతగిరి మండలం లో కుటుంబ సభ్యులను కోల్పోయిన బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన కుటుంబాలను ఆయన పరామర్శించి, మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అన్నారం గ్రామంలో అడ్వకేట్ గొడుగు నికేష్, పెద్దతండాలో ప్రమాదంలో మృతి చెందిన నునావత్ భద్రు–సరోజ, బుర్గుమల్లలో లక్ష్మి చంద్ర, మంగ్య వాల్య తండాలో లకావత్ వెంకన్న, కల్లెడలో బాలయ్య, గొరుగుట్ట తండాలో మూన్య మృతుల కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ కుటుంబ సభ్యులను కోల్పోవడం ఎంతో బాధాకరమన్నారు. ఆపద సమయంలో బాధిత కుటుంబాలు ఒంటరిగా భావించాల్సిన అవసరం లేదని, వారికి అండగా ఉంటూ అవసరమైన సహాయాన్ని అందించేందుకు తన వంతు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పర్వతగిరి మండల అధ్యక్షురాలు సావిత్రి,వరంగల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్, సర్పంచ్ శంకర్, కల్లెడ పీఏసీఎస్ చైర్మన్ పిన్నింటి అనిల్‌రావు, చౌటపల్లి పీఏసీఎస్ చైర్మన్ అత్తి కుమారస్వామి, మాజీ జడ్పీటీసీ బానోత్ సింగులాల్, ఏనుమాముల మార్కెట్ డైరెక్టర్ గొడుగు బిక్షపతి, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక కేంద్ర చట్టాన్ని తేవాలి

జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్

ఆసిఫాబాద్, (వుదయం ప్రతినిధి)

భారతదేశంలో జర్నలిస్టులకు రోజురోజుకు రక్షణ లేకుండా పోతుందని, జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక కేంద్ర చట్టాన్ని తేవాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్, ప్రధాన కార్యదర్శి సంపత్ కుమార్ డిమాండ్ చేశారు. టీయూడబ్ల్యూజే–ఐజేయు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జర్నలిస్టు డిమాండ్స్ డే లో భాగంగా శుక్రవారం టి యు డబ్ల్యూజే జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌక్, వివేకానంద చౌక్, మీదుగా గాంధీ చౌక్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం గాంధీ చౌక్ వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులు చాలీచాలని వేతనాలతో జీవితాలు గడుపుతున్నారని అనేక మంది ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం నూతన వేజ్ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కొత్త లేబర్ కోడ్‌లలో రద్దయిన వర్కింగ్ జర్నలిస్ట్ చట్టబద్ధ హక్కులను పునరుద్ధరించాలని కోరారు. అలాగే తెలంగాణ ప్రభుత్వం తమ ఎన్నికల హామీ మేరకు అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్లు, ఇళ్ల స్థలాలు కేటాయించాలని, ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు అందించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అక్రిడేషన్ కమిటీ మెంబర్ ప్రకాష్ గౌడ్, టీయూడబ్ల్యూజే జిల్లా కోశాధికారి అడపా సతీష్, జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణంరాజు, చంద్రకాంత్, నవీన్ గౌడ్, ప్రెస్ క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ఎస్ వేణుగోపాల్, వారణాసి శ్రీనివాస్, టీయూడబ్ల్యూజే జిల్లా నాయకులు ,జర్నలిస్టులు అహ్మద్ పాషా, నరేందర్, షేక్ జమీల్, మేకల శ్రీనివాస్, సురేష్ చారి, అబ్దుల్ హన్నన్, రాధాకృష్ణ చారి, మోహన్, భాస్కరాచారి, శ్రీధర్, పోచయ్య, డోంగ్రి రవీందర్, దూడల గోపి,కృష్ణపల్లి సురేష్, రమేష్ రాథోడ్, సృజన్, నితేష్, రవి, రాజు, సయ్యద్ సోజర్, వినోద్, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్కే ఎన్‌సీసీ క్యాడెట్ల 'స్వచ్ఛ భారత్' కార్యక్రమం

కామారెడ్డి, అక్టోబర్ 2 (వుదయం ప్రతినిధి):-

మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం కామారెడ్డిలోని ఆర్కే డిగ్రీ అండ్ పీజీ కాలేజ్ ఎన్‌సీసీ యూనిట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు 'స్వచ్ఛ భారత్' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ క్యాడెట్స్ అందరూ కళాశాల ప్రాంగణం నుండి కామారెడ్డి పెద్ద చెరువు వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం సమీపంలోని పెద్ద చెరువు పరిసర ప్రాంతాల్లో పర్యటించి, అక్కడ పేరుకుపోయిన చెత్తను, ముఖ్యంగా పర్యావరణానికి తీవ్ర హాని కలిగించే ప్లాస్టిక్ వ్యర్థాలను, మురుగు వ్యర్థాలను తొలగించి ఒకచోటకి చేర్చి శుభ్రం చేశారు. ర్యాలీ పొడవునా విద్యార్థులు "ప్లాస్టిక్ వాడకం వద్దు.. పర్యావరణ పరిరక్షణే ముద్దు" అంటూ నినాదాలు చేస్తూ ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్కే విద్యాసంస్థల గ్రూప్ సీఈఓ డాక్టర్ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ, పునీతసాగర్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఎన్ సీసీ కాడెట్స్ స్వచ్ఛ భారత్ నిర్వహించారు అని, గ్రామ ప్రజలు, విద్యార్థులు ప్లాస్టిక్ వినియోగాన్ని వీలైనంత వరకు తగ్గించాలని పిలుపునిచ్చారు. మానవాళికి జీవనాధారమైన చెరువులు, కుంటలు వంటి వాటర్ బాడీస్‌ను కలుషితం చేయకుండా సురక్షితంగా ఉంచుకోవడం అందరి బాధ్యత అని, పర్యావరణానికి ముప్పు వాటిల్లకుండా కాపాడుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్కే కాలేజ్ డీన్ నవీన్, ఆర్కే ఎన్‌సీసీ యూనిట్ ఇంచార్జ్ శ్రీకాంత్ తో పాటు 45 మంది ఎన్‌సీసీ క్యాడెట్స్ అత్యంత ఉత్సాహంతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

గాంధీజీ సేవలు చిరస్మరణీయం

ఏఎంసీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్‌రెడ్డి

ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, అక్టోబరు 2:

దేశ స్వాతంత్ర్యం కోసం మహాత్మా గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని ఏఎంసీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా ఆదిలాబాద్‌లోని గాంధీ పార్క్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సత్యం, శాంతి, అహింసా మార్గాల్లో గాంధీజీ సాగించిన పోరాటం దేశ చరిత్రలో చెరగని ముద్ర వేసిందన్నారు. స్వాతంత్ర్యం కోసం ఆయన చేసిన త్యాగాలను దేశ ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకోవాలన్నారు. అనంతరం గాంధీచౌక్‌లోని మహాత్మా గాంధీ విగ్రహానికి కూడా శ్రీకాంత్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

గాంధీ జయంతి రోజున చికెన్ బిర్యానీతో కాలేజీ విందు

కనిష్క డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే కార్యక్రమం పై అభ్యంతరాలు

హసన్‌పర్తి, అక్టోబర్2, (వుదయం ప్రతినిధి):

గాంధీ జయంతి సందర్భంగా జీవహింసకు దూరంగా ఉండాల్సిన రోజున హసన్‌పర్తి మండలం భీమారంలోని కనిష్క డిగ్రీ కళాశాల యాజమాన్యం విద్యార్థులకు చికెన్ బిర్యానీతో విందు ఏర్పాటు చేయడం చర్చనీయాంశంగా మారింది. చింతగట్టు క్యాంపు సమీపంలోని ఎన్టీఆర్ గార్డెన్స్‌లో శుక్రవారం ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించగా, ఇందులో పాల్గొన్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనంగా చికెన్ బిర్యానీ వడ్డించారు. గాంధీ జయంతి రోజున మాంసాహార విందు ఏర్పాటు చేయడం పై పలువురు స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభ్యంతరం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఈ విషయంపై విలేకరులు కళాశాల యాజమాన్యాన్ని వివరణ కోరగా, చికెన్‌ను ముందు రోజు రాత్రి 12 గంటలలోపు కట్ చేయించి ఫ్రిజ్‌లో నిల్వ ఉంచి అనంతరం శుక్రవారం బిర్యానీ తయారు చేసి వడ్డించినట్లు యాజమాన్యానికి చెందిన వ్యక్తి తెలిపారు. అయితే మరో వైపు బిర్యానీని బయట క్యాటరింగ్‌కు ఆర్డర్ ఇచ్చినట్లు యాజమాన్యానికి చెంది

భారీ దొంగతనం కేసును ఛేదించిన బాన్సువాడ పోలీసులు

- తాళం పగులగొట్టి ఇంట్లోకి ప్రవేశించి బంగారు, వెండి ఆభరణాలు, నగదు చోరీ
- సాంకేతిక ఆధారాలతో నిందితుల కదలికలను గుర్తించిన పోలీసులు
- ఇద్దరు నిందితుల అరెస్ట్.. రూ.56 లక్షల విలువైన 31.2 తులాల బంగారం, 3 కిలోల వెండి స్వాధీనం
- దొంగిలించిన సొత్తును హైదరాబాద్‌లో విక్రయించేందుకు వెళ్తుండగా వలపన్ని పట్టుకున్న బాన్సువాడ పోలీసులు
- కేసు వివరాలను వెల్లడించిన జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

కామారెడ్డి, అక్టోబర్ 2 (వుదయం ప్రతినిధి):-

27.09.2026న బాన్సువాడ పట్టణంలోని గౌలిగూడ కాలనీకి చెందిన ఫిర్యాదుదారు చింతల భాస్కర్ తన భార్యతో కలిసి మధ్యాహ్నం సుమారు 02:30 గంటలకు ఇంటికి తాళం వేసి తన కిరాణా దుకాణానికి వెళ్లారు. అదే రోజు సాయంత్రం సుమారు 6:30 గంటలకు తిరిగి ఇంటికి వచ్చేసరికి ఇంటి తాళం పగులగొట్టి ఉండటాన్ని గమనించారు. ఇంటిలోని పై అంతస్తులో ఉన్న బెడ్‌రూమ్‌లోని లాకర్‌ను గుర్తుతెలియని వ్యక్తులు తెరిచి, అందులో ఉన్న బంగారు ఆభరణాలు, వెండి ఆభరణాలు, నగదు, ఇన్వర్టర్‌ను దొంగిలించినట్లు గుర్తించారు. ఈ మేరకు ఫిర్యాదుదారు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా బాన్సువాడ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు, బాన్సువాడ డీఎస్పీ పి. విఠల్ రెడ్డి పర్యవేక్షణలో బాన్సువాడ టౌన్ ఎస్‌హెచ్‌ఓ టి. శ్రీధర్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ సంతోష్ కుమార్, బాన్సువాడ ఎస్ఐ శిరీష, సిబ్బందితో కలిసి మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ప్రత్యేక దర్యాప్తు చేపట్టారు. సీసీ కెమెరా ఫుటేజీ, ఇతర సాంకేతిక ఆధారాల ఆధారంగా అనుమానితుల కదలికలను గుర్తించి వారిని పట్టుకునేందుకు నిరంతరం నిఘా ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో 02.10.2026న అందిన విశ్వసనీయ సమాచారం మేరకు బొగ్గుగుడిసె చౌరస్తా సమీపంలో వెళుతున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. పోలీసుల విచారణలో వారు గౌలిగూడ కాలనీలో జరిగిన ఇంటి దొంగతనానికి పాల్పడినట్లు వెల్లడించారు. దొంగిలించిన బంగారు, వెండి ఆభరణాలను హైదరాబాద్‌లో విక్రయించేందుకు వెళ్తున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది.

బాధితుడి ఇంటి పక్కనే నివాసం.. పథకం ప్రకారం చోరీ:

ఈ కేసులో నిందితులైన A1 దండుగుల మైసయ్య, A2 దండుగుల ఎల్లయ్య ఇద్దరూ బంధువులు. A1 మైసయ్య బాధితుడి ఇంటి పక్కనే నివాసం ఉండటంతో బాధితుల ఇంటి పరిస్థితులు, వారి రాకపోకలను కొంతకాలంగా గమనిస్తూ ఉండేవాడు. ఇదే క్రమంలో ఇద్దరూ కలిసి వైన్స్ కు వెళ్ళి మద్యం తాగిన అనంతరం, ఈ సంవత్సరం జూన్, జూలై నెలల్లో A1 మైసయ్య (06) దొంగతనం కేసుల్లో జైలుకు వెళ్లిన సమయంలో బెయిల్ కోసం అతని భార్య అప్పులు చేసిన విషయాన్ని చర్చించుకున్నారు. ఆ అప్పులను తీర్చేందుకు డబ్బులు అవసరం కావడంతో ఎలాగైనా దొంగతనం చేయాలని నిర్ణయించుకున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. అదే సమయంలో A1 మైసయ్య బాధితుడి ఇంటికి తాళం వేసి ఉండటాన్ని గమనించాడు. ఇదే సరైన సమయమని భావించిన నిందితులిద్దరూ ఇంటి తాళం పగులగొట్టి లోపలికి ప్రవేశించి, బంగారు, వెండి ఆభరణాలను, నగదు దొంగిలించి అక్కడి నుంచి సైకిల్ మోటార్ పై పరారయ్యారు. ఇద్దరు నిందితులు దండుగుల మైసయ్య, బాన్సువాడ (నిందితుడిపై గతంలో 6 ఇంటి దొంగతనం కేసులు నమోదై ఉన్నాయి. ఇందులో బాన్సువాడ పోలీస్ స్టేషన్ పరిధిలో 4 దొంగతనం కేసులు, గాంధారి పోలీస్ స్టేషన్ పరిధిలో 2 దొంగతనం కేసులు ఉన్నాయి.) దండుగుల ఎల్లయ్య బాన్సువాడ. నిందితుల వద్ద నుండి 31.2 తులాల బంగారు ఆభరణాలు, 3 kg ల వెండి ఆభరణాలు, రూ.9,700/- నగదు, నేరంలో ఉపయోగించిన Hero HF Deluxe మోటార్ సైకిల్, 2 మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కొరకు బిచ్కుంద కోర్టు నందు హాజరుపరచడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. ఈ కేసును ఛేదించడంలో కీలకంగా పని చేసిన బాన్సువాడ డీఎస్పీ పి. విఠల్ రెడ్డి, బాన్సువాడ టౌన్ ఎస్.హెచ్.ఓ టి. శ్రీధర్, సీసీఎస్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్, బాన్సువాడ ఎస్ఐ శిరీష, క్రైమ్ టీం హెడ్ కానిస్టేబుల్ సాయికుమార్, కానిస్టేబుళ్లు పృథ్వీకుమార్, పాండురంగ, సుదర్శన్ రావు, రజిత, సీసీఎస్ సిబ్బంది, హెడ్ కానిస్టేబుల్ మైసయ్య, కానిస్టేబుల్లు జె. రవి, శ్రీనివాస్, స్వామి చేసిన కృషిని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అభినందించారు.

గాంధీజీ ఆశయాలు, విలువలను భావితరాలకు అందించాలి

జిల్లా ఎస్పీ నితికా పంత్

ఆసిఫాబాద్(వుదయం ప్రతినిధి)

కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ నితికా పంత్, ఐపీఎస్ హాజరై మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. మహాత్మా గాంధీజీ భారతదేశానికే కాకుండా ప్రపంచవ్యాప్తంగా అందరికీ స్ఫూర్తినిచ్చిన గొప్ప వ్యక్తి అని జిల్లా ఎస్పీ నితికా పంత్ తెలిపారు. గాంధీజీ పాటించిన సత్యం, అహింస,శాంతి,నైతిక విలువలు నేటి తరానికి ఎంతో అవసరమని అన్నారు. కాలక్రమేణా ఆయన గొప్ప భావాలు, సిద్ధాంతాలపై అవగాహన తగ్గకుండా తల్లిదండ్రులు తమ పిల్లలకు గాంధీజీ జీవితం,ఆశయాలు,సిద్ధాంతాల గురించి తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ అడ్మిన్ వామనమూర్తి,ఆసిఫాబాద్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నీలం రవి,జిల్లా పోలీస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కామారెడ్డి ఆర్ట్స్ కళాశాలలో ఘనంగా గాంధీ, శాస్త్రి జయంతులు

కామారెడ్డి, అక్టోబర్ 2 (వుదయం ప్రతినిధి):-

సత్యం, అహింసలే ఆయుధాలుగా దేశ స్వాతంత్ర్యానికి బాటలు వేసిన జాతిపిత మహాత్మా గాంధీ, సాదాసీదా జీవితం, అత్యున్నత దేశభక్తికి ప్రతిరూపమైన మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతులను ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల, కామారెడ్డిలో శుక్రవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. విజయ్ కుమార్ మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ కె. విజయ్ కుమార్ మాట్లాడుతూ, గాంధీజీ కలలు గన్న 'స్వరాజ్యం' కేవలం రాజకీయ స్వాతంత్ర్యం మాత్రమే కాదని, అది ప్రతి పౌరునిలో నైతిక విలువలు, ఆత్మనిర్భరత, సమానత్వాన్ని పెంపొందించే గొప్ప జీవన విధానం అని కొనియాడారు. ఆనాటి స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తిని, నేటి యువత ఎదుర్కొంటున్న ఆధునిక సవాళ్ల గురించి వివరించారు. 'జై జవాన్ – జై కిసాన్' నినాదంతో దేశానికి అన్నంపెట్టి, రక్షణ కల్పించిన లాల్ బహదూర్ శాస్త్రి గారి నిజాయితీ, నిస్వార్థ సేవలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. నేటి తరంలో దేశభక్తి, సామాజిక బాధ్యత మరువకూడదని, ఆ మహనీయుల ఆశయ సాధనకోసం యువత పునరంకితం కావాలని ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఆయా విభాగాల డీన్లు, ఆచార్యులు, సహాయ ఆచార్యులు, అనుబంధ ఆచార్యులు, అధ్యాపకులు, ఆఫీస్ సిబ్బంది పాల్గొని ఆ మహనీయుల చిత్రపటాలకు నివాళులర్పించారు.

సేవలోనే దైవత్వాన్ని చూస్తున్నా డా. కొత్తపల్లి శ్రీనివాస్

ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి)

ప్రతి మంగళవారం కాగజ్‌నగర్‌లోని కిమ్స్ (KIMS) మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరంలో భాగంగా ఈ వారం క్యాటరాక్ట్ (కంటి శుక్లాలు) సమస్యతో బాధపడుతున్న 19 మందికి శ్రీ కొత్తపల్లి వెంకటలక్ష్మి చంద్రయ్య సర్వీస్ సొసైటీ వ్యవస్థాపకులు డా. కొత్తపల్లి శ్రీనివాస్ – డా. కొత్తపల్లి అనిత తమ సొంత ఖర్చులతో సురక్షిత రవాణా సదుపాయం ఉచిత భోజన వసతి కల్పిస్తూ ఆపరేషన్ల నిమిత్తం బెల్లంపల్లి లయన్స్ కంటి ఆసుపత్రికి పంపించారు ఈ సందర్భంగా డా. కొత్తపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ గత 14సంవత్సరాలుగా మా తల్లిదండ్రుల జ్ఞాపకార్థం వేలాది మందికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించామని ఈ ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆపరేషన్ల ద్వారా తిరిగి చూపు పొందిన ప్రతి ఒక్కరూ కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న తమ చుట్టుపక్కల వారికి సమాచారం అందించి ఈ వైద్య శిబిరాలకు ప్రోత్సహించాలని ప్రమాణం చేయించారు.

ఈ కార్యక్రమంలో ఐ క్యాంప్ ఇంచార్జ్ గోపి మరియు కిమ్స్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికీ చేరేలా కృషి

బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్

బోథ్, వుదయం ప్రతినిధి, అక్టోబరు 2:

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేస్తానని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఆడే గజేందర్ అన్నారు. ప్రజా పాలనలో భాగంగా ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని అవసరమైన వారికి అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. బోథ్ పట్టణంలో ఏడుగురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.5.10 లక్షల విలువైన చెక్కులను శుక్రవారం వారి ఇళ్లకు వెళ్లి స్వయంగా అందజేశారు. లబ్ధిదారుల ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఆర్థికంగా కొంత ఊరట కల్పిస్తుందన్నారు. లింగంపల్లి వంశీకృష్ణకు రూ.1.75 లక్షలు, బారె రాఘవేంద్రకు రూ.1.04 లక్షలు, ఫహిమునిస్స బేగంకు రూ.92 వేలు, కుర్మే గంగాధర్‌కు రూ.24 వేలు, మల్లెపూల నవీన్‌కుమార్‌కు రూ.35 వేలు, అవునూరి నవీన్‌కుమార్‌కు రూ.30 వేలు, మెరుగు సునీతకు రూ.50 వేల చొప్పున చెక్కులు అందజేశారు. తమ ఇళ్లకు వచ్చి ఆర్థిక సహాయం అందించినందుకు లబ్ధిదారులు గజేందర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడంతో పాటు అర్హులకు వాటి ప్రయోజనాలు అందేలా కృషి చేస్తానని గజేందర్ అన్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని, సాధ్యమైన మేరకు పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో బోథ్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మేరుగు భోజన్న, సర్పంచ్ కుర్మే అన్నపూర్ణ మహేందర్, ఉపసర్పంచ్ పూర్ణ విజయరెడ్డి, ఆత్మ చైర్మన్ గోర్ల రాజు యాదవ్, టీపీసీసీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కుర్మే మహేందర్, పీఏసీ సభ్యులు చాట్ల ఉమేష్, గడ్డం సురేందర్, మహ్మద్, రాజు రెడ్డి, మండల అధికార ప్రతినిధి అచ్యుత్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ అబూద్, సున్నపు శ్రీనివాస్, మాజీ బ్లాక్ చైర్మన్ మేరుగు నర్సింహాదాస్, మాజీ ఎంపీటీసీ షేక్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీలో గాంధీ జయంతి

ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి)

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా లోని బెజ్జూర్ గ్రామపంచాయతీలో గాంధీ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. సర్పంచ్ దుర్గం సరోజ తిరుపతి గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భంగా ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. అదేవిధంగా ఎంపీడీవో తహసిల్దార్ కార్యాలయాల్లో గాంధీ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండలంలోని గ్రామపంచాయతీలలో కూడా గాంధీ జయంతి, గ్రామ సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వైకుంఠం, ఉప సర్పంచ్ ఆదర్శ్ ,వార్డు సభ్యులు శ్రీనివాస్ ,రమేష్ ,రాజన్న తిరుపతి అంగన్వాడి టీచర్లు తిరుపతమ్మ ,స్వప్న, పార్వతి ,లలిత ,శారద, రమా శ్రీ ,శ్రీ లత ఆయా గ్రామ పంచాయతీలను సర్పంచులు, ఉప సర్పంచులు ,పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు, అంగన్వాడి టీచర్లు ఉద్యోగులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దేశ సేవే.. మహనీయులకు నిజమైన నివాళి

ఎంపీ గోడం నగేష్

ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, అక్టోబరు 2:

దేశం కోసం జీవితాలను అంకితం చేసిన మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి ఆశయాలను నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలని ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. గాంధీ జయంతి, శాస్త్రి జయంతి సందర్భంగా ఆదిలాబాద్ గాంధీచౌక్‌లో వారికి ఘనంగా నివాళులర్పించారు. ఎంపీ గోడం నగేష్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సాధనలో గాంధీజీ పోషించిన పాత్ర, దేశ నిర్మాణంలో శాస్త్రి అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. దేశం కోసం వారు చూపిన అంకితభావం ప్రతి ఒక్కరికీ ఆదర్శమన్నారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ.. మహనీయుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు వారి ఆశయాలను ఆచరణలో పెట్టడమే వారికి ఇచ్చే నిజమైన గౌరవమన్నారు. దేశ ప్రగతిలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని సూచించారు.

కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పతంగి బ్రహ్మానందం, లాలా మున్నా, అశోక్, జోగు రవి, రాకేష్, శ్రీకాంత్, సతీష్, గంట జీవన్, ముకుంద్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం

- ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, అక్టోబరు 2:

గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని ఎమ్మెల్యే పాయల్ శంకర్ తెలిపారు. ఆదిలాబాద్ రూరల్ మండలంలోని పలు గిరిజన గ్రామాల్లో ఎన్‌డీఎఫ్ నిధులతో చేపట్టనున్న రూ.55 లక్షల విలువైన కమ్యూనిటీ హెడ్ల నిర్మాణ పనులకు శుక్రవారం ఆయన భూమిపూజ చేశారు. చించుఘాట్, పందిరిలోద్ది, అంకాపూర్, లోహారా, టిప్పా, హట్టిగుట్ట గ్రామాల్లో రూ.5 లక్షల చొప్పున, లింగుగూడలో రూ.25 లక్షలతో పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా పాయల్ శంకర్ మాట్లాడుతూ.. గిరిజన ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు రహదారులు, విద్యుత్, తాగునీరు తదితర మౌలిక వసతులను దశలవారీగా కల్పిస్తున్నామని అన్నారు. ఇటీవల ఏర్పాటైన గిరిజన కాలనీల్లో విద్యుత్ కనెక్షన్లు, ఇతర ప్రాథమిక సదుపాయాలు లేని ప్రాంతాలకు త్వరలోనే అవసరమైన వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. గిరిజన యువతకు నైపుణ్యాభివృద్ధి ఎంతో కీలకమని, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాల్లో శిక్షణ అందించి రానున్న పారిశ్రామిక అభివృద్ధిలో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి, యువతకు ఉపాధి, మౌలిక వసతుల కల్పన కోసం తన కృషి నిరంతరం కొనసాగుతుందని పాయల్ శంకర్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దయాకర్, నాయకులు కార్తీక్, విశాల్, ముకుంద్, విట్టల్, గ్రామ పటేళ్లు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

పద్మల్‌పురి కాకో ఆలయ అభివృద్ధికి కృషి

ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

దండేపల్లి: అక్టోబర్ 02 (వుదయం విలేకరి)

దండేపల్లి మండలం గుడిరేవు పద్మల్‌పురి కాకో అమ్మవారిని ఖానాపూర్ ఎమ్మెల్యే,నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ శుక్రవారం దర్శించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులతో సమావేశమై ఆలయ అభివృద్ధి, భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాలపై చర్చించారు.తెలంగాణతో పాటు మహారాష్ట్ర నుంచి కూడా ఆదివాసులు పెద్ద సంఖ్యలో దండారి ఉత్సవాలకు తరలివస్తారని,వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేలా సంబంధిత అధికారులతో మాట్లాడారు.అలాగే రానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని గుడిరేవు వద్ద పుష్కర ఘాట్ ఏర్పాటు చేయాల్సిన అవసరంపై అధికారులతో చర్చించారు. ఎమ్మెల్యే వెంట ఆలయ కమిటీ సభ్యులు, ఆదివాసి నాయకులు ఉన్నారు.

గాంధీ, శాస్త్రి సేవలు చిరస్మరణీయం

ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, అక్టోబరు 2:

మహాత్మా గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని ఏఎంసీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నర్సయ్య పేర్కొన్నారు. గాంధీ, శాస్త్రి జయంతుల సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ.. సత్యం, అహింసా మార్గాల్లో గాంధీజీ సాగించిన పోరాటం దేశ స్వాతంత్ర్య ఉద్యమానికి కొత్త దిశ చూపిందన్నారు. అహింసను ఆయుధంగా చేసుకుని ప్రజల్లో స్వాతంత్ర్య స్ఫూర్తిని రగిలించిన గాంధీజీ సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని పేర్కొన్నారు. నర్సయ్య మాట్లాడుతూ.. 'జై జవాన్–జై కిసాన్' నినాదంతో సైనికులు, రైతుల ప్రాధాన్యాన్ని దేశానికి చాటిచెప్పిన లాల్‌బహదూర్ శాస్త్రి సేవలు ఆదర్శప్రాయమన్నారు. నిజాయితీ, నిరాడంబరత, కర్తవ్యనిష్ఠతో ప్రజాజీవితంలో శాస్త్రి ప్రత్యేక ముద్ర వేశారని పేర్కొన్నారు. గాంధీ, శాస్త్రి ఆశయాలను నేటి తరం స్ఫూర్తిగా తీసుకుని దేశాభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి కృషి చేయాలని వారు సూచించారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ అల్లూరి సంజీవరెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షుడు సాజిద్‌ఖాన్, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బాలూరి గోవర్ధన్‌రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ గిమ్మ సంతోష్, ఓబీసీ విభాగం అధ్యక్షుడు అంబకంటి అశోక్, జిల్లా కాంగ్రెస్ ఆర్గనైజేషన్ ఇన్‌చార్జి బెజ్జంకి అనిల్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఖిజర్‌పాషా, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కామారెడ్డిలో చెన్నై షాపింగ్ మాల్, కిసాన్ షాపింగ్ మాల్ ప్రారంభం

విశిష్ట అతిథిగా పాల్గొని ప్రారంభించిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

కామారెడ్డి, అక్టోబర్ 2 (వుదయం ప్రతినిధి):-

కామారెడ్డి పట్టణంలోని నిజాంసాగర్ చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన ది చెన్నై షాపింగ్ మాల్, నయా కిసాన్ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ విశిష్ట అతిథిగా హాజరై షాపింగ్ మాల్స్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ, కామారెడ్డి పట్టణం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో కొత్తగా వాణిజ్య సంస్థలు, షాపింగ్ మాల్స్ ఏర్పాటు కావడం శుభపరిణామమని అన్నారు. స్థానిక ప్రజలకు నాణ్యమైన వస్తువులు, మెరుగైన సేవలు అందుబాటులోకి రావడంతో పాటు పట్టణంలో వాణిజ్య కార్యకలాపాలు మరింత విస్తరించేందుకు ఇలాంటి సంస్థలు దోహదపడతాయని తెలిపారు. కామారెడ్డి పట్టణంలో వ్యాపార, వాణిజ్య రంగం అభివృద్ధి చెందడం వల్ల స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని షబ్బీర్ అలీ పేర్కొన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు స్థానిక వ్యాపారులకు కూడా కొత్త అవకాశాలు ఏర్పడతాయని అన్నారు. చెన్నై షాపింగ్ మాల్, కిసాన్ షాపింగ్ మాల్ యాజమాన్యాలకు షబ్బీర్ అలీ అభినందనలు తెలిపారు. వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులను సరసమైన ధరలకు అందిస్తూ ప్రజల ఆదరణ పొందాలని ఆకాంక్షించారు. కామారెడ్డి పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, మౌలిక వసతుల కల్పనతో పాటు వ్యాపార, వాణిజ్య రంగం అభివృద్ధికి అనుకూలమైన వాతావరణం ఏర్పడేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, మాజీ డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఐరేని సందీప్ కుమార్, కామారెడ్డి పిఏసిఎస్ చైర్మన్ గూడెం శ్రీనివాస్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు గంప ప్రసాద్, ఇప్ప శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోనె శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజాగౌడ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు భూమని బాలరాజ్, కౌన్సిలర్లు అంజాద్, కన్నయ్య, వాజిద్, జావిద్, కాళ్ల గణేష్, మజీద్, అఖిల, చిట్టిబాబు, గ్యార సాయిలు, లడ్డు, గంగాధర్, అలీబిన్ అబ్దుల్లా, మహేష్, తాటి ప్రసాద్, భూపతి, లక్కపత్ని గంగాధర్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజ్మత్, మైనార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు సిరాజుద్దీన్, ముబషీర్, ఖదీర్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మంత్రి సుమప్రియ, నాగరాణి, శిరీష, నుష్రత్ బేగం, వైద్య కిషన్ రావు, ఎన్ ఎస్ యు ఐ జిల్లా నాయకులు దేవిడ్, అనిరుద్, సుఫియన్ తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా గాంధీ ఆశయాలను కొనసాగించాలి

గాంధీ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు మంతెన జగన్మోహన్ రావు

దండేపల్లి: అక్టోబర్ 02 (వుదయం విలేకరి)

గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం దండేపల్లి మండల కేంద్రములో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు మంచిర్యాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంతెన జగన్మోహన్ రావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ అహింస మార్గంలో స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుడని ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ యంపిపి గడ్డం శ్రీనివాస్,మాజీ వైస్ యంపిపి ఆకుల రాజేందర్, సీనియర్ నాయకులు చీటి సత్యంరావు,మాజీ మున్సిపల్ చైర్మన్లు రావుల ఉప్పలయ్య,సుర్మిళ్ళ వేణు, లక్షెట్టిపేట మున్సిపల్ కౌన్సిలర్లు వడ్డేపల్లి రాజలింగయ్య,బోడ రాజేంద్ర ప్రసాద్,బిరుదుల సత్యనారాయణ,ఉపసర్పంచులు పుట్టపాక తిరుపతి, మర్సుకోల్ల ప్రభాకర్, మడిపెల్లి సాగర్,నక్క చంద్రమౌళి మాజీ యంపిటిసిలు ముత్తె రాజన్న,నెల్కి సుభాష్, బొడ్డు కమలాకర్,మర్సుకోల్ల లచ్చు మాజీ సర్పంచ్ అంబటిపెల్లి రవీందర్,మాజీ పిఏసిఎస్ వైస్ చైర్మన్ నెల్కి వెంకటేశ్వర్లు,పోడేటి లక్ష్మన్ గౌడ్ నాయకులు మాడ దయాకర్,బొమ్మెన మల్లేష్,నలిమెల అశోక్,జాడి ప్రేంసాగర్,దమ్మ సునీల్,ముత్తె కుమారస్వామి, దావూద్ ఖాన్,కమలాకర్, రాజశేఖర్,ఖాదర్,మల్లేష్ తదితరులు

రాజన్న సన్నిధిలో కబడ్డీ కూత!

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడమే లక్ష్యం: ఆది శ్రీనివాస్

వేములవాడ,

అక్టోబరు 02 (వుదయం ప్రతినిధి) :

గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను ప్రోత్సహించి, వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. యువత విద్యతోపాటు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు,రాజన్న సిరిసిల్ల జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేములవాడలో నిర్వహిస్తున్న 52వ రాష్ట్రస్థాయి బాలుర, 36వ రాష్ట్రస్థాయి బాలికల కబడ్డీ పోటీలను శుక్రవారం జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతేతో కలిసి ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఒలింపిక్ జెండాను ఆవిష్కరించి టార్చ్ ర్యాలీ నిర్వహించారు. విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి సుమారు 68 జట్లకు చెందిన 1,300 మందికి పైగా క్రీడాకారులు, కోచ్‌లు, మేనేజర్లు, పీఈటీలు, పీడీలు పోటీల్లో పాల్గొంటున్నారని ఆది శ్రీనివాస్ తెలిపారు. నాలుగు రోజులపాటు జరిగే పోటీలకు హాజరైన వారికి వసతి, భోజన సదుపాయాలు కల్పించినట్లు చెప్పారు. క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు.

సీఎం కప్‌తో ప్రోత్సాహం..

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం యువతను క్రీడల వైపు ప్రోత్సహించేందుకు చర్యలు చేపడుతోందని అన్నారు. గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ప్రతిభను వెలికితీసేందుకు సీఎం కప్ ద్వారా 42 రకాల క్రీడలకు ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ నుంచి ఒలింపిక్స్‌లో పతకాలు సాధించే క్రీడాకారులను తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు..

వేములవాడ ప్రాంతానికి కబడ్డీ, వాలీబాల్, ఖోఖో వంటి గ్రామీణ క్రీడలతో ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. గతేడాది వేములవాడలో రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించామని, అదే స్ఫూర్తితో ఈ ఏడాది బాలురు, బాలికల కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారికి ఉన్నత విద్య, ఉద్యోగాల్లో ప్రయోజనం కలిగేలా ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.పోటీల నిర్వహణలో పోలీస్, రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. క్రీడాకారుల్లో ఉత్సాహం నింపేలా నాలుగు రోజులపాటు పోటీలను పర్యవేక్షిస్తామని తెలిపారు. పోటీల విజయవంతమైన నిర్వహణకు సహకరిస్తున్న కబడ్డీ అసోసియేషన్ ప్రతినిధులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, క్రీడాభిమానులు, ప్రజలకు అభినందనలు తెలిపారు.

జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా 'మహాత్మా గాంధీ జయంతి' వేడుకలు

కామారెడ్డి, అక్టోబర్ 2 (వుదయం ప్రతినిధి):-

జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర మహాత్మా గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీ కీలక పాత్ర పోషించారని, సత్యం, అహింసా సిద్ధాంతాలను ఆయుధాలుగా చేసుకొని ప్రజలను స్వాతంత్ర్య ఉద్యమం వైపు ఏకతాటిపైకి తీసుకుపచ్చారని పేర్కొన్నారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి, సామరస్యం, ఐకమత్యం వంటి విలువలు నేటి సమాజానికి కూడా ఎంతో అవసరమని అన్నారు. మహాత్మా గాంధీజీ ఆశయాలు, సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాలని ఎస్పీ పిలుపునిచ్చారు. సత్యం, అహింస, పరస్పర గౌరవం, సహనం వంటి విలువలను పాటించడం ద్వారా సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, ఐకమత్యం మరింత బలపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ అడ్మిన్ కె. నరసింహ రెడ్డి, కామారెడ్డి డీఎస్పీ ఎస్. మధుసూదన్, ఏఆర్ డీఎస్పీ ఉదయ్ భాస్కర్, ఇన్‌స్పెక్టర్లు సంపత్, బి. నరహరి, సంతోష్‌కుమార్, నవీన్‌తో డీపీఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాత్రికేయుల డిమాండ్లు పరిష్కరించాలి

- **గాంధీ విగ్రహం ముందు టియూడబ్ల్యూజే ఆధ్వర్యంలో 'డిమాండ్స్ డే'**
- **ఆర్డీవో ద్వారా రాష్ట్రపతికి వినతిపత్రం**

నిర్మల్ జిల్లా (వుదయం ప్రతినిధి). 2 అక్టోబర్ 2026

దేశవ్యాప్తంగా పనిచేస్తున్న పాత్రికేయుల డిమాండ్లు పరిష్కరించాలని ఐజేయూ పిలుపుమేరకు టియూడబ్ల్యూజే ఆధ్వర్యంలో గాంధీ జయంతి సందర్భంగా నిర్మల్ జిల్లా కేంద్రంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు కొండూరి రవిందర్ , ప్రధాన కార్యదర్శి భూమయ్య ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌస్ నుండి గాంధీ పార్క్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. గాంధీ పార్క్ వద్ద మహాత్మా గాంధీ విగ్రహం ఎదుట నిరసన చేపట్టారు. మహాత్ముని విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. డిమాండ్స్ డే నిరసన చేపట్టి, ఆర్డీవో దేవిదాస్ ద్వారా రాష్ట్రపతికి వినతిపత్రం అందజేశారు. జిల్లా అధ్యక్షులు కొండూరి రవీందర్ మాట్లాడుతూ... జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా 'పనిచేస్తున్న పాత్రికేయుల డిమాండ్ల దినం'గా పాటిస్తున్నట్లు పేర్కొన్నారు. సమగ్ర మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ రంగాన్ని సమగ్రంగా సమీక్షించి, ఆధునిక యుగానికి అనువైన విధాన సిఫార్సులను రూపొందించడానికి ఒక కొత్త మీడియా కమిషన్‌ను ఏర్పాటు చేయడం అత్యవసరమన్నారు. పాత్రికేయులు, మీడియా సంస్థల భద్రత కోసం ఒక ప్రత్యేక కేంద్ర చట్టాన్ని రూపొందించాలన్నారు.

పత్రికా రంగం భారత ప్రజాస్వామ్యానికి నాల్గవ స్తంభంగా పనిచేస్తుంది. స్వతంత్ర, సురక్షితమైన మీడియా వాతావరణం ప్రజాస్వామ్య ఆరోగ్యానికి పునాది. శారీరక దాడులు, ఏకపక్ష నిర్బంధాలు, ఆన్‌లైన్ వేధింపులు, సంస్థాగత బెదిరింపులను ఎక్కువగా ఎదుర్కొంటున్నారు. మీడియా సిబ్బంది తమ విధులను నిర్భయంగా నిర్వర్తించేలా చూడటానికి, కేంద్ర ప్రభుత్వం పాత్రికేయులను, మీడియా సిబ్బందిని, వార్తా సంస్థలను హింస, అనుచిత అణచివేత నుండి కాపాడే ఒక పటిష్టమైన, స్వతంత్ర జాతీయ చట్టాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. 1955, 1958 చట్టాల కింద మొదటగా హామీ ఇవ్వబడిన ప్రత్యేక రక్షణలను తక్షణమే పునరుద్ధరించాలని కోరారు. జర్నలిస్టుల కు మద్దతుగా సీపీఐ ఐఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా ఉమ్మడి జిల్లా కార్యదర్శి నంది రామయ్య, నిర్మల్ జిల్లా కార్యదర్శి కె.రాజన్న, పిడిఎస్యూ జిల్లా కార్యదర్శి కిరణ్, బిసి ఎస్సి ఎస్టీ సంఘం జిల్లా అధ్యక్షులు వై. సాయన్న, ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రామగిరి రవీందర్, ఆమ్‌ఆద్మీ పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ హైదర్ మద్దతుగా నిరసనలో పాల్గొని వారి గళం విప్పారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐజేయు జాతీయ కౌన్సిల్ గాండ్ల రాజశేఖర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సోమ ప్రమోద్ రెడ్డి, జిల్లా కోశాధికారి ప్రశాంత్, ఉపాధ్యక్షులు మనోజ్, వేణు, అశోక్, రవీందర్, సంయుక్త కార్యదర్శి హనుమాండ్లు, జిల్లా కమిటీ సభ్యులు మధు, రవి కుమార్, రాజేశం, లింగేష్, షిండే మహేష్, గౌతమ్, ఖానాపూర్ ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు సట్ల శంకర్, కైసర్, శాంకేత్, పర్వేజ్, సాజిద్, రాకేష్, ఉస్మాన్ ,శ్రీనివాస్ తదితరులున్నారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీ గంజ్‌లో గాంధీ జయంతి వేడుకలు

కామారెడ్డి, అక్టోబర్ 2 (వుదయం ప్రతినిధి):-

జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ గంజ్‌లో శుక్రవారం గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విక్టర్, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ కొబ్బరికాయ కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విక్టర్ మాట్లాడుతూ, మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలు నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని, స్వచ్ఛత, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రజల భాగస్వామ్యంతో పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పర్వతాలు, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలి

సారపాకలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

సారపాక 2/10/26 వుదయం ప్రతినిధి:

మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని సారపాకలో వాసవి క్లబ్ సారపాక గ్రేటర్ మరియు వాసవి వనిత సారపాక ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సారపాక సెంటర్‌లో ఉన్న జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి వాసవి క్లబ్ ప్రతినిధులు, వాసవి వనిత సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ముందుగా గాంధీజీ విగ్రహం వద్దకు చేరుకున్న వాసవి క్లబ్ సభ్యులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి, పుష్పాంజలి ఘటించి దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీ అందించిన అపారమైన సేవలను స్మరించుకున్నారు. అనంతరం గాంధీజీ జీవిత విశేషాలను, దేశ స్వాతంత్ర్యం కోసం ఆయన చేపట్టిన ఉద్యమాలను, సత్యం, అహింస సిద్ధాంతాల ద్వారా ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చిన విధానాన్ని గుర్తు చేసుకున్నారు.. కార్యక్రమంలో వాసవి క్లబ్ సారపాక గ్రేటర్ అధ్యక్షులు రేపాక సూర్య ప్రకాష్ రావు, వాసవి క్లబ్ VKSP ఇన్‌చార్జ్ కేతేపల్లి ప్రవీణ్, జోన్ చైర్‌పర్సన్ భూమా వెంకట చంద్రశేఖర్, క్లబ్ సభ్యులు పచ్చిపులుసు వెంకట సుబ్బారావు, రాయపూడి రవికుమార్, కంచర్ల వీరభద్రరావు, రేపాక రామమోహన్ రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ ప్రతినిధులు, వాసవి వనిత సభ్యులు, స్థానిక ప్రముఖులు, యువత తదితరులు మహాత్మా గాంధీకి ఘనంగా నివాళులర్పించారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి, సేవా మార్గాలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఆచరించినప్పుడే ఆయనకు నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని వక్తలు పేర్కొన్నారు.

గాంధీజీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

టీపీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ వైస్ చైర్మన్ దుర్గం శేఖర్

ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, అక్టోబరు 2:

హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో నిర్వహించిన మహాత్మా గాంధీ జయంతి వేడుకల్లో టీపీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ వైస్ చైర్మన్ దుర్గం శేఖర్ పాల్గొని గాంధీజీకి ఘన నివాళులు అర్పించారు. గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా దుర్గం శేఖర్ మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి, సామరస్యం, సామాజిక సమానత్వం వంటి విలువలు నేటికీ సమాజానికి మార్గదర్శకమన్నారు. గాంధీజీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, మంత్రులు గడ్డం వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్, మహ్మద్ అజహరుద్దీన్ తదితరులు పాల్గొని గాంధీజీకి నివాళులర్పించారు. టీపీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర నాయకులు, సేవాదళ్, మహిళా కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి : ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంకరి కుమార్ పాలకవర్గం

మంథని, అక్టోబర్ 2: వుదయం ప్రతినిధి

జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రకటించిన పథకాలను వెంటనే అమలు చేయాలని మంథని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంకరి కుమార్ డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గురువారం మంథనిలోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అంకరి కుమార్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న జర్నలిస్టులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఈ అంశాన్ని రాష్ట్రస్థాయిలో దృష్టి సారించి ప్రతి ఒక్క అర్హులైన జర్నలిస్టుకు షరతులు లేకుండా అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని, ఇళ్ల స్థలాలు, 10 లక్షల ఆరోగ్య బీమా కల్పించాలని కోరారు. జర్నలిస్టులపై దాడులను అరికట్టేందుకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని, మంథని ప్రెస్ క్లబ్ శాశ్వత భవనానికి స్థలం, నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. వర్కింగ్ జర్నలిస్టులకు బస్సు పాస్, టోల్ ఫీజు మినహాయింపు, సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పోతరాజు సమ్మయ్య, సహాయ కార్యదర్శి అంజి బాబు, కోశాధికారి తగరం రాజు, సీనియర్ జర్నలిస్టు కొమురోజు చంద్రమోహన్, లక్కాకుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల హామీలను ప్రభుత్వం అమలు చేయాలి

టీయూడబ్ల్యూజే హెచ్ 143
ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బేత రమేష్

ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, అక్టోబరు 2:

జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని టీయూడబ్ల్యూజే హెచ్ 143 ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బేత రమేష్ డిమాండ్ చేశారు. గాంధీ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని ప్రింట్ మీడియా ప్రెస్‌క్లబ్ వద్ద బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోరుతూ పోస్ట్‌కార్డు ఉద్యమం చేపట్టారు. ఈ సందర్భంగా బేత రమేష్ మాట్లాడుతూ జర్నలిస్టుల హెల్త్ కార్డులను పునరుద్ధరించి ఆరోగ్య భద్రత కల్పించాలని, జర్నలిస్టుల సంక్షేమానికి రూ.100 కోట్ల నిధులు కేటాయించాలని కోరారు. అర్హులైన జర్నలిస్టులకు తక్షణమే ఇళ్ల స్థలాలు కేటాయించి, పక్కా ఇళ్లు నిర్మించి పట్టాలు అందించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి ఎన్నికల మేనిఫెస్టోలో జర్నలిస్టులకు ఇచ్చిన హామీలన్నింటినీ ప్రభుత్వం అమలు చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు అన్వర్, ప్రధాన కార్యదర్శి ఎల్.రాజు, జర్నలిస్టు నాయకులు సంతోష్, పోలేపల్లి గజానన్, ప్రేమ్‌సాగర్, శంకర్‌తేజ, ఆకుల కార్తీక్, హమీద్‌ఖాన్, జగన్, శానం ప్రవీణ్, రాము, షిండే గంగాధర్, విజయ్‌రెడ్డి, నాగుల సతీష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

భాద్రపద మాసం షష్టి ప్రత్యేక కుంకుమ పూజలు

అమ్మ వారికి ముడుపు సమర్పణ... కుంకుమ పూజలు

జగిత్యాల అక్టోబర్ 02 (వుదయం ప్రతినిధి)

జగిత్యాల పట్టణ చింతకుంట లోని శ్రీసూర్య ధన్వంతరి ధనలక్ష్మి సహిత దేవాలయంలో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో తేదీ 2 10 2026 భాద్రపద మాసం శుక్రవారం షష్టి పర్వదినాన్ని పురస్కరించుకొని మాతలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేపట్టారు పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వారా ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం అమ్మ వారి ప్రసాదం తాంబూలం ఆలయ పూజారి ఆశీర్వచనంతో అందజేశారు అనంతరం అమ్మ వారికి ముడుపులు కట్టారు ఈ కార్యక్రమంలో దేవాలయ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న వర్కింగ్ ప్రెసిడెంట్ పొద్దాల శ్రీనివాస్ మహిళా సభ్యులు వనజ మంగ సింధూజ కావ్యశ్రీ మానస హర్షిణి అనూష గంగమ్మ అర్చకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు

50 వేల ఆర్థిక సాయం అందజేత

సంపత్ కుటుంబానికి బాల్యమిత్రుల ఆర్థిక చేయూత

మంచిర్యాల /రామకృష్ణాపూర్/అక్టోబర్ 02(వుదయం ప్రతినిధి)

తమ తో విద్యనభ్యసించిన బాల్యమిత్రుడు కలువల సంపత్ కుటుంబానికి 1992–93 ZPHS రామకృష్ణాపూర్ బాల్యమిత్రబృందం అండగా నిలిచింది. మిత్రబృందం సేకరించిన విరాళానికి ట్రస్టు సహకారాన్ని జోడించి రూ.50 వేల ఆర్థిక సాయాన్ని సంపత్ సతీమణి కలువల ప్రియా, కుమారుడు ప్రత్యేక్‌కు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆడెపు కృష్ణకుమార్, గంది సతీష్, ఉప్పరి చంద్రమౌళి, నల్లాల లక్ష్మీనారాయణ, సాయిని తిరుపతి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. సంపత్ తమ మధ్య లేకపోయినా ఆయన కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని మిత్రులు తెలిపారు.బాల్యంలో ఏర్పడిన స్నేహబంధం కాలంతో చెదరదని, మిత్రుడు దూరమైనా అతని కుటుంబానికి అండగా నిలవడం ద్వారా ఆ బంధాన్ని కొనసాగిస్తామని వారు పేర్కొన్నారు. ఆపదలో ఉన్న మిత్ర కుటుంబానికి చేయూతనందించిన ఈ కార్యక్రమం స్నేహానికి, మానవత్వానికి ప్రతీకగా నిలిచింది. సంపత్ ఆత్మకు శాంతి చేకూరాలని మిత్రులు ప్రార్థించారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ విజయరమణ రావు

పెద్దపల్లి, అక్టోబర్ 02 (వుదయం ప్రతినిధి)



నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన 30 మంది లబ్ధిదారులకు రూ. 50.64 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి (సీ.ఎం.ఆర్.ఎఫ్) చెక్కులను మరియు ఎలిగేడు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 13 మంది లబ్ధిదారులకు రూ. 13,01,508/– విలువ గల కళ్యాణ లక్ష్మి చెక్కులను స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేసిన గౌరవ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు గారు.. ఈ కార్యక్రమంలో ఎలిగేడు తహసిల్దార్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్, సింగిల్ విండో చైర్మన్లు, డైరెక్టర్లు, పలు గ్రామాల సర్పంచులు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చేయొద్దు

ఐసిడిఎస్ సూపర్వైజర్ మమత

దండేపల్లి: అక్టోబర్ 02 (వుదయం విలేకరి)

గూడెం, మేదరిపేట గ్రామపంచాయతీల్లో పోషణ మాసంలో భాగంగా శుక్రవారం ప్రత్యేకంగా గ్రామసభ ఏర్పాటు చేసి బాల్య వివాహాలు జరగకుండా ప్రతిజ్ఞ చేయించారు ఐసిడిఎస్ సూపర్వైజర్ మమత.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్య శాఖ మరియు రాష్ట్రీయ బాల్ స్వాస్థ్య కార్యక్రమం (RBSK) బృందాల సమన్వయంతో,0 నుండి 3 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లల శారీరక, మానసిక అభివృద్ధి నమోదు చేస్తామన్నారు. పరిశీలనలో పెరుగుదల లోపాలు లేదా అభివృద్ధి లోపాలు ఉన్నట్లు గుర్తించిన పిల్లలను తక్షణమే అవసరమైన తదుపరి వైద్య సేవలు మరియు చికిత్స కోసం సంబంధిత ఆరోగ్య కేంద్రాలకు రిఫర్ చేస్తామని. పిల్లల భవిష్యత్తు మరియు సరైన ఎదుగుదల కోసం తల్లిదండ్రులు,సంరక్షకులు తమ 0–3 సంవత్సరాల పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు తీసుకువచ్చి,ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ చొప్పదండి అనూష రాజేష్,సెక్రటరీ కళ్యాణ్,ఉప సర్పంచ్ రాజేందర్,వార్డ్ సభ్యులు,గ్రామ ప్రజలు, అంగన్వాడీ టీచర్స్ సుజాత, పుష్ప లత,సుమలత,ఆశా లు పాల్గొన్నారు.

గాంధీ ఆశయాల సాధనకు కృషి చేయాలి

ముత్తారంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు

ముత్తారం అక్టోబర్ 02(వుందయం ప్రతినిధి):

జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ముత్తారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం,ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ,ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సమరంలో మహాత్మా గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. అహింస,సత్యం,సేవా భావం వంటి గాంధీజీ బోధించిన విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు.సమాజ అభివృద్ధికి గాంధీ ఆశయాలు నేటికీ మార్గదర్శకంగా నిలుస్తున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ అల్లాడి యాదగిరిరావు, కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య,వివిధ గ్రామాల కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు,వార్డు సభ్యులు,మాజీ ప్రజాప్రతినిధులు,ఎస్సీ సెల్, బీసీ సెల్, మైనార్టీ సెల్ నాయకులు,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఉపాధ్యక్షుడికి సన్మానం

కోరుట్ల అక్టోబర్ 02 (వుదయం ప్రతినిధి)

ఇటీవల కాంగ్రెస్ పార్టీ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషా ఉపాధ్యక్షులు ఖలీద్ లను జమైతుల్ అలెహిన్ మెట్‌పల్లి ఆధ్వర్యంలో సన్మానించారు సంఘ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషా ఖలీద్ లను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ముస్లిం మైనారిటీలకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని వారు కోరారు ఈకార్యక్రమంలో ఖారీ మహమూద్ ఉల్ హసన్ సాహిబ్ జమియత్ ఉలమా ముత్వల్లి అధ్యక్షులు మౌలానా అబ్దుల్ హమీద్ సాహిబ్ మదరసా అరబియా తజ్వీద్ ఉల్ ఖురాన్ నాజిమ్ హాఫిజ్ అబ్దుల్ అజీజ్ సాహిబ్ జమియత్ ఉలమా ముత్వల్లి ఉపాధ్యక్షులు ముఫ్తి అబూ బకర్ సిద్ధిఖ్ సాహిబ్ జమియత్ ఉలమా ముత్వల్లి ప్రధాన కార్యదర్శి హాఫిజ్ ఉస్మాన్ సాహిబ్ జమియత్ ఉలమా ముత్వల్లి కోశాధికారి తద

వుదయం

అహింసతోనే అఖండ భారతావనికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన మహనీయుడు మహాత్మా గాంధీజీ

జిల్లా సుపరేండెంట్ అఫ్ పోలీస్ అశోక్ కుమార

జగిత్యాల అక్టోబర్ 02 (వుదయం ప్రతినిధి)

మహాత్మాగాంధీ జయంతి వేడుకలు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా సుపరేండెంట్ అఫ్ పోలీస్ అశోక్ కుమార్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం ఎస్పీ మాట్లాడుతూ గాంధీజీ సూచించిన శాంతి అహింస సత్యం మార్గంలో ముందుకు సాగాలని గాంధీ సన్మార్గంలో ప్రయాణిస్తూ నమ్మిన సిద్ధాంతా లను విలువలను నిబద్ధతతో ఆచరించడం వల్ల ఆయన కీర్తి ప్రతిష్టలు విశ్వవ్యాప్తం అయ్యాయ న్నారు స్వాతంత్రం కోసం గాంధీజి చేసిన సేవలు మరువలేనివన్నారు భారతావనికి స్వేచ్ఛా స్వాతంత్యం అందించడం కోసం చేసిన పోరాటా నికి గాంధీజీ ఎంచుకున్న శాంతి అహింస మార్గం భారతీయులకే కాదు యావత్ ప్రపంచానికి మార్గద ర్శకంగా నిలిచిందిన్నారు దేశ అభివృద్ధి కోసం నిస్వార్థంగా మనమందరం సేవలు అందించాలని ఆయన ఆశయాల సాధనకు మనందరం కృషి చేయాలన్నారు గాంధీజీ జీవితం అందరికీ స్ఫూర్తి దాయకం అని ఆయన ఆశయాలను కొనసాగించ డమే మనం ఆయనకు ఇచ్చే నివాళి అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సి ఇన్స్పెక్టర్ అరిఫ్ అలీ ఖాన్ ఆర్ఐ లు వేణు సైదులు ఆర్ఎస్ఐ లు జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు

మహాత్మా జ్యోతిబా పూలే ఓవర్సీస్ విద్యానిధి దరఖాస్తుల గడువు అక్టోబర్ 15 వరకు పొడిగింపు

జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రవీందర్

బీసీ, ఈబీసీ విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

పెద్దపల్లి, అక్టోబర్ 02 (వుదయం ప్రతినిధి)

మహాత్మా జ్యోతిబా పూలే ఓవర్సీస్ విద్యానిధి పథకం 2026 ఆగస్టు/సెప్టెంబర్ దశకు సంబంధించిన దరఖాస్తుల సమర్పణ గడువును మరో 15 రోజులు పొడిగించినట్లు జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రవీందర్ శుక్ర వారం ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 30తో ముగియాల్సిన దరఖాస్తుల గడువును అక్టోబర్ 15, 2026 వరకు పొడిగించినట్లు పేర్కొన్నారు. విదేశాల్లో మాస్టర్స్, డాక్టరల్ స్థాయిలో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే అర్హత కలిగిన బీసీ, ఈబీసీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. పథకానికి దరఖాస్తు చేసుకునే విద్యార్థుల కుటుంబ వార్షిక ఆదాయం అన్ని వనరులు కలిపి రూ.5 లక్షల కంటే తక్కువగా ఉండాలని, దరఖాస్తు సమయంలో అభ్యర్థి వయస్సు 35 సంవత్సరాలు దాటకూడ దని తెలిపారు. డిగ్రీలో 60 శాతానికి పైగా మార్కులు సాధించి ఉండాలని పేర్కొన్నారు. అదేవిధంగా GREలో 260 మార్కులు లేదా GMATలో 500 మార్కులు, వీటిలో ఏదో ఒక పరీక్షలో నిర్దేశిత మార్కులు సాధించి ఉండాలని తెలిపారు. TOEFLలో 60 మార్కులు లేదా IELTSలో 6.0 బ్యాండ్ లేదా PTEలో 50 మార్కులు, వీటిలో ఏదో ఒక పరీక్షలో అర్హత సాధించి ఉండాలని పేర్కొన్నారు.

అర్హత కలిగిన విద్యార్థులు గడువు ముగిసేలోపు దరఖాస్తు చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రవీందర్ కోరారు. రిజిస్ట్రేషన్, దరఖాస్తు విధానం, అర్హతలు, ఇతర పూర్తి వివరాల కోసం www.telanganaepass.cgg.gov.in వెబ్‌సైట్‌ను సంద ర్శించాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

గాంధీ జయంతి సందర్భంగా మహాత్మా గాంధీకి ఘన నివాళులు

పెద్దపల్లి, అక్టోబర్ 02 (వుదయం ప్రతినిధి)

జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని పెద్ద పల్లిలో వారి క్యాంప్ ఆఫీసులో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి గారు పాల్గొని మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ అహింస, సత్యాగ్రహం, శాంతి మార్గాల ద్వారా దేశ స్వాతంత్ర్య సాధనలో కీలక పాత్ర పోషించారని అన్నారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస, సేవా మార్గాలు నేటి సమాజా నికి కూడా స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. గాంధీజీ ఆశయా లను ప్రతి ఒక్కరూ ఆచరించాలని, సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, ఐక్యతను పెంపొందించేందుకు కృషి చేయాలని దాసరి మనోహర్ రెడ్డి గారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్, కౌన్సిలర్ వెన్నం సుజాత రవీందర్, మండల అధ్యక్షుడు మార్కు లక్ష్మణ్, ఐరెడ్డి వెంకటరెడ్డి, రాంరెడ్డి, మల్లేష్, దేవయ్య, సుల్తానాబాద్ పట్టణ అధ్యక్షుడు గుణపతి, మాజీ ఎంపీపీ ప్రవంతి మోహన్ రావు, నూనేటి సంపత్ యాదవ్, మాజీ pacs చైర్మన్ జూపల్లి సందీప్, టిఆర్ఎస్ నాయకులు తీగల సదయ్య, సలేంద్ర రాములు, బాలసాని ఈశ్వర్ గౌడ్, పెంచాల శ్రీధర్, పూదరి చంద్రశేఖర్, మధు, ధర్మపురి, శ్రీకాంత్, కుక్క మనోజ్, నాయకులు ఉన్నారు.

గాంధీ బాటలో నడవాలి

పెద్దపల్లి, అక్టోబర్ 02 (వుదయం ప్రతినిధి)

మహాత్మాగాంధీ చూపిన మార్గంలో నడుస్తూ శాంతి, అహింసా సిద్ధాంతాలను అనుసరించాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ కొలిపాక శ్రీనివాస్ సూచించారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం పెద్దపల్లి పట్టణంలోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించా లని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ కుక్క శ్రావణ్‌కు మార్, కౌన్సిలర్ కొలిపాక సంపత్, కుక్క అశోక్, కుక్క కనకరాజు, ఎండీ షఫీ, నూనె వెంకటేష్, కుక్క అభినవ్, తిరుమల్, తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీ జీవితం ఆదర్శం

సత్యం.. అహింస మార్గాలను అనుసరించాలి

జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే

రాజన్న సిరిసిల్ల అక్టోబర్ 02 (వుదయం ప్రతినిధి) :

జాతిపిత మహాత్మాగాంధీ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అన్నారు. గాంధీజీ జయంతిని పురస్కరించుకుని గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి ఎస్పీ పూలమాల వేసి నివాళ లర్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మాగాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. సత్యం, అహింస సిద్ధాంతాలతో గాంధీజీ దేశ ప్రజలను ఏకతాటిపైకి తీసుకొచ్చారని పేర్కొన్నారు. గాంధీజీ నమ్మిన సిద్ధాంతాలు, విలువ లను నిబద్ధతతో ఆచరించడం వల్లే ఆయన కీర్తి, ప్రతిష్ఠలు ప్రపంచవ్యా ప్తంగా చిరస్థాయిగా నిలిచిపోయాయని తెలిపారు. ఈకార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఆర్ఐలు సురేష్, రమేష్, సీఐలు మోగిలి, మధుకర్, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కూరగాయల సాగుతో అధిక దిగుబడి.. ఉద్యాన శాఖ రాయితీలతో రైతులకు అదనపు ఆదాయం

- **సూపర్ ఎల్‌నినో పరిస్థితుల్లో కూరగాయల సాగుకు రైతులు ముందుకు రావాలి**
- **మండల ఉద్యాన విస్తరణ అధికారి బోడుకల రాము**

పెద్దపల్లి, అక్టోబర్ 02 (వుదయం ప్రతినిధి)

రామగుండం మండలంలోని మల్కాపూర్, జనగామ శివార్ల లోని వివిధ కూరగాయల సాగు క్షేత్రాలను మండల ఉద్యాన విస్తరణ అధికారి బోడుకల రాము ఈరోజు సందర్శించి, కూరగాయల సాగులో ఆధునిక పద్ధతులు, అధిక దిగుబడులు, ఉద్యాన శాఖ ద్వారా అందిస్తున్న వివిధ రాయితీ పథకాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతు శ్రీ సాయం నాగరాజు & సంగీత సాగు చేస్తున్న దొండ టమాటా, బీర, బోడ కాకర, కీరా, సొరకాయ చిక్కుడు పంటలను పరిశీలించారు. ఈ పంటలు అధిక దిగు బడినిస్తూ పెద్దపల్లి & గోదావరిఖని మార్కెట్‌లో మంచి ధరలు లభించడంతో రైతుకు మంచి ఆదాయం వస్తోందని తెలిపారు. అలాగే వెదుర కర్రలను ఆధారంగా చేసుకుని సాగు చేస్తున్న దొండకాయ పంటను పరిశీలించారు. కూర గాయల సాగులో ఆధార కర్రల ఏర్పాటుకు ఉద్యాన శాఖ ద్వారా హెక్టారుకు రూ.10,000 వరకు రాయితీ, శాశ్వత పందిళ్ల నిర్మాణానికి హెక్టారుకు రూ.1.00 లక్ష వరకు రాయితీ అందిస్తున్నట్లు తెలిపారు. మల్చింగ్ షీట్‌కు హెక్టారుకు రూ.20,000 వరకు రాయితీతో పాటు టమాటా, మిరప, వంకాయ, క్యాబేజీ, కాలీఫ్లవర్, క్యాప్సికమ్ తదితర

కూరగాయల నాణ్యమైన నాట్లను ఉచితంగా అందిస్తున్నట్లు వివరించారు. పంటల అంతర కృషి పనుల కోసం మినీ ట్రాక్టర్లు, పవర్ స్ప్రేయర్లు వంటి వ్యవసాయ యంత్రాలను 50 శాతం రాయితీపై అందిస్తున్నట్లు తెలిపారు.

ప్రస్తుతం నెలకొన్న సూపర్ ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో తక్కువ నీటితో సాగు చేయగల కూరగాయల పంటలను ప్రోత్సహించాలని సూచించారు. నీటి వనరులను పొదుపుగా వినియోగించుకుంటూ కూరగాయల సాగు ద్వారా రైతులు అధిక దిగుబడులు, మెరుగైన ఆదాయం పొందవచ్చని తెలిపారు.అలాగే కూరగాయ పంటలు సాగు చేసే రైతులకు బిందు(డ్రిప్)& తుంపర సేద్యం(స్ప్రింక్లర్లు) పరికరాలు రేయితీ పై అందుబాటులో ఉన్నాయి. ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ఉద్యాన శాఖ అందిస్తున్న వివిధ రాయితీ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకుని కూర గాయల సాగు విస్తీర్ణాన్ని పెంచుకోవాలని మండల ఉద్యాన విస్తరణ అధికారి బోడుకల రాము కోరారు. కార్యక్రమంలో రైతులు శ్రీ సాయం నాగరాజు, కోరే సంగీత పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడాకారులే దేశ ప్రతిష్ట పెంచేది

కోరుట్ల అక్టోబర్ 02 (వుదయం ప్రతినిధి)

కోరుట్ల మినీ స్టేడియంలో అంతర్ జిల్లాల పోటీలను ప్రారం భించిన నిజామాబాద్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రెటరీ రాష్ట్ర అబ్జర్వర్ రాజా గౌడ్ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి సంయుక్తంగా జెండా ఊపి పోటీలను ప్రారంభిం చారు అనంతరం క్రీడాకారులు ఉద్దేశించి వారు మాట్లాడుతూ చిన్నప్పటి నుంచి పిల్లలకు క్రీడల పట్ల ఆసక్తిని పెంచేలా తల్లిదం డ్రులు చూడాలని కోరారు నవంబర్ లో 14,16 తేదీలలో హైద రాబాద్ లో జరిగే అంతర్ జిల్లాల పోటీల కొరకు శుక్రవారం కోరుట్ల మినీ స్టేడియంలో చక్కటి ప్రతిభ కనబరిచిన క్రీడాకారు లను ఎంపిక చేయడం జరిగిందని అలాగే ఈనెల 11వ తేదీన జరిగే సబ్ జూనియర్ రాష్ట్ర స్థాయి పోటీలు కొమురం భీం ఆసిఫా బాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు చిన్నారి విద్యార్థులను ఎంపిక చేయడం జరిగిందని ఇట్టి పోటీల్లో అండర్ 10/12/14/16 బాల బాలికలకు 340 మంది క్రీడాకారులు పాల్గొన్నారు రన్నింగ్ లాంగ్ జంప్ షాట్ పుట్ జావిలిత్రో వివిధ క్రీడ పోటీలు నిర్వహించడం జరిగిందని గెలుపొందిన క్రీడాకారు లకు ప్రశంసా పత్రములు మెరిట్ సర్టిఫికెట్లు పథకములు అందించారు జగిత్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి తెలిపారు ఈ కార్యక్ర మంలో అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు గజలి రాందాస్ బి కొమురయ్య ఎం ప్రశాంత్ రవీందర్ సిహెచ్ శంకర్ ఏం రాజు ప్రకాష్ సాగర్ ఎం కార్తీక్ జిల్లా క్రీడ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు నవీన్ కుమార్ సీనియర్ క్రీడా ఉపాధ్యాయులు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

కలం గళమెత్తింది.. గాంధీ విగ్రహం ఎదుట జర్నలిస్టుల నిరసన

పెద్దపల్లి, అక్టోబర్ 02 (వుదయం ప్రతినిధి)

జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయూ) పిలుపు మేరకు దేశవ్యా ప్తంగా నిర్వహించిన 'డిమాండ్స్ డే'లో భాగంగా శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జర్నలిస్టులు నిరసన చేపట్టారు. సుభాష్‌నగర్‌లోని గాంధీ విగ్రహం వద్ద టీయూడబ్ల్యూజే–ఐజేయూ జిల్లా శాఖ అధ్యక్షుడు మల్లవర్జుల వంశీ విద్యానంద్, ప్రధాన కార్యదర్శి నారాయణదాసు అశోక్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు వంశీ మాట్లాడుతూ..బెంగళూరులో ఇటీవల జరిగిన ఐజేయూ జాతీయ కార్యవర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చినట్లు తెలిపారు. జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక కేంద్ర చట్టం తీసుకు రావాలని, ప్రస్తుత మీడియా పరిస్థితులపై సమగ్ర సమీక్ష కోసం కొత్త మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే జిల్లా ప్రధాన కార్యదర్శి నారాదాసు అశోక్ మాట్లాడుతూ.. 1955 నాటి వర్కింగ్ జర్నలిస్ట్స్ చట్టం, 1958 నాటి వేతనాల చట్టాల స్థానంలో కొత్త కార్మిక చట్టాలు అమల్లోకి రావడంతో జర్నలిస్టుల ఉద్యోగ భద్రత, చట్టబద్ధ మైన పని పరిస్థితులు, ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలు బలహీ నపడ్డాయని పేర్కొన్నారు. జర్నలిస్టులకు గతంలో ఉన్న

ప్రత్యేక చట్టపరమైన రక్షణలను పునరుద్ధరించాలని కోరారు. మజితియా వేతన మండలి ఏర్పాటై దాదాపు రెండు దశాబ్దాలు పూర్తయిన నేపథ్యంలో పెరుగుతున్న జీవన వ్యయాలకు అనుగుణంగా ముద్రిత, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా సిబ్బందికి వర్తించేలా కొత్త వేతన మండలిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన జర్నలి స్టులందరికీ ఇళ్లు, ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జిల్లా కమిటీ. మండల కమిటీ సభ్యులు.వీరమల్ల విద్యాసాగర్‌రావు, ఈదునూరి జైపాల్ కార్యవర్గ సభ్యులు తిరుమల సురేష్, రమేష్, ప్రవీణ్‌రెడ్డి, సాక్షి శ్రీనివాస్, మోదంపల్లి సాగర్, ఆరెల్లి మల్లేష్, కొలిపాక కృష్ణ, లింగమూర్తి, నరసయ్య, సాక్షి రాజు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

గాంధీ జయంతి వేడుకలు

గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మున్సిపల్ చైర్‌పర్సన్ వసంత తిరుమల

కోరుట్ల అక్టోబర్ 02 (వుదయం ప్రతినిధి)

మహాత్మా గాంధీ జయంతి ని పురస్కరించుకొని కోరుట్ల మున్సిపల్ అధ్యర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు నిర్వ హించారు ఈ సందర్భంగా కోరుట్ల పట్టణ మెట్ పల్లి రోడ్డు ముత్యాల వాడ వద్ద గల గాంధీ విగ్రహానికి మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ మహమ్మద్ షాహెద్ ఉల్ అహద్ పలువురు కౌన్సిలర్స్ కో ఆప్షన్ సభ్యులు మున్సిపల్ అధికారులు వివిధ హోదాల నాయకులు పాల్గొని పూల మాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు పట్టణ నాయకులు శానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ పుర ప్రముఖులు పాల్గొని బాపూజీ సేవలను స్మరించుకున్నారు.

గాంధీ జయంతి రోజున ప్రభుత్వ సెలవును ధిక్కరించి పాఠశాల నిర్వహణ

పట్టించుకోని విద్యాశాఖ అధికారులు

పెద్దపల్లి, అక్టోబర్ 02 (వుదయం ప్రతినిధి)

గాంధీ జయంతి సందర్భంగా ప్రభుత్వం ప్రకటించిన సెలవును పట్టించుకోకుండా పెద్దపల్లి జిల్లాలోని వివిధ పాఠ శాలలు నిర్వహించడంపై ABVP జిల్లా కన్వీనర్ బండి రాజ శేఖర్ ఆగ్రహం వ్యక్తం చేశాడు ఈ సందర్భంగా బండి రాజశే ఖర్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలోని వివిధ పాఠశాలలు ముఖ్యంగా గోదావరిఖనిలోని నారాయణ శ్రీ చైతన్య వివిధ పాఠశాలలు గాంధీ జయంతి సందర్భంగా ప్రభుత్వ సెలవు ప్రకటించినప్పటికీ ప్రభుత్వంతో సంబంధం లేకుండా పాఠ శాలను నిర్వహిస్తున్నప్పటికీ సంబంధిత విద్యాశాఖ అధికా రులు పట్టించుకోకపోవడం లేదు రాజశేఖర్ ప్రశ్నించారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తున్న విద్యాసంస్థలపై

వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సెలవు నిబంధనలను కఠినంగా అమలు చేయాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధి కారులపై కూడా తగిన చర్యలు తీసుకోవాలని ABVP డిమాండ్ చేశాడు

పోరండ్ల గ్రామంలో స్వచ్ఛత హి సేవా వి బి జి రామ్ జీ ప్రత్యేక గ్రామసభ

జగిత్యాల అక్టోబర్ 02 (వుదయం ప్రతినిధి)

జగిత్యాల రూరల్ మండలం పోరండ్ల గ్రామంలో నిర్వహిం చిన స్వచ్ఛత హి సేవా వి బి జి ఆర్ ఎం ప్రత్యేక గ్రామసభ కార్యక్ర మంలో అదనపు కలెక్టర్ బి రాజ గౌడ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా గ్రామంలో పారిశుధ్య నిర్వహణ పరిసరాల పరిశు భ్రత ప్రజల భాగస్వామ్యంతో స్వచ్ఛత కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టే అంశాలపై చర్చించారు గ్రామాభివృద్ధికి సంబంధించిన వివిధ అంశాలపై గ్రామస్థుల అభిప్రాయాలను తెలుసుకుని గ్రామసభలో ప్రజలు చురుకుగా పాల్గొని తమ సమ స్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు ప్రజల భాగస్వామ్యంతో గ్రామాలను పరిశుభ్రంగా ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సమర్థ వంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు గ్రామంలో పారిశుధ్యం తడి పొడి చెత్త నిర్వహణ పరిశుభ్రమైన పరిసరాల పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు అనంతరం మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి రవిబాబు గ్రామ సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి ఇతర అధికారులు ప్రజాప్రతిని ధులు గ్రామస్థులు పాల్గొన్నారు.

వన్యప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

మంథని ఎఫ్ఆర్ఓ ఎం.వి. నాయక్

మంథని, అక్టోబర్ 2:

వన్యప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని మంథని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎం.వి. నాయక్ అన్నారు. పెద్దపల్లి డీఎఫ్ఓ ఆదేశాల మేరకు శుక్రవారం ఖాన్‌సాయిపేట, భట్‌పల్లి గ్రామాల్లో కార్డన్ సెర్చ్, రైడ్ నిర్వహించారు. అనంతరం గ్రామస్తులకు వన్యప్రాణి వారోత్సవా లపై అవగాహన కల్పించారు. అడవులను నరికివేయడం, వన్యప్రాణు లను వేటాడడం చట్టరీత్యా నేరమని తెలిపారు. అటవీ సంపద, వన్య ప్రాణుల పరిరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపుని చ్చారు. శివ్వారం వన్యప్రాణి అభయారణ్యంలో క్లీనింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఏక్లాస్‌పూర్ అటవీ ప్రాంతంలోనూ ప్రజలకు అవగా హన కల్పించారు. కార్యక్రమంలో పెద్దపల్లి ఎఫ్ఆర్ఓ టి. సతీష్‌కు మార్‌తో పాటు రెండు రేంజ్‌ల డిప్యూటీ రేంజ్ అధికారులు, సెక్షన్ అధి కారులు, బీట్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

పట్టా.. పహాణీ.. రిజిస్ట్రేషన్ ఉన్నా భూభారతిలో నమోదు కాలేదు

అధికారుల చుట్టూ తిరుగుతున్నా పరిష్కారం కాలేదని రైతు ఆవేదన

మంథని, అక్టోబర్ 2: వుదయం ప్రతినిధి

పట్టా, పహాణీ, రిజిస్ట్రేషన్ పత్రాలు ఉన్న ప్పటికీ తన భూమి భూభారతి పోర్టల్‌లో నమోదు కాలేదని మంథనికి చెందిన రైతు మంథని రాజగోపాల్ ఆవేదన వ్యక్తం చేశారు. మంథని మండలం, మంథని గ్రామంలోని సర్వే నంబర్లు 1112/A, 1112/B, 1112/C, 1112/Dలో మొత్తం 2 ఎకరాల భూమి తనకు చెందిందని తెలిపారు. ఈ భూమి 19-12-2011న దాక్యుమెంట్ నంబర్ 2209/2011తో మంథని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ అయిందని పేర్కొన్నారు. పట్టా, పహాణీల్లోనూ తన పేరే పట్టాదారుగా నమోదై ఉందన్నారు. సదరు భూమి దేవాదాయ భూమి కాదని మంథని దేవాదాయ శాఖ ఇన్‌చార్జి 26-08-2020న లిఖితపూర్వకంగా ధ్రువీ కరించినట్లు తెలిపారు. అయినప్పటికీ భూభారతి పోర్టల్‌లో తన భూమి నమోదు కాకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నానని వాపోయారు. ఈ విషయంపై పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలో పలుమార్లు వినతిప త్రాలు సమర్పించినా సమస్య పరిష్కారం కాలేదన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, నీసీఎల్ఏ స్పందించి తన 2 ఎకరాల భూమిని భూభార తిలో నమోదు చేయించాలని రాజగోపాల్ విజ్ఞప్తి చేశారు.

అయ్యా మహాప్రభూ సీఎం గారూ.. జర్నలిస్టులకు క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు ఇవ్వండి!

- **పోస్ట్‌కార్డు ఉద్యమంతో ప్రభుత్వానికి జర్నలిస్టుల విజ్ఞప్తి**
- **అర్హులైన ప్రతి జర్నలిస్టుకు వైద్య భద్రత కల్పించాలి**

రాజన్న సిరిసిల్ల, అక్టోబరు 02 (వుదయం ప్రతినిధి) :

అర్హులైన జర్నలిస్టులందరికీ ప్రభుత్వం వెంటనే క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు మంజూరు చేసి, వారికి మెరుగైన వైద్య భద్రత కల్పించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (TUWJ H-143), తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్స్ యూనియన్ (టెంజు) రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీలు డిమాండ్ చేశాయి. రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి మామిడి సాగర్ పిలుపు మేరకు రాష్ట్ర ఉపాధ్యక్షులు,జిల్లా అధ్యక్షుడు సయ్యద్ లాయక్ పాషా ఆధ్వర్యంలో శుక్రవారం సిరిసి ల్లలో పోస్ట్‌కార్డు ఉద్యమం నిర్వహించారు.జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని సిరిసిల్ల పట్టణంలోని గాంధీ విగ్రహానికి జర్నలిస్టులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విగ్రహం ఎదుట జర్నలిస్టులకు హెల్త్ కార్డులు వెంటనే మంజూరు చేయాలని తెలిపారు. జర్నలిస్టులు, వారి కుటుంబాల వైద్య అవసరాలను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా పరిగణిం చాలని కోరారు. అనంతరం జర్నలిస్టులు సిరిసిల్ల హెడ్ పోస్టాఫీ సుకు చేరుకుని ప్రత్యేకంగా పోస్ట్‌కార్డులపై తమ డిమాండ్‌ను నమోదు చేశారు. "అర్హులైన జర్నలిస్టులందరికీ క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు వెంటనే మంజూరు చేయాలి" అనే ప్రధాన డిమాండ్‌తో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పోస్టుకార్డులను పంపించారు. జర్నలి స్టులు విధి నిర్వహణలో ఎదుర్కొనే ఒత్తిళ్లు, ప్రమాదాలను దృష్టిలో పెట్టుకుని వారి ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం పటిష్ఠ చర్యలు తీసు కోవాలని నాయకులు కోరారు. అర్హత ఉన్న ప్రతి జర్నలిస్టుకు ఎలాంటి నగదు చెల్లింపులు లేకుండా ఆసుపత్రుల్లో వైద్య సేవలు పొందే విధంగా క్యాష్‌లెస్ హెల్త్ కార్డు సదుపాయాన్ని త్వరితగ తిన అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.జర్నలిస్టులతో పాటు వారి కుటుంబ సభ్యులకు కూడా వైద్య భద్రత అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు, కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సామల గట్టు,వైస్ ప్రెసిడెంట్ ప్రసాద్ రెడ్డి, అనిల్ రావు, పట్టణ అధ్యక్షుడు ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి రఘువీర్, మల్లిక్, తంగళ్ళపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్, వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నరసయ్య, ప్రధాన కార్యదర్శి సయ్యద్ అలీ, బాలరాజు,బాబు,నాగరాజు వివిధ మండలాల జర్నలిస్టులు, టియుడబ్ల్యూజే టెంజు జిల్లా నాయకులు, కార్యవర్గ సభ్యులు, సీనియర్ జర్నలిస్టులు, పాల్గొన్నారు.

వుదయం

అహింసతోనే అఖండ భారతావనికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన మహనీయుడు మహాత్మా గాంధీజీ

జిల్లా సుపరేండెంట్ అఫ్ పోలీస్ అశోక్ కుమార

జగిత్యాల అక్టోబర్ 02 (వుదయం ప్రతినిధి)

మహాత్మాగాంధీ జయంతి వేడుకలు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా సుపరేండెంట్ అఫ్ పోలీస్ అశోక్ కుమార్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం ఎస్పీ మాట్లాడుతూ గాంధీజీ సూచించిన శాంతి అహింస సత్యం మార్గంలో ముందుకు సాగాలని గాంధీ సన్మార్గంలో ప్రయాణిస్తూ నమ్మిన సిద్ధాంతాలను విలువలను నిబద్ధతతో ఆచరించడం వల్ల ఆయన కీర్తి ప్రతిష్టలు విశ్వవ్యాప్తం అయ్యాయన్నారు స్వాతంత్రం కోసం గాంధీజి చేసిన సేవలు మరువలేనివన్నారు భారతావనికి స్వేచ్ఛా స్వాతంత్యం అందించడం కోసం చేసిన పోరాటానికి గాంధీజీ ఎంచుకున్న శాంతి అహింస మార్గం భారతీయులకే కాదు యావత్ ప్రపంచానికి మార్గదర్శకంగా నిలిచిందిన్నారు దేశ అభివృద్ధి కోసం నిస్వార్థంగా మనమందరం సేవలు అందించాలని ఆయన ఆశయాల సాధనకు మనందరం కృషి చేయాలన్నారు గాంధీజీ జీవితం అందరికీ స్ఫూర్తి దాయకం అని ఆయన ఆశయాలను కొనసాగించడమే మనం ఆయనకు ఇచ్చే నివాళి అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్పి ఇన్స్పెక్టర్ అరిఫ్ అలీ ఖాన్ ఆర్ఐ లు వేణు సైదులు ఆర్ఎస్ఐ లు జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు

మహాత్మా జ్యోతిబా పూలే ఓవర్సీస్ విద్యానిధి దరఖాస్తుల గడువు అక్టోబర్ 15 వరకు పొడిగింపు

జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రవీందర్

బీసీ, ఈబీసీ విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

పెద్దపల్లి, అక్టోబర్ 02 (వుదయం ప్రతినిధి)

మహాత్మా జ్యోతిబా పూలే ఓవర్సీస్ విద్యానిధి పథకం 2026 ఆగస్టు/సెప్టెంబర్ దశకు సంబంధించిన దరఖాస్తుల సమర్పణ గడువును మరో 15 రోజులు పొడిగించినట్లు జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రవీందర్ శుక్ర వారం ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 30తో ముగియాల్సిన దరఖాస్తుల గడువును అక్టోబర్ 15, 2026 వరకు పొడిగించినట్లు పేర్కొన్నారు. విదేశాల్లో మాస్టర్స్, డాక్టరల్ స్థాయిలో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే అర్హత కలిగిన బీసీ, ఈబీసీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. పథకానికి దరఖాస్తు చేసుకునే విద్యార్థుల కుటుంబ వార్షిక ఆదాయం అన్ని వనరులు కలిపి రూ.5 లక్షల కంటే తక్కువగా ఉండాలని, దరఖాస్తు సమయంలో అభ్యర్థి వయస్సు 35 సంవత్సరాలు దాటకూడదని తెలిపారు. డిగ్రీలో 60 శాతానికి పైగా మార్కులు సాధించి ఉండాలని పేర్కొన్నారు. అదేవిధంగా GREలో 260 మార్కులు లేదా GMATలో 500 మార్కులు, వీటిలో ఏదో ఒక పరీక్షలో నిర్దేశిత మార్కులు సాధించి ఉండాలని తెలిపారు. TOEFLలో 60 మార్కులు లేదా IELTSలో 6.0 బ్యాండ్ లేదా PTEలో 50 మార్కులు, వీటిలో ఏదో ఒక పరీక్షలో అర్హత సాధించి ఉండాలని పేర్కొన్నారు.

అర్హత కలిగిన విద్యార్థులు గడువు ముగిసేలోపు దరఖాస్తు చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రవీందర్ కోరారు. రిజిస్ట్రేషన్, దరఖాస్తు విధానం, అర్హతలు, ఇతర పూర్తి వివరాల కోసం www.telanganaepass.cgg.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

గాంధీ జయంతి సందర్భంగా మహాత్మా గాంధీకి ఘన నివాళులు

పెద్దపల్లి, అక్టోబర్ 02 (వుదయం ప్రతినిధి)

జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని పెద్దపల్లిలో వారి క్యాంప్ ఆఫీసులో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి గారు పాల్గొని మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ అహింస, సత్యాగ్రహం, శాంతి మార్గాల ద్వారా దేశ స్వాతంత్ర్య సాధనలో కీలక పాత్ర పోషించారని అన్నారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస, సేవా మార్గాలు నేటి సమాజానికి కూడా స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని, సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, ఐక్యతను పెంపొందించేందుకు కృషి చేయాలని దాసరి మనోహర్ రెడ్డి గారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్, కౌన్సిలర్ వెన్నం సుజాత రవీందర్, మండల అధ్యక్షుడు మార్కు లక్ష్మణ్, ఐరెడ్డి వెంకటరెడ్డి, రాంరెడ్డి, మల్లేష్, దేవయ్య, సుల్తానాబాద్ పట్టణ అధ్యక్షుడు గుణపతి, మాజీ ఎంపీపీ స్రవంతి మోహన్ రావు, నూనేటి సంపత్ యాదవ్, మాజీ pacs చైర్మన్ జూపల్లి సందీప్, టిఆర్ఎస్ నాయకులు తీగల సదయ్య,సలేంద్ర రాములు, బాలసాని ఈశ్వర్ గౌడ్, పెంచాల శ్రీధర్, పూదరి చంద్రశేఖర్, మధు, ధర్మపురి, శ్రీకాంత్, కుక్క మనోజ్, నాయకులు ఉన్నారు.

గాంధీ బాటలో నడవాలి

పెద్దపల్లి, అక్టోబర్ 02 (వుదయం ప్రతినిధి)

మహాత్మాగాంధీ చూపిన మార్గంలో నడుస్తూ శాంతి, అహింసా సిద్ధాంతాలను అనుసరించాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ కొలిపాక శ్రీనివాస్ సూచించారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం పెద్దపల్లి పట్టణంలోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ కుక్క శ్రావణ్‌కుమార్, కౌన్సిలర్ కొలిపాక సంపత్, కుక్క అశోక్, కుక్క కనకరాజు, ఎండీ షఫీ, నూనె వెంకటేష్, కుక్క అభినవ్, తిరుమల్, తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల సాగుతో అధిక దిగుబడి.. ఉద్యాన శాఖ రాయితీలతో రైతులకు అదనపు ఆదాయం

- **సూపర్ ఎల్‌నినో పరిస్థితుల్లో కూరగాయల సాగుకు రైతులు ముందుకు రావాలి**
- **మండల ఉద్యాన విస్తరణ అధికారి బోడుకల రాము**

పెద్దపల్లి, అక్టోబర్ 02 (వుదయం ప్రతినిధి)

రామగుండం మండలంలోని మల్కాపూర్, జనగామ శివార్ల లోని వివిధ కూరగాయల సాగు క్షేత్రాలను మండల ఉద్యాన విస్తరణ అధికారి బోడుకల రాము ఈరోజు సందర్శించి, కూరగాయల సాగులో ఆధునిక పద్ధతులు, అధిక దిగుబడులు, ఉద్యాన శాఖ ద్వారా అందిస్తున్న వివిధ రాయితీ పథకాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతు శ్రీ సాయం నాగరాజు & సంగీత సాగు చేస్తున్న దొండ టమాటా, బీర, బోడ కాకర, కీరా, సొరకాయ చిక్కుడు పంటలను పరిశీలించారు. ఈ పంటలు అధిక దిగుబడినిస్తూ పెద్దపల్లి & గోదావరిఖని మార్కెట్‌లో మంచి ధరలు లభించడంతో రైతుకు మంచి ఆదాయం వస్తోందని తెలిపారు. అలాగే వెదురు కర్రలను ఆధారంగా చేసుకుని సాగు చేస్తున్న దొండకాయ పంటను పరిశీలించారు. కూరగాయల సాగులో ఆధార కర్రల ఏర్పాటుకు ఉద్యాన శాఖ ద్వారా హెక్టారుకు రూ.10,000 వరకు రాయితీ, శాశ్వత పందిళ్ల నిర్మాణానికి హెక్టారుకు రూ.1.00 లక్ష వరకు రాయితీ అందిస్తున్నట్లు తెలిపారు. మల్చింగ్ షీట్‌కు హెక్టారుకు రూ.20,000 వరకు రాయితీతో పాటు టమాటా, మిరప, వంకాయ, క్యాబేజీ, కాలీఫ్లవర్, క్యాప్సికమ్ తదితర కూరగాయల నాణ్యమైన నాట్లను ఉచితంగా అందిస్తున్నట్లు వివరించారు. పంటల అంతర కృషి పనుల కోసం మినీ ట్రాక్టర్లు, పవర్ స్ప్రేయర్లు వంటి వ్యవసాయ యంత్రాలను 50 శాతం రాయితీపై అందిస్తున్నట్లు తెలిపారు.

ప్రస్తుతం నెలకొన్న సూపర్ ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో తక్కువ నీటితో సాగు చేయగల కూరగాయల పంటలను ప్రోత్సహించాలని సూచించారు. నీటి వనరులను పొదుపుగా వినియోగించుకుంటూ కూరగాయల సాగు ద్వారా రైతులు అధిక దిగుబడులు, మెరుగైన ఆదాయం పొందవచ్చని తెలిపారు.అలాగే కూరగాయ పంటలు సాగు చేసే రైతులకు బిందు(డ్రిప్)& తుంపర సేద్యం(స్ప్రింక్లరు) పరికరాలు రేయితీ పై అందుబాటులో ఉన్నాయి. ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ఉద్యాన శాఖ అందిస్తున్న వివిధ రాయితీ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకుని కూరగాయల సాగు విస్తీర్ణాన్ని పెంచుకోవాలని మండల ఉద్యాన విస్తరణ అధికారి బోడుకల రాము కోరారు. కార్యక్రమంలో రైతులు శ్రీ సాయం నాగరాజు, కోరే సంగీత పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడాకారులే దేశ ప్రతిష్ట పెంచేది

కోరుట్ల అక్టోబర్ 02 (వుదయం ప్రతినిధి)

కోరుట్ల మినీ స్టేడియంలో అంతర్ జిల్లాల పోటీలను ప్రారంభించిన నిజామాబాద్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రెటరీ రాష్ట్ర అబ్జర్వర్ రాజా గౌడ్ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి సంయుక్తంగా జెండా ఊపి పోటీలను ప్రారంభించారు అనంతరం క్రీడాకారులు ఉద్దేశించి వారు మాట్లాడుతూ చిన్నప్పటి నుంచి పిల్లలకు క్రీడల పట్ల ఆసక్తిని పెంచేలా తల్లిదండ్రులు చూడాలని కోరారు నవంబర్ లో 14,16 తేదీలలో హైదరాబాద్ లో జరిగే అంతర్ జిల్లాల పోటీల కొరకు శుక్రవారం కోరుట్ల మినీ స్టేడియంలో చక్కటి ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేయడం జరిగిందని అలాగే ఈనెల 11వ తేదీన జరిగే సబ్ జూనియర్ రాష్ట్ర స్థాయి పోటీలు కొమురం భీం ఆసిఫాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు చిన్నారి విద్యార్థులను ఎంపిక చేయడం జరిగిందని ఇట్టి పోటీల్లో అండర్ 10/12/14/16 బాల బాలికలకు 340 మంది క్రీడాకారులు పాల్గొన్నారు రన్నింగ్ లాంగ్ జంప్ షాట్ పుట్ జావిలిత్రో వివిధ క్రీడ పోటీలు నిర్వహించడం జరిగిందని గెలుపొందిన క్రీడాకారులకు ప్రశంసా పత్రములు మెరిట్ సర్టిఫికెట్లు పథకములు అందించారు జగిత్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు గజలి రాందాస్ బి కొమురయ్య ఎం ప్రశాంత్ రవీందర్ సిహెచ్ శంకర్ ఏం రాజు ప్రకాష్ సాగర్ ఎం కార్తీక్ జిల్లా క్రీడ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు నవీన్ కుమార్ సీనియర్ క్రీడా ఉపాధ్యాయులు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

గాంధీజీ జీవితం ఆదర్శం

సత్యం.. అహింస మార్గాలను అనుసరించాలి

జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే

రాజన్న సిరిసిల్ల అక్టోబర్ 02 (వుదయం ప్రతినిధి) :

జాతిపిత మహాత్మాగాంధీ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అన్నారు. గాంధీజీ జయంతిని పురస్కరించుకుని గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి ఎస్పీ పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మాగాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. సత్యం, అహింస సిద్ధాంతాలతో గాంధీజీ దేశ ప్రజలను ఏకతాటిపైకి తీసుకొచ్చారని పేర్కొన్నారు. గాంధీజీ నమ్మిన సిద్ధాంతాలు, విలువలను నిబద్ధతతో ఆచరించడం వల్లే ఆయన కీర్తి, ప్రతిష్ఠలు ప్రపంచవ్యాప్తంగా చిరస్థాయిగా నిలిచిపోయాయని తెలిపారు. ఈకార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఆర్ఐలు సురేష్, రమేష్, సీఐలు మోగిలి, మధుకర్, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కలం గళమెత్తింది.. గాంధీ విగ్రహం ఎదుట జర్నలిస్టుల నిరసన

పెద్దపల్లి, అక్టోబర్ 02 (వుదయం ప్రతినిధి)



జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయూ) పిలుపు మేరకు దేశవ్యాప్తంగా నిర్వహించిన 'డిమాండ్స్ డే'లో భాగంగా శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జర్నలిస్టులు నిరసన చేపట్టారు. సుభాష్‌నగర్‌లోని గాంధీ విగ్రహం వద్ద టీయూడబ్ల్యూజే–ఐజేయూ జిల్లా శాఖ అధ్యక్షుడు మల్లపర్తుల వంశీ విద్యాసంద్, ప్రధాన కార్యదర్శి నారాయణదాసు అశోక్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు వంశీ మాట్లాడుతూ..బెంగళూరులో ఇటీవల జరిగిన ఐజేయూ జాతీయ కార్యవర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చినట్లు తెలిపారు. జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక కేంద్ర చట్టం తీసుకురావాలని, ప్రస్తుత మీడియా పరిస్థితులపై సమగ్ర సమీక్ష కోసం కొత్త మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే జిల్లా ప్రధాన కార్యదర్శి నారాదాసు అశోక్ మాట్లాడుతూ.. 1955 నాటి వర్కింగ్ జర్నలిస్ట్స్ చట్టం, 1958 నాటి వేతనాల చట్టాల స్థానంలో కొత్త కార్మిక చట్టాలు అమల్లోకి రావడంతో జర్నలిస్టుల ఉద్యోగ భద్రత, చట్టబద్ధమైన పని పరిస్థితులు, ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలు బలహీనపడ్డాయని పేర్కొన్నారు. జర్నలిస్టులకు గతంలో ఉన్న ప్రత్యేక చట్టపరమైన రక్షణలను పునరుద్ధరించాలని కోరారు. మజీతియా వేతన మండలి ఏర్పాటై దాదాపు రెండు దశాబ్దాలు పూర్తయిన నేపథ్యంలో పెరుగుతున్న జీవన వ్యయాలకు అనుగుణంగా ముద్రిత, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా సిబ్బందికి వర్తించేలా కొత్త వేతన మండలిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్లు, ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జిల్లా కమిటీ. మండల కమిటీ సభ్యులు.వీరమల్ల విద్యాసాగర్‌రావు, ఈదునూరి జైపాల్ కార్యవర్గ సభ్యులు తిరుమల సురేష్, రమేష్, ప్రవీణ్‌రెడ్డి, సాక్షి శ్రీనివాస్, మోదంపల్లి సాగర్, ఆరెల్లి మల్లేష్, కొలిపాక కృష్ణ, లింగమూర్తి, నరసయ్య, సాక్షి రాజు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

గాంధీ జయంతి వేడుకలు

గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మున్సిపల్ చైర్‌పర్సన్ వసంత తిరుమల

కోరుట్ల అక్టోబర్ 02 (వుదయం ప్రతినిధి)

మహాత్మా గాంధీ జయంతి ని పురస్కరించుకొని కోరుట్ల మున్సిపల్ అధ్యర్యంలో మహాత్మాగాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా కోరుట్ల పట్టణ మెట్ పల్లి రోడ్డు ముత్యాల వాడ వద్ద గల గాంధీ విగ్రహానికి మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ మహమ్మద్ షాహెద్ ఉల్ అహద్ పలువురు కౌన్సిలర్స్ కో అప్షన్ సభ్యులు మున్సిపల్ అధికారులు వివిధ హోదాల నాయకులు పాల్గొని పూల మాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు పట్టణ నాయకులు శానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ పుర ప్రముఖులు పాల్గొని బాపూజీ సేవలను స్మరించుకున్నారు.

గాంధీ జయంతి రోజున ప్రభుత్వ సెలవును ధిక్కరించి పాఠశాల నిర్వహణ

పట్టించుకోని విద్యాశాఖ అధికారులు

పెద్దపల్లి, అక్టోబర్ 02 (వుదయం ప్రతినిధి)

గాంధీ జయంతి సందర్భంగా ప్రభుత్వం ప్రకటించిన సెలవును పట్టించుకోకుండా పెద్దపల్లి జిల్లాలోని వివిధ పాఠశాలలు నిర్వహించడంపై ABVP జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ ఆగ్రహం వ్యక్తం చేశాడు ఈ సందర్భంగా బండి రాజశేఖర్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలోని వివిధ పాఠశాలలు ముఖ్యంగా గోదావరిఖనిలోని నారాయణ శ్రీ చైతన్య వివిధ పాఠశాలలు గాంధీ జయంతి సందర్భంగా ప్రభుత్వ సెలవు ప్రకటించినప్పటికీ ప్రభుత్వంతో సంబంధం లేకుండా పాఠశాలను నిర్వహిస్తున్నప్పటికీ సంబంధిత విద్యాశాఖ అధికారులు పట్టించుకోకపోవడం లేదు రాజశేఖర్ ప్రశ్నించారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తున్న విద్యాసంస్థలపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సెలవు నిబంధనలను కఠినంగా అమలు చేయాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై కూడా తగిన చర్యలు తీసుకోవాలని ABVP డిమాండ్ చేశాడు

పోరండ్ల గ్రామంలో స్వచ్ఛత హి సేవా వి బి జి రామ్ జీ ప్రత్యేక గ్రామసభ

జగిత్యాల అక్టోబర్ 02 (వుదయం ప్రతినిధి)

జగిత్యాల రూరల్ మండలం పోరండ్ల గ్రామంలో నిర్వహించిన స్వచ్ఛత హి సేవా వి బి జి ఆర్ ఎం ప్రత్యేక గ్రామసభ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి రాజ గౌడ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా గ్రామంలో పారిశుధ్య నిర్వహణ పరిసరాల పరిశుభ్రత ప్రజల భాగస్వామ్యంతో స్వచ్ఛత కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టే అంశాలపై చర్చించారు గ్రామాభివృద్ధికి సంబంధించిన వివిధ అంశాలపై గ్రామస్థుల అభిప్రాయాలను తెలుసుకుని గ్రామసభలో ప్రజలు చురుకుగా పాల్గొని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు ప్రజల భాగస్వామ్యంతో గ్రామాలను పరిశుభ్రంగా ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు గ్రామంలో పారిశుధ్యం తడి పొడి చెత్త నిర్వహణ పరిశుభ్రమైన పరిసరాల పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు అనంతరం మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి రవిబాబు గ్రామ సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి ఇతర అధికారులు ప్రజాప్రతినిధులు గ్రామస్థులు పాల్గొన్నారు.

వన్యప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

మంథని ఎఫ్ఆర్ఓ ఎం.వి. నాయక్

మంథని, అక్టోబర్ 2:

వన్యప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని మంథని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎం.వి. నాయక్ అన్నారు. పెద్దపల్లి డీఎఫ్ఓ ఆదేశాల మేరకు శుక్రవారం ఖాన్‌సాయిపేట, భట్‌పల్లి గ్రామాల్లో కార్డన్ సెర్చ్, రైడ్ నిర్వహించారు. అనంతరం గ్రామస్తులకు వన్యప్రాణి వారోత్సవాలపై అవగాహన కల్పించారు. అడవులను నరికివేయడం, వన్యప్రాణులను వేటాడడం చట్టరీత్యా నేరమని తెలిపారు. అటవీ సంపద, వన్యప్రాణుల పరిరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. శివ్వారం వన్యప్రాణి అభయారణ్యంలో క్లీనింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఏక్లాస్‌పూర్ అటవీ ప్రాంతంలోనూ ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పెద్దపల్లి ఎఫ్ఆర్ఓ టి. సతీష్‌కుమార్‌తో పాటు రెండు రేంజ్‌ల డిప్యూటీ రేంజ్ అధికారులు, సెక్షన్ అధికారులు, బీట్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

అయ్యా మహాప్రభూ సీఎం గారూ.. జర్నలిస్టులకు క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు ఇవ్వండి!

- **పోస్ట్‌కార్డు ఉద్యమంతో ప్రభుత్వానికి జర్నలిస్టుల విజ్ఞప్తి**
- **అర్హులైన ప్రతి జర్నలిస్టుకు వైద్య భద్రత కల్పించాలి**

రాజన్న సిరిసిల్ల, అక్టోబరు 02 (వుదయం ప్రతినిధి) :

అర్హులైన జర్నలిస్టులందరికీ ప్రభుత్వం వెంటనే క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు మంజూరు చేసి, వారికి మెరుగైన వైద్య భద్రత కల్పించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (TUWJ H-143), తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్స్ యూనియన్ (టెంజు) రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీలు డిమాండ్ చేశాయి. రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి మారుతీ సాగర్ పిలుపు మేరకు రాష్ట్ర ఉపాధ్యక్షులు,జిల్లా అధ్యక్షుడు సయ్యద్ లాయక్ పాషా ఆధ్వర్యంలో శుక్రవారం సిరిసిల్లలో పోస్ట్‌కార్డు ఉద్యమం నిర్వహించారు.జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని సిరిసిల్ల పట్టణంలోని గాంధీ విగ్రహానికి జర్నలిస్టులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విగ్రహం ఎదుట జర్నలిస్టులకు హెల్త్ కార్డులు వెంటనే మంజూరు చేయాలని తెలిపారు. జర్నలిస్టులు, వారి కుటుంబాల వైద్య అవసరాలను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా పరిగణించాలని కోరారు. అనంతరం జర్నలిస్టులు సిరిసిల్ల హెడ్ పోస్టాఫీసుకు చేరుకుని ప్రత్యేకంగా పోస్ట్‌కార్డులపై తమ డిమాండ్‌ను నమోదు చేశారు. "అర్హులైన జర్నలిస్టులందరికీ క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు వెంటనే మంజూరు చేయాలి" అనే ప్రధాన డిమాండ్‌తో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పోస్టుకార్డులను పంపించారు. జర్నలిస్టులు విధి నిర్వహణలో ఎదుర్కొనే ఒత్తిళ్లు, ప్రమాదాలను దృష్టిలో పెట్టుకుని వారి ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం పటిష్ఠ చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు. అర్హత ఉన్న ప్రతి జర్నలిస్టుకు ఎలాంటి నగదు చెల్లింపులు లేకుండా ఆసుపత్రుల్లో వైద్య సేవలు పొందే విధంగా క్యాష్‌లెస్ హెల్త్ కార్డు సదుపాయాన్ని త్వరితగతిన అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టులతో పాటు వారి కుటుంబ సభ్యులకు కూడా వైద్య భద్రత అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు, కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సామల గట్టు,వైస్ ప్రెసిడెంట్ ప్రసాద్ రెడ్డి, అనిల్ రావు, పట్టణ అధ్యక్షుడు ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి రఘువీర్, మల్లిక్, తంగళ్ళపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్, వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నరసయ్య, ప్రధాన కార్యదర్శి సయ్యద్ అలీ, బాలరాజు,బాబు,నాగరాజు వివిధ మండలాల జర్నలిస్టులు, టియుడబ్ల్యూజే టెంజు జిల్లా నాయకులు, కార్యవర్గ సభ్యులు, సీనియర్ జర్నలిస్టులు, పాల్గొన్నారు.

పట్టా.. పహాణీ.. రిజిస్ట్రేషన్ ఉన్నా భూభారతిలో నమోదు కాలేదు

అధికారుల చుట్టూ తిరుగుతున్నా పరిష్కారం కాలేదని రైతు ఆవేదన

మంథని, అక్టోబర్ 2: వుదయం ప్రతినిధి

పట్టా, పహాణీ, రిజిస్ట్రేషన్ పత్రాలు ఉన్నప్పటికీ తన భూమి భూభారతి పోర్టల్‌లో నమోదు కాలేదని మంథనికి చెందిన రైతు మంథని రాజగోపాల్ ఆవేదన వ్యక్తం చేశారు. మంథని మండలం, మంథని గ్రామంలోని సర్వే నంబర్లు 1112/A, 1112/B, 1112/C, 1112/Dలో మొత్తం 2 ఎకరాల భూమి తనకు చెందిందని తెలిపారు. ఈ భూమి 19-12-2011న డాక్యుమెంట్ నంబర్ 2209/2011తో మంథని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ అయిందని పేర్కొన్నారు. పట్టా, పహాణీల్లోనూ తన పేరే పట్టాదారుగా నమోదై ఉందన్నారు. సదరు భూమి దేవాదాయ భూమి కాదని మంథని దేవాదాయ శాఖ ఇన్‌చార్జి 26-08-2020న లిఖితపూర్వకంగా ధ్రువీకరించినట్లు తెలిపారు. అయినప్పటికీ భూభారతి పోర్టల్‌లో తన భూమి నమోదు కాకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నానని వాపోయారు. ఈ విషయంపై పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలో పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినా సమస్య పరిష్కారం కాలేదన్నారు. ఇప్పటికైనా జిల్లా కలె

వుదయం

ఇటిక్యాలలో మహిళా మోర్చా ఆధ్వర్యంలో "అంగన్ మిలన్ సేవ"

పాల్గొన్న బిజెపి జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ బోగ శ్రావణి

రాయికల్ అక్టోబర్,02 (వుదయం ప్రతినిధి)

"సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా అంగన్ మిలన్ సేవ"లో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ 76వ జన్మదినోత్సవాలను పురస్కరించుకొని నిర్వహిస్తున్న సేవా సంకల్ప్ అభియాన్లో భాగంగా జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో మహిళా మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన "అంగన్ మిలన్ సేవ" కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్,బోగ శ్రావణి . అనంతరం అంగన్‌వాడీ సిబ్బందిని శాలువాలతో సత్కరించి, చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి, చిన్నారులకు పండ్లు మరియు బిస్కెట్లు పంపిణీ చేశారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలతో మాట్లాడి కేంద్రాల్లోని వసతులు, పిల్లలకు అందుతున్న పోషకాహారం, సేవల గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ కాటి పేల్లి గంగారెడ్డి గ్రామ సర్పంచ్ నీరేటి శ్రీనివాస్ రాయికల్ బిజెపి పార్టీ మండల అధ్యక్షులు ఆకుల మహేష్,జిల్లా మహిళ మోర్చా అధ్యక్షురాలు దూరిశెట్టి మమత, జిల్లా మహిళా మోర్చా కోశాధికారి గొడ్డంల్ల అనితా, మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు బద్దం సుజాత , ప్రధాన కార్యదర్శి వట్టిమల్ల శ్రీనివాస్ ,ఏనుగు రవీందర్ రెడ్డి , మండల కార్యదర్శి సుంకిసాల సత్యం, పాక్స్ చైర్మన్ మైపతి రెడ్డి బూత్ అధ్యక్షులు అంజి, రవికిరణ్ ,ఉట్నూర్ నరేష్, గడ్డం సంజీవ్, సాయికుమార్, సీనియర్ నాయకులు కుంట రమేష్ రెడ్డి మరియు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు

కోరుట్ల అక్టోబర్ 02 (వుదయం ప్రతినిధి)

కథలాపూర్ మండలం సిరికొండ గ్రామంలో శుక్రవారం శ్రీరామ్ యూత్ యువజన సంఘాల ఆధ్వర్యంలో భారతరత్న స్వాతంత్ర్య సమరయోధులు భారత 2వ మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి 122వ జయంతి వేడుకలు నిర్వహించారు శాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా యువజన సంఘాల నాయకులు గాంధారి శ్రీనివాస్ మాట్లాడుతూ జై జవాన్ జై కిసాన్ నినాదాన్నిచ్చి సైనిక వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేశారన్నారు మనదేశం యొక్క స్వాతంత్యం కాపాడడం కేవలం సైనికుల పని మాత్రమే కాదు మొత్తం దేశం యొక్క కర్తవ్యమన్నారు తన పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టి దీర్ఘకాలిక ఆహార కొరతను నివారించేందుకు అనేక నూతన కార్యక్రమాలు చేపట్టారన్నారు శాస్త్రి నాయకత్వంలో 1965 యుద్ధంలో భారత్ పాకిస్తాన్ ను ఓడించిందన్నారు వారిని స్ఫూర్తిగా వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలన్నారు నీలి శ్రీనివాస్ ఉత్కం శ్రీనివాస్ గౌడ్ నాంపల్లి శ్రీధర్ మల్యాల మారుతి గాంధారి శ్రీనివాస్ ముంజ మహేష్ గౌడ్ గుండ శివ సిరిమల్లె రాజశేఖర్ ఓజ్జల రాకేష్ అనిల్ నీలి శ్రీధర్ కాసోజి ప్రతాప్ శ్రీకర్ పాల్గొన్నారు



ఆర్టీసీ యూనియన్ ఎన్నికల ప్రచారంలో ఐక్య కూటమి జోరు

కార్మికులు ఆలోచించి ఓటు వేయాలి

: రాష్ట్ర నాయకులు

మంథని, అక్టోబర్ 2: వుదయం ప్రతినిధి

ఈ నెల 9న జరగనున్న యూనియన్ ఎన్నికల నేపథ్యంలో మంథని ఆర్టీసీ బస్ డిపోలో ఐక్య కూటమి ఆధ్వర్యంలో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. తెలంగాణ మజ్దూర్ యూనియన్, ఎంప్లాయిస్ యూనియన్, నేషనల్ మజ్దూర్ యూనియన్‌ల ఐక్య కూటమి అభ్యర్థులకు మద్దతుగా జోనల్, రీజినల్ నాయకులు కార్మికులను కలిసి ప్రచారం చేపట్టారు. కార్మికుల హక్కులు, సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా కృషి చేస్తామని నాయకులు తెలిపారు. ఏ సంఘంతో ఉంటే కార్మికులకు న్యాయం జరుగుతుందో ఆలోచించి ఓటు వేయాలని కోరారు. కొన్ని సంఘాలు ప్రలోభాలకు గురిచేస్తూ కార్మికులకు అన్యాయం చేస్తున్నాయని ఆరోపించారు. ఈ నెల 9న జరిగే ఎన్నికల్లో మాయమాటలకు లోనుకాకుండా తమ ఓటు హక్కును వినియోగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు కే. శంకర్‌రెడ్డి, జోనల్ నాయకుడు మనోహన్, రీజినల్ నాయకులు ఏవీఆర్ రెడ్డి, కొమ్మ కొమురయ్య యాదవ్, కాళీదాస్, సాధుల కిషోర్, డిపో నాయకులు కేకే రెడ్డి, గంధం రమేష్, శేఖర్, ఐలయ్య, మునీర్, తిరుపతి పాల్గొన్నారు.

ఉచిత ధ్యాన శిక్షణ...

కోరుట్ల అక్టోబర్ 02 (వుదయం ప్రతినిధి)

హార్ట్ ఫుల్ నెస్ సంస్థ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణ వాసవి కళ్యాణ భవన్ లో తేదీ 4 10 2026 ఆదివారం నుండి తేదీ 6 10 2026 మంగళవారం వరకు అనగా మూడు రోజుల పాటు నిర్వహించే ఉచిత ధ్యాన శిక్షణ కార్యక్రమం హార్ట్ ఫుల్ నెస్ ధ్యానోత్సవం కార్యక్రమమానికి సంబంధించిన కరపత్రాన్ని శుక్రవారం కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ గౌడ్ దంపతులు హార్ట్ ఫుల్ నెస్ నిర్వాహకులతో కలిసి ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో హార్ట్ ఫుల్ నెస్ కోరుట్ల అభ్యాసీలు డాక్టర్ అనురాధ నల్ల రాజయ్య గంగయ్య సదాశివ్ శక్కరి సతీష్ రాజేందర్ కటుకం సురేందర్ శ్రీనివాస్ జగ్గయ్య రమేష్ గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధుల హక్కుల పరిరక్షణకు కృషి

సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్

కోరుట్ల అక్టోబర్ 02 (వుదయం ప్రతినిధి)

జిల్లాలో సీనియర్ సిటిజన్స్ హక్కుల పరిరక్షణకు సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తున్నామని జగిత్యాల జిల్లా తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు హరి అశోక్ కుమార్ అన్నారు శుక్రవారం కోరుట్ల డివిజన్ కేంద్రంలోని సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో డివిజన్ అధ్యక్షులు పబ్బా శివానందం అధ్యక్షతన అంతర్జాతీయ వయోవృద్ధుల పక్షోత్సవాల సందర్భంగా డివిజన్ స్థాయి సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స హక్కుల పరిరక్షణకు కృషి చేస్తామని హరి అశోక్ కుమార్ ప్రతిజ్ఞ చేయించారు వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన కోరుట్ల కథలాపూర్ మేడిపల్లి మండలాలకు చెందిన 36 మంది సీనియర్ సిటిజన్లను సన్మానించారు వృద్ధుల సంరక్షణ చట్టాలపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం పర్మింగ్ ప్రెసిడెంట్ చిలుక గంగారాం ఉపాధ్యక్షులు ఎండి సైఫోద్దీన్ కోశాధికారి ఎన్ లక్ష్మినారాయణ అల్లూరి బాపురెడ్డి పీసరి అశోక్ ఏ వెంకటేశ్వర్ రావు బ్రహ్మాయ్య గుంటుక సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

రూ.35 లక్షలతో నిర్మాణం.. గ్రామస్తుల్లో హర్షం

ముత్తారం అక్టోబర్ 02(వుందయం ప్రతినిధి):

మండలంలోని ఓడేడు గ్రామంలో సీఆర్ఆర్–ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులతో రూ.35 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు.రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ కలసి భూమిపూజ నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని,మౌలిక వసతుల కల్పనలో భాగంగానే సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు.రోడ్డు పూర్తయితే గ్రామ ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం అవుతాయని పేర్కొన్నారు. అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసిన మంత్రి శ్రీధర్‌బాబుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ అల్లాడి యాదగిరిరావు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు దాసరి చంద్రమౌళి,కాంగ్రెస్ నాయకులు,వార్డు సభ్యులు,మాజీ ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు జయంతి వేడుకలను విజయవంతం చేయండి

- **98వ జయంతి వేడుకలు పోస్టర్ ఆవిష్కరణ**
- **జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య**
- **మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్**
- **కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు**

కోరుట్ల అక్టోబర్ 02 (వుదయం ప్రతినిధి)

మాజీమంత్రి స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు 99వ జయంతిని పురస్కరించుకొని ఈనెల 4వ తేదీన నిర్వహించిన జయంతి వేడుకలకు సంబంధించిన పోస్టర్ ని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య కోరుట్ల మున్సిపల్ చైర్పర్సన్ తిరుమల వసంత గంగాధర్ లతో కలిసి ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అనంతరం వారు మాట్లాడుతూ ఈనెల 4వ తేదీన నిర్వహించనున్న స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు జయంతి వేడుకలకు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల ప్రజలు ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు పలువురు కౌన్సిలర్లు కోఆప్షన్స్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

కోరుట్ల అక్టోబర్ 02 (వుదయం ప్రతినిధి)

నిరుపేద ఆడబిడ్డకు మేనమామ మాదిరిగా పెద్ద దిక్కై కళ్యాణ్ లక్ష్మి పథకం ద్వారా లక్ష రూపాయలు అందించి 12 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం కోరుట్ల పట్టణ కల్లూర్ రోడ్డులో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాలను నాయకులు కార్యకర్తలు పాలాభిషేకం చేశారు తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల హామీల్లో లేకున్నా పేదవారి గురించి ఆలోచించి ఇంత గొప్ప పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించిన ఘనత కెసిఆర్‌కే దక్కుతుందన్నారు ఈ కార్యక్రమంలో భారత రాష్ట్రసమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దపల్లిలో పత్తి నూనె మిల్లు యాజమాన్యం ఇష్టారాజ్యం!

పెద్దపల్లి మండలం సబితం పరిధిలో పత్తి నూనె మిల్లు వ్యర్థాలను రోడ్డుపై వేసి నిప్పుపెడుతుండటంతో గ్రామస్తులు, రైతులు తీవ్ర ఇబ్బందులు

పెద్దపల్లి, అక్టోబర్ 02 (వుదయం ప్రతినిధి)

పెద్దపల్లి మండలం సబితం గ్రామపంచాయతీ పరిధిలో గొల్లపల్లి గ్రామ శివారులో ఉన్న పత్తి నూనె మిల్లు యాజమాన్యం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తోందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మిల్లు నుంచి వచ్చే వ్యర్థాలను, పత్తి చెత్తను గొల్లపల్లి గ్రామానికి వెళ్లే ప్రధాన రోడ్డు పక్కన నడిరోడ్డు మీదనే గుట్టలుగా పోసి నిప్పు పెడుతున్నారు. దీంతో ఆ ప్రాంతమంతా దుర్వాసనతో, దట్టమైన పొగతో నిండిపోయింది. ఈ రోడ్డు గుండా రోజూ వందలాది మంది ప్రజలు, రైతులు, విద్యార్థులు వెళ్తుండగా... వస్తున్న దుర్వాసన, పొగతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మంటల నుంచి వచ్చే బూడిద పక్కనే ఉన్న గొల్లపల్లి రైతుల పంట పొలాలపై పడి పంటలు పూర్తిగా దెబ్బతింటున్నాయి. భూమి సారం కూడా దెబ్బతింటుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై గ్రామ పంచాయతీ అధికారులకు ఎన్ని సార్లు పిర్యాదు చేసిన ఎవ్వరూ పట్టించుకోవడం లేదని గ్రామ నివాసులు, రైతులు మండి పడుతున్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి పత్తి నూనె మిల్లు పై చర్యలు తీసుకోవాలని, రోడ్డు పక్కన చెత్త వేయకుండా చూడాలని డిమాండ్ చేస్తున్నారు.



మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు

చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన గాజంగి నందయ్య జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల అక్టోబర్ 02 (వుదయం ప్రతినిధి)

కోరుట్ల పట్టణ జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో మహాత్మా గాంధీ లాల్ బహదూర్ శాస్త్రి జయంతి జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అనంతరం వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ లాల్ బహదూర్ శాస్త్రి ల స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు సాగాలని వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు భారతానికి శ్వేత స్వేచ్ఛ స్వాతంత్రం అందించడం కోసం గాంధీజీ చేసిన పోరాటం పెంచుకున్న శాంతి అహింస మార్గం భారతీయులకే కాదు యావత్ ప్రపంచానికి మార్గదర్శకంగా నిలిచిందన్నారు దేశ అభివృద్ధి కోసం నిస్వార్థంగా మనమందరం ఫీవర్ అందించాలని ఆయన ఆశయాల సాధనకు మనమందరం కృషి చేయాలని గాంధీజీ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకం అన్నారు ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు సభ్యులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేరెళ్లలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

నేరెళ్ల,అక్టోబర్ 2(వు దయం ప్రతినిధి):

జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను నేరెళ్ల గ్రామ పంచాయతీ కార్యాల యంలో శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ సంద ర్భంగా గ్రామ సర్పంచ్ కాసారపు బాల గౌడ్ మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివా ళుల ర్పించారు.ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన త్యాగాలు, ఆయన చూపి న అహింసా మార్గం నేటి తరాని కి ఆదర్శనీయమని కొనియా డారు.ఉపాధి హామీ, ఇంది రమ్మ ఇండ్లపై ప్రత్యేక గ్రామసభగాంధీ జయంతి వేడుకల అనంతరం పంచా యతీ అధ్వర్యంలో 'వీబీజీ రామ్ జీ' గ్రామసభను ఏర్పాటు చేశారు. ఈ సభలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లబ్ధిదా రులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో చర్చించారు. పథకం కింద అందుతున్న పనులు, కూలీల సమస్యలు, అలాగే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై విస్తృతంగా సమీక్షిం చారు. ఉపాధి హామీ పథకం కింద ప్రతి కుటుంబం 125 పనిదినాలను తప్పకుండా పూర్తి చేసుకోవాలని పిలుపునిచ్చారు.ప్రభు త్వం గ్రామీణ పేదలు,కూలీ ల కోసం కల్పిస్తున్న ఈ సువర్ణ అవకా శాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కాసారపు కొమురయ్య, వార్డ్ సభ్యులు పాదం శంకర్, మామిడిపల్లి లక్ష్మి,రాజ న్న,ఆరే లక్ష్మి రవి,పొలాస మల్లేశం, బోనకంటి రాకేష్,కొదురుపాక మల్లే శం,గండికోట లక్ష్మి, ఏపీవో సృజన్, పంచాయతీ కార్యదర్శి నరేష్, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లేశం, అంగన్వాడి టీచ ర్లు,ఆశా వర్కర్లు,మహిళా సంఘాల విఓఏ లు,కుల సంఘాలు,ఉపాధి హామీ కూలీలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఈనెల 7వ తేదీన జిల్లా మైనార్టీ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రమాణ స్వీకారం

కోరుట్ల అక్టోబర్ 02 (వుదయం ప్రతినిధి)

ఈనెల 7వ తేదీన జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం నూతన అధ్యక్షులుగా నియమించబడ్డకోరుట్ల పట్టణానికి చెందిన ఎంఏ నయీమ్ ప్రమాణ స్వీకారం ఉదయం 11 గంటల 30 నిమిషాలకు పట్టణంలో గల సిఎస్ గార్డెన్లో నిర్వహించనున్నారు ఈ కార్యక్రమానికి జిల్లాలోని మైనార్టీ సోదరులతో పాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు ఈసందర్భంగా కోరుట్ల పట్టణ జిఎస్ గార్డెన్ లో శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ లు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఇటీవల జిల్లా స్థాయి నామినేట్ పదవులు పొందిన పలువురితో జిల్లా అధ్యక్షులు గాజంగి నందయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర జువ్వాడి కృష్ణారావు లు పలు విషయాలపై చర్చించారు అనంతరం జిల్లా అధ్యక్షులు గాజంగి నందయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వచ్చే విధంగా కృషి చేయాలని సూచించారు అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ జిల్లా స్థాయిలో నామినేటెడ్ పదవులు పొందిన ప్రతి ఒక్కరు కూడా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చే ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ముఖ్య పాత్ర పోషించాలని సూచించారు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం గత ఎన్నికలు వచ్చినా హామీని ఒకటొకటిగా నెరవేరుస్తూ ముందుకు సాగుతుందని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వచ్చే విధంగా కృషి చేయాలని సూచించారు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన పిలుపును విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఒకవేళ హాజరు కాని వారిపై అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్న ఆ నిర్ణయానికి కట్టుబడి ఉండాలని సూచించారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు పలువురు కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్ర గ్రంథాలయం పెద్దపల్లిలో మహాత్మా 157వ జయంతి గాంధీ జయంతి

ఈ రోజు మహాత్మా 157వ జయంతి గాంధీ జయంతి సందర్భంగా జిల్లా కేంద్ర గ్రంథాలయం పెద్దపల్లిలో గ్రంథ పాలకుడు యునుస్ ఖాద్రి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం వారి సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో పాఠకులు పాఠకురాలు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే బతుకమ్మ సాంగ్

ఖమ్మంపల్లిలో ఘనంగా ప్రారంభమైన చిత్రీకరణ

ముత్తారం,అక్టోబర్ 2(వుందయం ప్రతినిధి):

తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ నేపథ్యంతో రూపొందిస్తున్న బతుకమ్మ సాంగ్ చిత్రీకరణ ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామంలో శుక్రవారం ప్రారంభమైంది.గ్రామంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రముఖ యూట్యూబర్ ఆర్ఎస్ నందా ముఖ్య అతిథిగా హాజరై చిత్రీకరణను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో అందంగా అలంకరించిన బతుకమ్మలను ఏర్పాటు చేసి,గ్రామ మహిళలు సంప్రదాయ దుస్తుల్లో బతుకమ్మ ఆడుతూ చిత్రీకరణలో పాల్గొన్నారు. అనంతరం ఆర్ఎస్ నందాను గ్రామ యువకులు,గ్రామస్తులు శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో రైటర్ కేక్కర్ల విశ్వరామ్,సింగర్లు శృతి, శ్రీనివాస్,డ్యాన్స్ మాస్టర్ దేవేందర్, యాంకర్ మానస, కెమెరామెన్ సాయి,అజయ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

చిన్ననాటి మిత్రున్ని పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్

జగిత్యాల అక్టోబర్ 02 (వుదయం ప్రతినిధి)

జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ చిన్న నాటి మిత్రులు రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగి సత్యనారాయణ అనారోగ్యంతో హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉండగా వారిని శుక్రవారం పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్.



జిల్లా కేంద్ర గ్రంథాలయం పెద్దపల్లిలో మహాత్మా 157వ జయంతి గాంధీ జయంతి

ఈ రోజు మహాత్మా 157వ జయంతి గాంధీ జయంతి సందర్భంగా జిల్లా కేంద్ర గ్రంథాలయం పెద్దపల్లిలో గ్రంథ పాలకుడు యునుస్ ఖాద్రి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం వారి సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో పాఠకులు పాఠకురాలు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల సభలో సీఎం నోట పద్మశాలీల మాట

రాష్ట్రంలో అధిక ఓటర్లున్న జగిత్యాల జిల్లాకు గవర్నర్ కోట ఎమ్మెల్సీగా డీసీసీ అధ్యక్షుడు నందయ్య కు అవకాశం కల్పించాలి

జగిత్యాల అక్టోబర్ 02 (వుదయం ప్రతినిధి)

సిరిసిల్ల సభలో సీఎం నోట పద్మశాలీల మాట రావడం రాష్ట్రంలో అధిక ఓటర్లున్న జగిత్యాల జిల్లాకు గవర్నర్ కోట ఎమ్మెల్సీగా డీసీసీ అధ్యక్షులు గాజంగి నందయ్యకు అవకాశం కల్పించాలని జిల్లా పద్మశాలి సంఘాలు సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళుతున్నారు జిల్లాలోని జగిత్యాల కోరుట్ల ధర్మపురి చొప్పదండి అసెంబ్లీ నియోజకవర్గంలో అత్యధిక పద్మశాలి ఓటర్లున్నారు కాగా పద్మశాలీలకు టికెట్ ఇవ్వక పద్మశాలీలకు మొండి చేయి చూపిస్తుండగా సిరిసిల్ల సభలో సీఎం నోట పద్మశాలీల మాట వచ్చిన నేపథ్యంలో ఖాళీలయ్యే మూడు గవర్నర్ కోట ఎమ్మెల్సీలలో పద్మశాలీలకు అవకాశం కల్పిస్తానని ప్రకటించడం ఆనందం వ్యక్తమౌతుండగా ఈరవత్రి అనిల్ సిరిసిల్ల నల్గొండ డీసీసీ అధ్యక్షుల పేర్లు వినిపిస్తుండగా రాష్ట్రంలోనే అధికంగా పద్మశాలీలు జగిత్యాల జిల్లా నుంచి ఉన్న కాంగ్రెస్ పార్టీ ఏ పద్మశాలీకి అవకాశం కల్పించలేదన్నారు సర్పంచ్ ఎంపీటీసీ నుంచి పార్టీని బలోపేతం చేస్తున్న డీసీసీ అధ్యక్షులు నందయ్య పేరు పరిశీలించాలని జిల్లా పద్మశాలి సేవా సంఘం ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు విన్నవిస్తుడటం ప్రాధాన్యత సంతరించుకుంది.

ఖుతుబోద్దీన్ పాషా ను సన్మానించి లిమ్రా సానిటరీ సభ్యులు

మెట్ పల్లి అక్టోబర్ 02 (వుదయం విలేకరి)

కాంగ్రెస్ పార్టీ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషా ను మెట్ పల్లి పట్టణానికి చెందిన లిమ్రా సానిటరీ కుటుంబ సభ్యులు సన్మానించారు శుక్రవారం ఖుతుబోద్దీన్ పాషా ను కలసి పూలమాల శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఖుతుబోద్దీన్ పాషా మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి పార్టీతో పాటు ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఆరిఫ్ అబ్దుల్ మతీన్ సయ్యద్ జావిద్ రహీముద్దీన్ అప్సర్ తదితరులు పాల్గొన్నారు.

ధర్యాపూర్ లో